- వైద్యాధికారుల విచారణలో బహిర్గతం
- 79 మంది మాత్రమే అర్హులుగా తేలిన వైనం
- మిగిలిన వారంతా నాలుగేళ్లుగా నెలకు రూ.10వేలు బొక్కేశారు!

ఎట్టకేలకు బోగస్‌ల లెక్క తేలింది. గత ప్రభుత్వ హయాంలో అక్రమాలు బహిర్గతమయ్యాయి. జిల్లాలో డయాలసిస్ పింఛన్లలో భారీగా అవకతవకలు చోటుచేసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో వందలాది మంది ప్రభుత్వ సొమ్మును స్వాహా చేశారు. 2020లో ఆరోగ్య పింఛన్లను అప్పటి వైసీపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. వీటిని మార్గదర్శకాలకు విరుద్ధంగా ఇష్టారీతిన మంజూరు చేశారు. అనేక మంది తప్పుడు అనారోగ్య ధ్రువీకరణ పత్రాలను వైద్యుల ద్వారా పొంది నెలకు రూ.10వేల చొప్పున బొక్కేశారు. దీన్ని బట్టి అప్పట్లో అక్రమ వ్యవహారాలు ఏస్థాయిలో జరిగాయో అర్థమవుతుంది.

భారీగా బోగస్‌లు

డయాలసిస్ పింఛన్‌లలో 415 మంది అనర్హులు



జిల్లాలో పింఛన్ పొందుతున్న డయాలసిస్ బాధితులు : 494

అవసరం ఉన్నట్లు గుర్తించిన బాధితులు : 79 మంది

అర్హత లేని వారు : 415 మంది

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్య పింఛన్లపై పెద్దఎత్తున ఆరోపణలు, విమర్శలు వచ్చాయి. జిల్లాలోని పశ్చిమప్రాంతంలో పెద్ద సంఖ్యలో బోగస్‌లు ఉన్నట్లు ప్రచారం జరిగింది. పలువురు ఎమ్మెల్యేలు ఈ విషయాన్ని జిల్లాస్థాయి సమావేశాల్లో కూడా ప్రస్తావించారు. మరోవైపు అధికారులకు ఫిర్యాదులు కూడా వెల్లువెత్తాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బోగస్‌లపై విచారణకు ఆదేశించింది. అందుకోసం ఇతర జిల్లాలకు చెందిన వైద్యాధికారులను నియమించారు. ఆ బృందాలు ఆరోగ్య పింఛన్లు పొందుతున్న గృహాలను సందర్శించాయి. వారికి మంజూరు చేసిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించడంతోపాటు అక్కడే వైద్య పరీక్షలు కూడా నిర్వహించాయి. మరోవైపు డయాలసిస్ అవసరం ఉన్న పేషెంట్లకు ముందుగా నోటీసులు ఇచ్చి వైద్యశాలలో చెకప్‌లకు రావాలని సూచించాయి.

ఆస్పత్రికి రాని వారికి మళ్లీ చెకప్‌లు

గత నెలలో వైద్యాధికారుల చెకప్‌కు గైర్హాజరైన డయాలసిస్ పేషెంట్లకు మరోసారి అవకాశం కల్పించారు. వివిధ కారణాలతో తాము రాలేకపోయామని, తమకు డయాలసిస్ పింఛన్లు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలా జిల్లాలో తొమ్మిది మందిని వైద్యాధికారులు పరీక్షించారు. అందులో నలుగురు డయాలసిస్ కాకుండా స్వయంగా దివ్యాంగులు కావడంతో ఆ కోటా కింద నెలకు రూ.6వేల పింఛన్ మంజూరు చేశారు. మరో ఐదుగురికి మార్గదర్శకాలకు అనుగుణంగా డయాలసిస్ అవసరం ఉన్నట్లు గుర్తించారు. ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించారు. అక్కడ వారికి పింఛన్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

పరీక్షలకు రాని పింఛన్‌దారులు

పూర్తిస్థాయిలో డయాలసిస్ అవసరం ఉన్న కొద్ది మంది మాత్రమే వైద్యశాలలకు రాగా, అనేక మంది

మిగతా 6వ పేజీలో

నెలకు రూ.40 లక్షలు ఆదా

జిల్లాలో 415 మంది డయాలసిస్ పేరుతో అక్రమంగా పింఛన్లు పొందుతుండగా ఆ రూపేణా వారికి ప్రభుత్వం నెలకు రూ.40లక్షలు చెల్లిస్తోంది. అలా ఏడాదికి సుమారు రూ.5 కోట్ల మేర ప్రభుత్వ సొమ్మును తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో తినేశారు. డయాలసిస్ పింఛన్లకు 79మందికి మాత్రమే అర్హత ఉండటంతో వారికి మాత్రమే మార్చిలో రూ.10వేలు పింఛన్ అందజేశారు.



ఒక కాలు లేకుండా ఉన్న ఏసుదాసు

పింఛన్ కిరికిరి

- దివ్యాంగుడికి మానసిక వైకల్య పింఛన్
- పరిశీలనలో నిలిపివేత
- అధికారుల తప్పునకు బాధితుడికి శిక్ష

6



హెలిప్యాడ్ వద్ద భద్రత ఏర్పాట్లపై పోలీసు అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా, పక్కన ఎమ్మెల్యే కందుల

సీఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

- మార్కాపురంలో పరిశీలించిన యంత్రాంగం
- ఎస్‌వీకేపీలో మహిళా దినోత్సవం
- దరిమడుగు వద్ద పార్టీ కార్యకర్తల సమావేశం
- పరిమిత సంఖ్యలోనే జనసమీకరణకు సీఎంవో ఆదేశం

మార్కాపురం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం వస్తున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పలువురు జిల్లాస్థాయి అధికారులతో కలిసి బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సభాస్థలి, కార్యకర్తల సమావేశం, హెలిప్యాడ్ స్థలాల కోసం పరిశీలన చేశారు. ఐదు ప్రాంతాలను గుర్తించారు. మహిళా దినోత్సవానికి 3వేల మంది, కార్యకర్తల సమావేశానికి 400 మందికి మించి జనసమీకరణ చేయవద్దని సీఎంవో నుంచి ఆదేశాలు అందాయి. అందుకనుగుణంగానే అధికారులు కూడా పలు ప్రాంతాలను పరిశీలించారు. ఒంగోలు నుంచి మార్కాపురం చేరుకునే క్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా తొలుత మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామం వద్ద మెడికల్ కళాశాల సమీపంలోని పొలాలను పరిశీలించారు. అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్‌లు వేసి ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతాయని భావించారు. నేరుగా ఎస్‌వీకేపీ కళాశాల మైదానంలోకి చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం తర్లుపాడు రోడ్డులోని సాయిబాలాజీ స్కూల్ సమీపంలోని పాత హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడి నుంచి తర్లుపాడు మండలం సీతానాగులవరంనకు చేరుకొని రెండు ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ అంతా బాగానే ఉన్నా ప్రధాన రహదారి పరిస్థితి ఇబ్బందికరంగా ఉండటంతో విరమించుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని హెలిప్యాడ్ స్థలాన్ని మారిస్తే బాగుంటుందని భావించారు. బోడపాడు రహదారిలోని రియల్ ఎస్టేట్ వెంచర్‌ను పరిశీలించి అనువైనదిగా గుర్తించారు. కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక సమావేశానికి దరిమడుగు

మిగతా 6వ పేజీలో



హైవేపై డీజిల్ దొంగలు

- పోలీసుల అదుపులో ముగ్గురు
- పూర్తిస్థాయిలో విచారిస్తున్న వైనం

ఒంగోలు క్రైం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీలే లక్ష్యంగా డీజిల్ దొంగతనాలు ఎక్కువయ్యాయి. ఈ వ్యవహారంపై దృష్టిపెట్టిన పోలీసులు ఓ ముఠాను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. గత కొంతకాలంగా బాపట్ల జిల్లా మేదరమెట్ల నుంచి జిల్లాలోని సింగరాయకొండ వరకూ జాతీయ రహదారిపై కొందరు ప్రత్యేక వాహనాల్లో తిరుగుతూ ఆగి ఉన్న లారీల ట్యాంక్‌ల నుంచి డీజిల్ దొంగిలించి సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై అనేక మంది డ్రైవర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయాన్ని ఎస్పీ దామోదర్ సీరియస్‌గా పరిగణించారు. జాతీయ రహదారిపై చెలరేగిపోతున్న డీజిల్ దొంగలను పట్టుకోవాలని సీసీఎస్ పోలీసులను ఆదేశించారు. నాలుగు రోజుల క్రితం మద్దిపాడు పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా దొంగల ముఠా ఆగి ఉన్న లారీ నుంచి డీజిల్ తస్కరిస్తూ కనిపించింది. దీంతో ముగ్గురిని పట్టుకున్నారు. ఆ ముఠా ఇతర జిల్లాల నుంచి మినీ వ్యాన్‌లో వచ్చి డీజిల్ దొంగతనం చేస్తున్నట్లు తెలిసింది. ఈ డీజిల్ ఎక్కడ అమ్ముతున్నారు, ఎవరు కొనుగోలు చేస్తున్నారు.. అన్న అంశాలను పోలీసులు గోప్యంగా విచారిస్తున్నారు. హైవేపై లారీ డ్రైవర్ల వద్ద కూడా కొంతమంది డీజిల్ కొనుగోలు చేస్తూ వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించారు. ఇలాంటి వారిని కూడా రెండు రోజులుగా సీసీఎస్ పోలీసులు పిలిపించి విచారిస్తున్నారు.

ఐదుగురు ఇన్విజిలేటర్ల తొలగింపు

- ఓపెన్ ఇంటర్ పరీక్షలకు సుదూరం నుంచి నియామకం
- నిబంధనలకు విరుద్ధం కావడంతో విద్యాశాఖ చర్యలు

ఒంగోలు విద్య, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలకు నిబంధనలకు విరుద్ధంగా ఒంగోలులో ఇన్విజిలేటర్లుగా నియమితులైన ఐదుగురు ఉపాధ్యాయులను పరీక్షల విధుల నుంచి తొలగించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తున్న వారిని మాత్రమే ఇన్విజిలేటర్లుగా నియమించాలి. అయితే 100 కిలో మీటర్ల దూరం నుంచి ఇన్విజిలేటర్లను ఒంగోలులో నియమించారు. మార్కాపురం డివిజన్‌కు చెందిన వారిని ఆ డివిజన్‌లోనే నియమించాల్సి ఉండగా అక్కడి వారిని ఒంగోలులోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల, బండ్లమిట్టలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల కేంద్రాల్లో నియమించారు. వారిలో పుల్లలచెరువు, దొనకొండ, తాళ్లూరు, ఈదర పాఠశాలలకు చెందిన ఐదుగురు టీచర్లు ఉన్నారు. డీఈవో ఆదేశాల మేరకు వారిని పరీక్షల విధుల నుంచి తప్పించి ఆ స్థానంలో ఒంగోలు ఎంఈవో కిషోర్‌బాబు సూచించిన వారిని ఇన్విజిలేటర్లుగా నియమించారు. బుధవారం జరిగిన ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్మీడియెట్ పరీక్షలకు 909 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఈవో కిరణ్‌కుమార్ తెలిపారు. 3,836 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 2,827 మంది హాజరయ్యారు.



వలస వెళుతున్న ఆవుల మంద (ఇన్‌సెట్‌లో) ఎద్దుల బండిలో కాపరుల సామగ్రి




మేత.. వలస వెత

వేసవికి ముందే పశువులకు మేత, నీటి కష్టాలు మొదలయ్యాయి. నీటి జాడలు వెతుక్కుంటూ ఆవుల మందలు కిలో మీటర్ల కొద్దీ వలస వెళ్తున్నాయి. పుల్లలచెరువు మండలంలోని తండాల నుంచి కురిచేడు మీదుగా రేపల్లెకు 600 ఆవులు బుధవారం తరలి వెళ్లాయి. వాటి వెంట ఐదు కుటుంబాలకు చెందిన కాపరులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు ఉన్నారు. మేత, నీటి వసతి లేక వలస వెళ్లాల్సి వస్తున్నదని వారు తెలిపారు.

\- ఆంధ్రజ్యోతి, కురిచేడు

మొగిలిగుండాలకు మోక్షం

శరవేగంగా రిజర్వాయర్ పనులు



రిజర్వాయర్ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఇరిగేషన్ ఏఈ సుబ్బారావు

- వైసీపీ హయాంలో బిల్లులు రాక నిలిపివేసిన కాంట్రాక్టర్
- కూటమి ప్రభుత్వంలో రూ.1.20 కోట్లు విడుదల
- టీడీపీ దర్శి ఇన్‌చార్జి చొరవతో పునఃప్రారంభం

తాళ్లూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : మొగిలిగుండాల రిజర్వాయర్ నిర్మాణ పనులు కూటమి ప్రభుత్వం రాకతో పునఃప్రారంభమయ్యాయి. మూడేళ్లుగా అడుగు ముందుకు పడని పనులు టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చొరవతో 20 రోజులుగా చురుగ్గా సాగుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడంతో మూడేళ్ల క్రితం అర్ధంతరంగా పనులు నిలిపివేశాడు.

తాళ్లూరు, అద్దంకి, చీమకుర్తి, మద్దిపాడు మండలాల్లోని దాదాపు 20గ్రామాలకు చెందిన ప్రజల సాగు, తాగునీటి కోసం దాదాపు 50 ఏళ్ల క్రితం మొగిలిగుండాల రిజర్వాయర్ ప్రతిపాదన

మిగతా 6వ పేజీలో

మొగిలిగుండాల చెరువు కట్టపై జరుగుతున్న పనులు



కూటమి ప్రభుత్వం రాకతో పనులు పునఃప్రారంభం

కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన మూడు నెలల్లోనే ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించింది. కాంట్రాక్టర్‌కు బకాయి ఉన్న బిల్లుల్లో రూ.1.20 కోట్లు నిధులు విడుదల చేసింది. దీంతో మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఇరిగేష్ అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. బిల్లుల చెల్లింపుపై నమ్మకంతో కాంట్రాక్టర్ కూడా ముందుకు వచ్చి పనులు పునఃప్రాంభించారు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయి. జూన్ చివరి నాటికి మొగిలిగుండాల రిజర్వాయర్ పూర్తి చేస్తామని ఇరిగేషన్ ఏఈ సుబ్బారావు తెలిపారు.

పాలిసెట్‌కు గ్రీన్‌సిగ్నల్

- ఏప్రిల్ 30న పరీక్ష
- విద్యాశాఖ కార్యదర్శి శశిధర్ ఉత్తర్వులు

ఒంగోలు విద్య, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో డిప్లమో కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలిసెట్-2025 నిర్వహణకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏప్రిల్ 30న పరీక్ష జరగనుంది. జిల్లాలో ఒంగోలు డీఏ ప్రభుత్వ పాలిటెక్నిక్, మార్కాపురంలోని శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలను కోఆర్డినేషన్ సెంటర్లుగా ఎంపిక చేశారు. రిజిస్ట్రేషన్ ఫీజును విద్యార్థులు ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులందరూ పాలిసెట్ రాసేందుకు అర్హులు.



పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల్లో కనీసం 1.50 లక్షల మంది పాలిసెట్‌కు దరఖాస్తు చేయడం లక్ష్యంగా నిర్ణయించారు. దరఖాస్తు రిజిస్ట్రేషన్ ఫీజు ఓసీ, బీసీలకు రూ.400, ఎస్సీ, ఎస్టీలకు రూ.100గా నిర్ణయించారు. దరఖాస్తులు, పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు రాష్ట్రంలో 69 కోఆర్డినేటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

విద్యార్థులకు ఉచిత శిక్షణ

పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులకు ఒంగోలులోని డీఏ ప్రభుత్వ పాలిటెక్నిక్‌కాలేజీలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ శివప్రసాద్ తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి శిక్షణను ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఒంగోలు పరిసర ప్రాంతాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



కుర్చీల ఆట ఆడుతున్న మహిళా ఉద్యోగులు

ఉత్సాహంగా మహిళా ఉద్యోగుల ఆటల పోటీలు

హత్య కేసులో ఐదుగురికి జీవితఖైదు

వివరాలు 7వ పేజీలో

ఇంటర్ పరీక్షలకు 733 మంది గైర్హాజరు

ఒంగోలు విద్య, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 67 పరీక్షా కేంద్రాల్లో జరుగుతున్న ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా బుధవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జరిగిన ఇంగ్లీషు పేపర్ పరీక్షకు 733 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆర్ఐవో సైమన్‌విక్టర్ తెలిపారు. పరీక్షకు 19,047మందికి 18,314 మంది విద్యార్థులు హాజరయ్యారు. జనరల్ విద్యార్థులు 16,574, ఒకేషనల్ విద్యార్థులు 1,740 మంది పరీక్షకు హాజరు కాగా జనరల్‌లో 566 మంది, ఒకేషనల్‌లో 167 మంది గైర్హాజరయ్యారు. ఆర్ఐవో ఆరు, డీఈసీ సభ్యులు, డీఐవో 12, స్క్వాడ్ అధికారులు 33 కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష ప్రశాంతంగా జరిగిందని సైమన్‌విక్టర్ తెలిపారు.

మొగిలిగుండాలకు మోక్షం

(5వ పేజీ తరువాయి)

తెరపైకి వచ్చింది. గత టీడీపీ హయాంలో అది కార్యరూపం దాల్చింది. అప్పటి మంత్రి శిద్దా రాఘవరావు రూ.10.40 కోట్లు మంజూరు చేయించారు. 2019 మార్చిలో భూమి పూజ చేశారు. ఎన్నికల నియమావళి రావడంతో పనులు ప్రారంభించ లేదు. తదుపరి వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరుతో ఆపనిని రద్దు చేసింది. అనంతరం రిజర్వాయర్ నిర్మాణానికి రూ.7.97కోట్లు, భూసేకరణకు రూ.2.43 కోట్లు కలిపి మొత్తం రూ. 10.40 కోట్లను మంజూరు చేసింది. 2021 సెప్టెంబర్ 2న మరోసారి భూమి పూజ చేశారు.

మూడేళ్లుగా నిలిచిన పనులు

పనులు చేపట్టిన కాంట్రాక్టర్ మూడు నెలలపాటు నిరాటంకంగా కొనసాగించారు. చెరువు కట్ట మొత్తాన్ని చదును చేశారు. తదుపరి వైసీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిపి వెళ్లిపోయాడు. దీంతో మూడేళ్లుగా రిజర్వాయర్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. అనంతరం కాంట్రాక్టర్ యంత్ర సామగ్రిని కూడా అక్కడ నుంచి తీసుకుపోయాడు.

ప్రమాదవశాత్తు గ్రానైట్ కార్మికుడి మృతి

మార్టూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : మార్టూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రానైట్ పరిశ్రమలో కార్మికుడు జారిపడి తలకు రాయి తగలడంతో మధ్యప్రదేశ్‌కు చెందిన సంపత్‌కుమార్ యాదవ్ (25) మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం అర్ధరాత్రి జరిగింది. బుధవారం అ తని మృతదేహానికి శవ పంచనామా చేసి ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టమ్ నిర్వహించారు. అనంతరం అంబులెన్స్‌లో మధ్యప్రదేశ్‌కు తరలించారు. యాదవ్ సహచరుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎం.శేషగిరిరావు తెలిపారు.

పోస్టుమార్టం పూర్తి

మార్టూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలో మంగళవారం ఉదయం కొమ్మినేనివారిపాలెం, రామకూరు గ్రామాల మధ్య రోడ్డుపక్కన ప్రాణాలు పోగొట్టుకున్న మురకొండ సిసింద్రి అలియాస్ చిట్టిబాబు మృతదేహానికి బుధవారం ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. జె.పంగులూరు మండలం రామకూరు గ్రామానికి చెందిన చిట్టిబాబు ద్విచక్రవాహనంపై వస్తూ ప్రమాదవశాత్తూ రోడ్డు పక్కన మట్టికాలువలో పడి ప్రాణాలు పోగొట్టుకున్న విషయం విదితమే. అతని భార్య వెంకట శోభారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ సైదా తెలిపారు.

లారీని ఢీకొని ద్విచక్రవాహనదారుడు మృతి

మార్టూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ఎదురుగా వస్తున్న లారీ ముందు భాగంలో కిందికి పల్సర్ బైక్ దూసుకుపోవడంతో వాహనదారుడు బత్తుల రమేష్ (40) మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి మార్టూరు సెంటరు నుంచి జొన్నతాళి రోడ్డుకు వెళ్లే సర్వీసురోడ్డులో జరిగింది. రమేష్‌కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. అతని స్వగ్రామం మండలంలోని కోనంకి గ్రామం కాగా, గత కొన్నిరోజులుగా అతను కుటుంబంతో నేతాజీనగర్‌లో అద్దెఇంటిలో నివసిస్తున్నాడు. బల్లికురవ మండలంలోని వేమవరం దగ్గర గ్రానైట్‌లో సూపర్ వైజర్‌గా పనిచేస్తున్నారు. బల్లికురవ క్వారీ నుంచి జొన్నతాళి రోడ్డులో ఒక గ్రానైట్ పరిశ్రమకు ముడిరాయిని తరలిస్తున్న లారీకి,జొన్నతాళి రోడ్డుపైపు నుంచి బైక్‌పై వస్తున్న రమేష్ ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో లారీ కిందికి పల్సర్ బైక్ దూసుకుపోయింది. దీంతో రమేష్ మొఖం కూడా గుర్తుపట్టనంతగా నుజ్జునుజ్జయింది. జొన్నతాళి రోడ్డు వైపు వెళుతున్న లారీ ఎదురుగా వస్తున్న ఆటోవాలాను తప్పించే క్రమంలో సైడుకు రావడంతో, ఈ విషయాన్ని గమనించకుండా ఎదురుగా వస్తున్న రమేష్ లారీని ఢీకొన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదం విషయం తెలియగానే సీఐ శేషగిరిరావు, ఎస్ఐ సైదా, ఏఎస్ఐ బాషా సంఘటనా స్థలానికి వెళ్లి లారీ కింద నుంచి మృతదేహాన్ని బయటకు తీయించారు. దాదాపుగా గంట తర్వాత మృతుని ఆచూకీ తెలిసింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి దేశసంపద

- కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు తిలోదకాలు
- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ రంగారావు ధ్వజం


మాట్లాడుతున్న రంగారావు

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : రైతులను వంచించి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలన సాగిస్తున్నారని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు ఆరోపించారు. సంయుక్త కిసాన్‌మోర్చా, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. దేశంలో ప్రజల తలసరి ఆదాయం గణనీయంగా పెరిగితే 82 కోట్ల మంది ప్రజలకు చౌకదుకాణాల ద్వారా ఆహార ధాన్యాలను ఎందుకు పంపిణీ చేస్తున్నారని ప్రశ్నించారు. విదేశీ బ్యాంకుల్లో ఉన్న దేశీయ నగదును వెనక్కి తెచ్చి ప్రతి కుటుంబానికి రూ.15 లక్షల వంతున పంపిణీ చేస్తామని చెప్పినా ఇంత వరకు ఒక్క పైసా ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. ఢిల్లీ రైతు ఉద్యమ సమయంలో కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీల అమలుకు తిలోదకాలు ఇచ్చారని ఆరోపించారు. కొత్తగా వ్యవసాయ మార్కెటింగ్ చట్టాలతో వ్యవసాయ రంగాన్ని పూర్తి స్థాయిలో కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్రపన్నుతుందని విమర్శించారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు రుణాలు మాఫీలు చేస్తున్నారని ఆరోపించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జయంతిబాబు, పమిడి వెంకట్రావులు మాట్లాడుతూ మిర్చి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. గుంటూరు మార్కెట్‌లో రూ.13 వేల నుంచి రూ.14వేలకు కొనుగోలు చేస్తుంటే ప్రభుత్వం మిర్చి మద్దతు ధర రూ.11,781 ప్రకటించడం దుర్మార్గంగా ఉందన్నారు. ఈనెల 10న గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. వెలిగొండ ప్రాజెక్టుకు రూ 2వేలు కోట్లు కేటాయించి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు కోడూరి కోటేశ్వరరావు, కోనూరి వెంకటేశ్వర్లు, ఎంఎస్.సాయి, ఎస్‌డీ.సర్దార్, ఎస్.లలితకుమారి, ఎల్.రాజశేఖర్, కె.హనుమంతరావు, పిన్నిక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా సత్య జన్మదిన వేడుకలు

- వల్లూరమ్మ గుడిలో పూజలు
- ఒంగోలులో మారిటోరియం బోర్డు చైర్మన్ కార్యాలయం ప్రారంభం
- పలు నియోజకవర్గాల నుంచి భారీగా వచ్చిన టీడీపీ శ్రేణులు
- శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపిన మంత్రి లోకేష్



సత్య చేత కేక్ కట్ చేయిస్తున్న ఈదర ప్రభాకరరావు, రామా గోపి.. అమరావతిలో జరిగిన వేడుకల్లో మంత్రులు సత్యప్రసాద్, రవి, స్వామి, ఎమ్మెల్సీ శ్రీకాంత్, ఎమ్మెల్యేలు ఉగ్ర, నాగేశ్వరరావు, కొండయ్య

ఒంగోలు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్, టీడీపీ రాష్ట్ర నాయకుడు దామచర్ల సత్యనారాయణ(సత్య) జన్మదిన వేడుకలు బుధవారం కోలహలంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, సత్య అభిమానులు ఈ వేడుకలకు పోటెత్తారు. పార్టీ పరంగా సత్య ప్రత్యక్షంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కొండపి నియోజకవర్గంలోని ప్రతి ఊరు నుంచి వందలాది మంది తరలిరాగా ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల నుంచి కూడా భారీగా పార్టీ శ్రేణులు, అలాగే ఇతర నియోజకవర్గాల నుంచి పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు తరలివచ్చి వేడుకలలో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని డ్వామా కార్యాలయం సమీపంలోని సత్య నివాసంలో గత అర్ధరాత్రి ఆత్మీయుల సమక్షంలో కేక్ కట్ చేసిన చైర్మన్ సత్య బుధవారం ఉదయం స్వగృహంలో పూజలు నిర్వహించి వేదపండితులు, తల్లిదండ్రులు ఆశీస్సులు తీసుకున్నారు. అక్కడి నుంచి వల్లూరమ్మ గుడికి వెళ్లిన సత్యకు టంగుటూరు మండల టీడీపీ ముఖ్యనాయకులు ఈదర ప్రభాకరరావు, రామా గోపి, బొజ్జా శ్రీనివాసరావు, బొడ్డపాటి అంజిబాబు తదితరులు గజమాలతో స్వాగతం పలికి కేక్ కట్ చేయించారు. అనంతరం అక్కడ పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంలోని ఎన్‌టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి టీడీపీ శ్రేణులు నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు వచ్చిన సత్యకు రత్నమహల్ సెంటర్‌లో క్రేన్‌తో ఏర్పాటు చేసిన గజమాలతో అభిమానులు స్వాగతం పలికారు. దారావారితోటలో నూతనంగా ఆధునికీకరించిన కార్యాలయాన్ని సత్య ప్రారంభించారు. అక్కడే జన్మదిన వేడుకలు నిర్వహించారు. కొండపి నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు, మండల పార్టీల అధ్యక్షుల సమక్షంలో కేక్ కట్ చేశారు. తదనంతరం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కోలాహలంగా ఆయన జన్మదిన వేడుకలు జరిగాయి.

అమరావతిలో...

ఇదిలా ఉండగా టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపగా, అమరావతిలో మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, స్వామి, రవికుమార్, ఎమ్మెల్సీ శ్రీకాంత్, ఎమ్మెల్యేలు ఉగ్ర, నాగేశ్వరరావు, కొండయ్య, ఇతర జిల్లాల ఎమ్మెల్యేలు అనేక మంది సత్యకు శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం సభను జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ నారాయణ

మార్కాపురం రూరల్, మార్చి 5 (ఆంధ్ర జ్యోతి). ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి హజరవుతున్న సీఎం చంద్రబాబునాయుడి సభకు గ్రామీణ ప్రాంతాల మహిళలు తరలి రావాలని డీఆర్‌డీఏ జిల్లా పీడీ నారాయణ కోరారు. స్థానిక ఎస్సీ, బీసీకాలనీలోని డ్వాక్రా బజారులో మార్కాపురం, తర్లుపాడు మండలాల డీఆర్‌డీఏ వెలుగు సిబ్బందితో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని వేడుకగా పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. మహిళలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామాలలోని వీవోఏలు బాధ్యతగా స్వయం సహాయక సంఘాల మహిళలను మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొనేవిదంగా అవగాహన కల్పించాలని కోరారు. సీఎస సభకు హాజరయ్యే మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమం లో జిల్లా డీపీఎం కృపారావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హర్షవర్దన్, ఏరియా కోఆర్డినేటర్‌లు లక్ష్మీరెడ్డి, దానం, సుధాకర్, మార్కాపురం, తర్లుపాడు ఏపీఎంలు పిచ్చయ్య, రమేష్‌బాబు, ఎల్‌సి నాగభూషణం, సీసీలు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

(5వ పేజీ తరువాయి)

గ్రామం వద్ద స్థలం ఎంపిక చేశారు. అనంతరం మళ్లీ ఎస్‌వీకేపీ కళాశాల వద్దకు చేరుకుని మహిళా దినోత్సవాన్ని కాలేజీలో, కార్యకర్తల సమావేశాన్ని దరిమడుగులో, హెలిప్యాడ్‌ను బోడపాడు రోడ్డులో ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి వచ్చారు. అవసరమైన చర్యలపై పలువురు జిల్లా అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పలు సూచనలు చేశారు. వెంటనే ఆయా ప్రాంతాల్లో పనులు కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, ఏఎస్పీ నాగేశ్వరరావు, సబ్‌కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, జడ్పీ సీఈవో చిరంజీవి, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న తదితర అధికారులు పాల్గొన్నారు.


ఎస్‌వీకేపీ కాలేజీలో ఏర్పాట్లపై చర్చిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, పలువురు జిల్లా అధికారులు

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీఎం చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతున్న కార్యక్రమానికి సంబంధించి స్థానిక ఎస్‌వీకేపీ కళాశాలలో బుధవారం అన్ని శాఖల జిల్లా ఉన్నతాధికారులు, డివిజన్ స్థాయి అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవ రాష్ట్ర స్థాయి కార్యక్రమం మార్కాపురంలో జరుగుతోందన్నారు. సీఎం పర్యటనకు సంబంధించి కేటాయించిన విధులను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ప్రధానంగా సభాస్థలంలో వేదిక, బారికేడ్లు, వీఐపీ, సాధారణ ప్రజల పార్కింగ్, మహిళల స్టాల్స్ ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి కార్యక్రమం అయినందున ఇతర జిల్లాలకు చెందిన మహిళా అచీవర్స్, వివిధ శాఖల హెచ్‌వోడీలు వస్తున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలన్నారు. సీఎం సందర్శించే స్టాల్స్‌పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

భారీగా బోగస్‌లు

(5వ పేజీ తరువాయి)

డుమ్మ కొట్టారు. మరికొంత మంది తాము అందుబాటులో లేమని, సొంతూరు వచ్చాక వస్తామని వైద్యాధికారులకు అర్జీ రూపంలో ఇచ్చారు. గత నెలలో జిల్లాలో డయాలసిస్ పింఛన్లకు సంబంధించి 494 మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా విస్తుపోయే నిజాలు బహిర్గతమయ్యాయి. డయాలసిస్ పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుల్లో వందలాది మందికి ఆ లక్షణాలు లేనట్లు వైద్యాధికారులు గుర్తించారు. 494 మందిలో కేవలం 79 మందికి మాత్రమే డయాలసిస్ అవసరం ఉన్నట్లు తేల్చారు. దీంతో ఆ 79 మంది మాత్రమే అర్హత సాధించారు. మిగిలిన వారందరూ తప్పుడు ధ్రువీకరణపత్రాలతో డయాలసిస్ పేరుతో వైద్య పింఛన్లు పొందుతున్నారని వెల్లడైంది. జిల్లాలో వైద్యాధికారులు నిర్వహించిన చెకప్‌లో గుర్తించిన అంశాలపై కలెక్టర్ తమీమ్ అన్సారియాకు నివేదికను అందజేశారు. దాన్ని పరిశీలించిన ఆమె వైద్యశాఖ ద్వారా ప్రభుత్వానికి సమర్పించారు.

పింఛన్ కిరికిరి

దివ్యాంగుడికి మానసిక వైకల్య పింఛన్

పరిశీలనలో నిలిపివేత

అధికారుల తప్పునకు బాధితుడికి శిక్ష

కురిచేడు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : అధికారులు చేసిన తప్పుకి ఓ పింఛన్ దారుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. కురిచేడు మండలం కల్లూరు గ్రామానికి చెందిన మల్లవరపు ఏసుదాసుకు వాహన ప్రమాదంలో ఓ కాలు మోకాలి పైభాగం వరకు తొలిగించారు. అతను రెండు కర్రలపై నడక సాగిస్తున్నాడు. 2017 మే నెల 31న ఒంగోలు రిమ్స్‌లో వైద్య పరీక్షలు చేసి 85 శాతం వైకల్యం ఉన్నట్లు ధ్రువపత్రం అందజేశారు. దానిని అధికారులకు ఇచ్చి పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే అధికారులు ఏం చేశారో కాని ఏసుదాసుకు మానసిక వైకల్యం ఉన్నట్లు పింఛన్ మంజూరైంది. ఇప్పటి వరకూ దాన్ని ఎవరూ గమనించ లేదు. ఏసుదాసుకు నెలనెలా పింఛన్ ఇస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక బోగస్ పింఛన్ల ఏరివేసేందుకు పరిశీలన చేయిస్తోంది. ఈ క్రమంలో ఏసుదాసును ఒంగోలు రిమ్స్‌లో మెంటల్లీ రిటార్డేషన్ వైద్యుడిని కలవాలని నోటీసులు ఇచ్చారు. ఆయన ఒంగోలుకు వెళ్లగా అక్కడ వైద్యాధికారి ఏసుదాసును చూసి నీవు మానసికంగా బాగానే ఉన్నావు. నీకు వైకల్యం ధ్రువపత్రం ఉన్నందున నేను సర్టిఫికెట్ ఇవ్వలేనని సూచించారు. మళ్లీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకోవాలని సూచించారు. తాను అధికారులకు వికలాంగత్వ ధ్రువపత్రాన్నే ఇచ్చానని వారు చేసిన తప్పుకు నేను శిక్ష అనుభవించవలసి వస్తున్నదని ఏసుదాసు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తనకు మళ్లీ వైద్య పరీక్షలు చేసి ధ్రువపత్రం ఇస్తేనే పింఛన్ వస్తుందని, లేకపోతే ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈ విషయమై ఎంపీడీవోను కలిసి విజ్ఞప్తి చేశాడు. పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఎంపీడీవో సతీష్‌బాబు తెలిపారు.

మెడికల్ కాలేజీపై ప్రకటన చేయాలి

అవీఇవీ


మాట్లాడుతున్న వినోద్

ఒంగోలు కలెక్టరేట్ , మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురంలో మెడికల్ కాలేజీ, ఇంటర్, డిగ్రీ కాలేజీల ఏర్పాటుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ కోరారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో బుధవారం జరిగిన ఎస్ఎఫ్ఐ సమావేశానికి జిల్లా కార్యదర్శి వీరస్వామి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ మార్కాపురానికి కేటాయించిన మెడికల్ కాలేజీ మధ్యలోనే నిలిచిపోందన్నారు. నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించి వచ్చే విద్యా సంవత్సరం నుంచి కాలేజీని ప్రారంభించేలా చర్యలు తీసకోవాలన్నారు. హైస్కూలు చదువులు అనంతరం కొనసాగింపుగా ఇంటర్, డిగ్రీ, పీజీ ప్రభుత్వ విద్యా సంస్థలు లేకపోవడం దారుణంగా ఉందన్నాను. ఎస్వీకేపీ కాలేజీకి ఎయిడెడ్ రద్దు చేసిన కారణంగా ఆ ప్రాంత విద్యార్థులు చదువులు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఈనెల 8వతేదీన మార్కాపురం వస్తున్న సీఎం చంద్రబాబు మెడికల్ కాలేజీతో పాటు ఆయా విద్యా సంస్థల ఏర్పాటుపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జి.ఆనంద్, దేవ, విజయ్ పాల్గొన్నారు.

శింగరకొండ తిరునాళ్ల ఏర్పాట్లపై కసరత్తు

ప్రారంభమైన హడావుడి

నేడు ఆర్డీవో అధ్యక్షతన అధికారులతో సమన్వయ సమావేశం

ఆలస్యమైన కోఆర్డినేషన్ మీటింగ్

ప్రత్యేక దృష్టి సారిస్తేనే పనులు పూర్తి


శింగరకొండ వద్ద తిరునాళ్లకు సిద్ధం చేస్తున్న జెయింట్ వీల్స్, రంగులరాట్నంలు

అద్దంకి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి, ప్రసన్నాంజనేయస్వామి వార్ల 70వ వార్షిక తిరునాళ్ల ఉత్సవాల ఏర్పాటుపై అధికారులు కసరత్తు ప్రారంభించారు. తిరునాళ్ల ఉత్సవాలు 12వ తేదీన ప్రారంభమై, ప్రధాన తిరునాళ్ల 14వ తేదీ జరగనుంది. ప్రధాన తిరునాళ్ల రోజు విద్యుత్ ప్రభల ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో వివిధ శాఖల అధికారులతో చీరాల ఆర్డీవో చం ద్రశేఖర్‌నాయుడు అధ్యక్షతన గురువారం వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేవం జరనుంది. ఏటా తిరునాళ్ల ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించేందుకు కనీసం 20 నుంచి 15 రోజుల ముందుగానే తొలి కో-ఆర్డినేషన్ మీటింగ్ జరిగేది. అనంతరం వారం రోజుల ముందు రెండవ విడత కో-ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసి ఆయా శాఖల పరిధిలో పనులు ఏమేరకు పూర్తయ్యాయి. మిగిలిన పనులు వెంటనే పూర్తికి తీసుకోవాల్సిన చర్యల పై సమీక్ష నిర్వహిస్తారు. అయితే ఈ ఏడాది తిరునాళ్ళ వారం రోజుల గడువు మా త్రమే తొలి విడత సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. దీంతో ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులు పూర్తి చేసేందుకు అతి తక్కువ సమయం మా త్రమే ఉన్నందున పనులు పూర్తి చేయటంపై ఒకింత ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. రెండవ విడత సమావేశం 10 వ తేది జరిగే అవకాశం ఉండటంతో నాలుగు రోజుల వ్యవధిలోనే అత్యధిక శాతం పనులు పూర్తి చేయాల్సి ఉంది. శింగరకొండ వద్ద రంగుల రాట్నం, జయింట్ వీల్స్‌లు ఏర్పాటు పనులు ప్రారంభం కావటంతో తిరుణాళ్ళ హడావుడి కనిపిస్తుంది. ఇక అన్ని సామాజిక వర్గాల అన్నదాన స త్రాలలో తిరుణాళ్ళ సందర్భంగా 14 వ తేది ఉదయం నుండి అర్ధరాత్రి దాటే వరకు భక్తులకు అన్నదానం నిర్వహించేందుకు ఆయా స త్రాల నిర్వహకులు ఏర్పాట్లు లో నిమగ్నమయ్యారు.

నేటితో విద్యుత్ ప్రభల అనుమతికి ముగియనున్న గడువు

అద్దంకి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండ 70వ వార్షిక తిరునాళ్లకు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసే నిర్వాహకులు గురువారంలోపు పోలీస్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని అద్దంకిటౌన్ సీఐ సుబ్బరాజు తెలిపారు. విద్యుత్ ప్రభల నిర్వహకులు ఒక్కొక్క ప్రభకు పది మందికి తక్కువ కాకుండా కమిటీగా ఏర్పడాలని కోరారు. పోలీస్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అసభ్యకర మాటలు, రెచ్చగొట్టె ప్రసంగాలు తిరునాళ్లలో చేయరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

బోగస్ మస్టర్లు వేస్తే కఠిన చర్యలు

డ్వామా పీడీ విజయలక్ష్మి

మూడు గ్రామాలలో ఉపాధి పనుల తనిఖీ

కొద్ది రోజులుగా సిబ్బందిపై ఆరోపణలు


ఉప్పుమాగులూరులో ఉపాధి పనులను తనిఖీ చేస్తున్న పీడీ విజయలక్ష్మి

బల్లికురవ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో జరుగుతున్న పనులకు రాకుండా వచ్చినట్లు బోగస్ మస్టర్లు వేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా డ్వామా పీడీ విజయలక్ష్మి హెచ్చరించారు. బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లో ఇటీవల పెద్ద ఎత్తున బోగస్ మస్టర్లు వేయాలని ఉపాధి సిబ్బం ది క్షేత్ర సహాయకులపై ఒత్తిడి తెస్తున్నారని వచ్చిన వార్తలు, మస్టర్ల విషయమై సిబ్బంది మధ్య వాదనలు చోటు చేసుకున్నాయి ఈ పరిస్థితుల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ ఆదేశాల మేరకు రెండు రోజుల కిందట బల్లికురవ మండలానికి స్టేట్ విజిలెన్స్ అధికారులు వచ్చి సిబ్బందిని విచారించారు. వారి ఇచ్చిన నివేదికల మేరకు బుధవారం మం డలం ఉప్పుమాగులూరు, బల్లికురవ గ్రామాలకు పీడీ, కూకట్లపల్లి గ్రామానికి జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ శోభన్ వచ్చి కూలీలు చేస్తున్న పనులను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈసందర్భంగా మూడు గ్రామాలలో క్షేత్ర సహాయకుల వద్ద ఉన్న ఫోన్లను నిలుపుదల చేసి మస్టర్‌లను చెక్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడైనా కూలీలు పనులకు రాకుండా వచ్చినట్లు మస్టర్ వేస్తే క్షేత్ర సహాయకులపై చర్యలు తప్పవన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పీడీ అన్ని గ్రామాల క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతు లక్ష్యం మేరకు కూలీలకు పనులు కల్పించాలన్నారు. కూలి రూ.300 తగ్గకుండా పనులు చేయాలన్నారు. సిబ్బంది నగదు కోసం ఒత్తిడి తెస్తే తమకు ఫిర్యాదు చేయాలన్నారు. ఒక్కో గ్రామంలో 15 ఫారం పాండ్సను ఏర్పాటు చేయాలని పీడీ సూచించారు.

ఇసుక ట్రాక్టర్‌కు రూ.5వేల అపరాధ రుసుం

అద్దంకి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : గుండ్లకమ్మ నదిలో ఇసుక అక్రమంగా తరలిస్తుండగా ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని తహసీల్దార్ వద్ద హాజరుపరచగా, రూ.5వేల అపరాధ రుసుం విధించినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు. మండలంలోని తిమ్మాయపాలెం వద్ద గుండ్లకమ్మ నదిలో నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా బుధవారం ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని తహసీల్దార్ శ్రీచరణ్ వద్ద హాజరు పరచగా రూ.5 వేలు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు.

మహిళా జోష్..

ఉత్సాహంగా ఉద్యోగినుల ఆటల పోటీలు
పోటీలను ప్రారంభించిన ఆయూష్‌శాఖ ఆర్‌డీ పద్మజ


లెమన్ స్పూన్ ఆటలో పోటీ పడుతున్న ఉద్యోగినులు


నినాదాలు ఇస్తున్న ఉద్యోగినులు

వారందరూ హోదాలు మరిచారు.. పాదాలు కదిపారు.. ఆటలాడారు.. చప్పట్లు కొట్టారు.. కేరింతలు వేశారు.. చిన్నపిల్లల మాదిరి పోటీపడ్డారు. గెలుపు కోసం సర్వశక్తులూ ఒడ్డారు. ఒంగోలు నగరంలోని ఏపీఎన్‌జీవో అసోసియేషన్ భవనం ఆవరణలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు నిర్వహించిన వివిధ ఆటల పోటీలతో అక్కడ సందడి నెలకొంది.


తాడు ఆటలో ఉద్యోగినులు


పోటీలను ప్రారంభిస్తున్న ఆర్డీడీ పద్మజ



ఒంగోలు కలెక్టరేట్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీఎన్‌జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల ఆటల పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు భారీగా పాల్గొన్నారు. లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్‌వార్, వక్తృత్వ పోటీల్లో చిన్న పిల్లల మాదిరిగా పోటీ పడ్డారు. ఈ పోటీలను ఒంగోలు ఏపీఎన్ జీవో అసోసియేషన్ హాలులో బుధవారం మధ్యాహ్నం ఆయూష్‌శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఆర్.పద్మజ ప్రారంభించారు. ఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు కూచిపూడి శరత్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌సీహెచ్ కృష్ణారెడ్డిలు పర్యవేక్షించారు. పోటీల్లో సుమారు 200 మందికి పైగా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. సాధారణంగా విధి నిర్వహణకే పరిమితమైన మహిళా ఉద్యోగులు ఆటల పోటీల్లో పాల్గొని గెలుపు కోసం పోటీడ్డారు. మహిళా ఉద్యోగుల సంఘం జిల్లా చైర్‌పర్సన్ కోటేశ్వరమ్మ, కన్వీనర్ శిరీషలు పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీవో సంఘం నాయకులు శివకుమార్, ఏడుకొండలు, ప్రసన్న, రామాంజనేయులు, విజయ్, రవితేజ, కరిముల్లా, కొత్తపల్లి మంజేష్, షరీఫ్ పాల్గొన్నారు. గురువారం టెన్నికాయిట్, సింగిల్ కాంపిటేషన్, స్కిప్పింగ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పాలిథిన్‌పై పోరు

- ఒంగోలు నగరంలో వినియోగించినా, విక్రయించినా చర్యలు
- చర్యలకు సిద్ధమైన కార్పొరేషన్ అధికారులు
- నిషేధానికి కట్టుబడని వ్యాపారులు
- దుకాణాలపై దాడులు.. భారీగా ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం

ఒంగోలు, కార్పొరేషన్, మార్చి 5 (ఆంధ్రజోతి) : ఏ చిన్న వస్తువు కొన్నా.. తీసుకెళ్లేందుకు చేతి సంచి అవసరం. కొన్న వెంటనే దుకాణదారుడిని సంచి ఇవ్వరా? అని తేలిగ్గా అడిగేస్తాం. అంతేతేలిగ్గా రోగాన్నీ మోసుకెళ్తున్నామని సంగతిని ఎవరూ గుర్తుపెట్టుకోవడం లేదు. పర్యావరణానికి ప్రధాన శత్రువు, ఏళ్లు గడిచినా మట్టిలో కలిసిపోని కాలుష్య కర్బనం(పాలిథిన్) గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనివల్ల ఎదురయ్యే ఉత్పాతాన్ని మనిషే అనుభవిస్తున్నాడు.

ఒక్కో మనిషి ఏడాదికి 288 సంచుల వాడకం

ఒక మనిషి జీవిత కాలంలో కనీసం 22 వేల పాలిథిన్ సంచులను వాడుతున్నట్లు ఇటీవల సర్వే చేసిన సంస్థ లెక్కగట్టింది. వారంలో ఆదివారం మినహాయిస్తే వారానికి ఆరు... నెలకు 24.. సంవత్సరంలో 288 మనిషి జీవితకాలంలో వాడుతున్నట్లు తేలింది.



• కార్పొరేషన్ అధికారుల తనిఖీ

ప్లాస్టిక్ కవర్ల నియంత్రణపై ఒంగోలు కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించారు. నగరంలోని ఓ గోడౌన్‌ను బుధవారం తనిఖీ చేశారు. భారీగా నిల్వ ఉన్న ప్లాస్టిక్ కవర్లు, గ్లాస్‌లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే పలుప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుండగా, ఆయా దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు ఉంటే అపరాధ రుసుం విధించారు.

• ప్లాస్టిక్ నివారణతోనే పర్యావరణ పరిరక్షణ

ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకూ మరింత పెరుగుతోంది. ప్రతి వస్తువు కొనుగోలుకు ప్లాస్టిక్ కవరే ఆధారం. అంతేగాక పలు శుభకార్యాలకు, ఫంక్షన్లకు, టీ, కర్రీలు, పళ్ల రసాలు ఇలా ప్రతి నిత్యం లక్షల టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వినియోగం జరుగుతూనే ఉంది. నగరంలో రోజురోజుకూ టన్నుల కొద్దీ సేకరిస్తున్న చెత్తలో ప్లాస్టిక్ కవర్లదే అగ్రస్థానం. ప్లాస్టిక్ కవర్లను నిషేధిస్తూ 2006లో ప్రత్యేకంగా జీవో విడుదల చేసినా ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదు. నిషేధాజ్ఞలను కఠినంగా అమలు చేయాల్సిన అధికారులు సేకరించిన కవర్లను నిప్పు పెట్టి మట్టి కప్పే ప్రయత్నాలు చేస్తున్నారు. మనుషులకు, మూగజీవాలకు ప్రాణహాని కలిగిస్తున్నా వారు చర్యలు తీసుకోవడంలేదు.

కవర్లతో ఇబ్బందులు ఇవీ...

- పాలిథిన్ సంచులు భూమిలో కలిసేందుకు వెయ్యి ఏళ్లు పడుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.
ఆ కారణంగా గ్లోబల్ వార్మింగ్ పెరిగి పర్యావరణం ప్రమాదంలో పడుతుంది.
- భూమిలో కలవకుండా వందల ఏళ్లు కొద్దీ అలాగే ఉండిపోయే ప్రమాదకర ప్లాస్టిక్ పాలిథిన్ కవర్లను మేతగా భావించి కేజీల కొద్దీ తింటున్న మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి.
- అన్నింటికీ మించి వర్షపు నీటిని భూమిలోకి ఇంకకుండా అడ్డుకోవడంతో ప్లాసిక్ కవర్లదే ప్రధాన పాత్ర.
- కాలువల్లో అడ్డుపడి వర్షం పడినపుడు మురుగునీరు పారుదలను అడ్డుకోవడంతో రోడ్లపైకి పొంగుతుంటుంది. ఈ కారణంగా నగరాన్ని మురికిమయం చేస్తున్న ఉదంతాలు ప్రతి ఏటా చూస్తున్నాం.

ప్లాస్టిక్ నిషేధానికి ప్రత్యేక చర్యలు



వెంకటేశ్వరరావు, ఓఎంసీ కమిషనరు

ప్లాస్టిక్ కవర్ల నిషేదంపై వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్లాస్టిక్ విక్రయాల చేసే వారి వద్ద నుంచి అపరాధ రుసుం వసూలు చేస్తూనే, 20 మైక్రాన్ మందం తక్కువ కలిగిన కవర్లు స్వాధీనం చేసుకుంటున్నాం. ప్రజల్లో చైతన్యం రావడం లేదు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వ్యాపారులు నిబంధనలు అతిక్రమించి యథేచ్ఛగా ప్లాస్టిక్ కవర్లు అందుబాటులో తీసుకొస్తున్నారు. ఎవరికి వారు మార్పు మన నుంచే మొదలు కావాలని లక్ష్యంగా పెట్టుకోవాలి.



మట్టిలో ఏ వస్తువు జీవిత కాలం ఎంత ?

కాయగూరలు	5 రోజుల నుంచి ఒక నెల
ఆరటి తొక్క	**24 రోజులు**
చెరకు పిప్పి	నెల నుంచి రెండు నెలలు
కాగితం కవరు	**రెండు నుంచి ఐదు నెలలు**
దూది	ఒక నెల నుంచి ఐదు నెలలు
దారం	**దారం మూడు నుంచి 14 నెలలు**
కమలా పండుతొక్క	ఆరు నెలలు
ఆకులు	**ఏడాది**
సిగరెట్ పీక	1 నుంచి 12 ఏళ్ళు
లెదర్ షూ	**25 నుంచి 40 ఏళ్ళు**
నైలాన్ గుడ్డ	30 నుంచి 40 ఏళ్ళు
అల్యూమినియం డబ్బాలు	**80 నుంచి 100 సంవత్సరాలు**
పాలిథిన్ కవర్లు	1000 సంవత్సరాలు


సంతపేటలోని ఓ గోడౌన్‌లో తనిఖీ చేసి ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్న కార్పొరేషన్ సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు

మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

- జిల్లాలో 5,363 మంది బీసీ, ఈబీసీ మహిళలకు శిక్షణ
- కుట్టుమిషన్ల కూడా పంపిణీ
- మార్కాపురంలో 8వ తేదీన కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం
- ప్రతి మండలంలో శిక్షణ కార్యక్రమం



ఒంగోలు నగరం, మార్చి 5(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన వర్గాలు, అగ్రకులాల్లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వనుంది. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది మహిళలకు ఈ శిక్షణ ఇవ్వనుండగా జిల్లాలో 5,363 మంది మహిళలకు శిక్షణ ఇవ్వనున్నారు. కుట్టుశిక్షణ ఇవ్వటంతో పాటు శిక్షణ ముగిసిన తర్వాత ప్రభుత్వమే ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేయనుంది. దీని ద్వారా మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధిస్తారనే లక్ష్యంతో పెద్దఎత్తున ఈ శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంది. 90 రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని మార్కాపురంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యతలను ప్రభుత్వం కర్డ్(సీయూఆర్‌డీ) అనే సంస్థకు అప్పగించింది. మహిళలకు ఉచితంగా శిక్షణ ఇవ్వటంతో పాటు వారికి మిషన్లను పంపిణీ చేసేందుకు ఒక్కో మహిళలకు ప్రభుత్వం రూ.25 వేలు కేటాయించింది. ఈ మొత్తాన్ని ఆ సంస్థకు ఇచ్చి వారి ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. 18 నుంచి 50 ఏళ్లలోపు వయస్సు వారికి మాత్రమే ప్రభుత్వం ఈ శిక్షణ ఇవ్వనుంది. జిల్లాలో వెనుకబడిన వర్గాలకు చెందిన 1,365 మంది మహిళలకు, ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల్లోని మహిళలు 3998 మందితో కలిపి 5363 మందికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈడబ్ల్యూఎస్‌లో కమ్మ సామాజిక వర్గానికి చెందిన మహిళలు 1,385, రెడ్డి 1,500, కాపు 257, ఈబీసీ మహిళలు 300, ఆర్యవైశ్య మహిళలు 406, బ్రాహ్మణ 118, క్షత్రియ 32 మంది ఉన్నారు. శిక్షణతోపాటు సర్టిఫికెట్‌ను అందజేసి వీరు కుట్టు మిషన్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకుల నుంచి రుణాలు అందజేసేందుకు కూడా ప్రభుత్వం కృషి చేయనుంది.

పన్నులు చెల్లించకుంటే కొళాయి కట్

- నగరంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన కార్పొరేషన్ అధికారులు
- ఆస్తి పన్నుపై వడ్డీ మినహాయింపు లేదని వెల్లడి

ఒంగోలు కార్పొరేషన్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి, నీటి పన్నులు సకాలంలో చెల్లించని గృహాలకు తాగునీటి కొళాయిలు తొలగింపు చర్యలను అధికారులు చేపట్టారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈనెల 31తో గడువు ముగుస్తున్న నేపథ్యంలో దీర్ఘకాలికంగా బకాయిలు ఉన్న నివాసాలకు రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు తాగునీటి కొళాయిలు తొలగించారు. బుధవారం రాజీవ్‌నగర్, సంతపేట, వీఐపీ రోడ్, రాజపానగల్ రోడ్, సుజాత నగర్ -2వ లైనులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రెవెన్యూ అధికారి భాస్కర్, ఆర్ఐ కళ్యాణితోపాటు, ఇతర ఆర్ఐలు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది ఈ డ్రైవ్‌లో పాల్గొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పన్నులు చెల్లించని వారు, అలాగే అధిక మొత్తంలో పెండింగ్ ఉన్న పన్నులు ఉన్నవారికి వెంటనే చెల్లించాలని ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో అధికారుల నీటి సరఫరా కొళాయిను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగర అభివృద్ధికి ప్రజలు చెల్లించే పన్నులే కీలకం అన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈనెల 31తో గడువు ముగుస్తుందని, అలాగే కొందరు మార్చిలో వడ్డీ మినహాయింపు ఉంటుందని అభిప్రాయంలో పన్నులు చెల్లించడం లేదని, అయితే ఎలాంటి ఏవీ లేవని స్పష్టం చేశారు. అదేవిధంగా కార్పొరేషన్ కార్యాలయంలో పన్నుల చెల్లింపునకు ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశామని, సెలవు రోజుల్లో కూడా కార్యాలయంలో పన్నులు కట్టించుకోవడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.


కొళాయిని తొలగిస్తున్న కార్పొరేషన్ సిబ్బంది

కుటుంబ కలహాలతో గృహిణి ఆత్మహత్య

ఒంగోలు క్రైం, మార్చి5(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం దారావారితోటలో బుధవారం ఉదయం కె.లక్ష్మీభవానీ(34) అనే వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. భార్యాభర్తల మధ్య ఉన్న గొడవల కారణంగా ఇంట్లో ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకొని ఆమె మృతి చెందారు. ఇద్దరు పిల్లలు, అత్త, భర్త ఇంటి బయట ఉండగా లక్ష్మీభవానీ కోపంగా ఇంటి లోపలకు వెళ్ళి ఉరి వేసుకున్నారు. ఈ విషయం గమనించిన కుటుంబసభ్యులు ఇరుగుపొరుగు వారి సహకారంతో ఆమెను రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతు లక్ష్మీభవానీ మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ నాగరాజు తెలిపారు.

హత్యకేసులో ఐదుగురికి యావజ్జీవ ఖైదు

- నిందితులు అంతా ఒకే కుటుంబం

ఒంగోలు క్రైం/పామూరు, మార్చి5(ఆంధ్రజ్యోతి): హత్య కేసులో ఐదుగురు నిందితులకు ఒంగోలు ఫర్‌క్లాస్ ఏడీజే కోర్టు జీవిత ఖైదు, జరిమానా విధించినట్లు ఎస్‌ఐ టి. కిశోర్‌బాబు తెలిపారు. పామూరుకు చెందిన షేక్ ఖాశింపీరా (63)అనే వ్యక్తి తన కుమారుడు షేక్ మహబూబ్‌బాషతో కలిసి టెంట్ హౌస్ పెట్టుకొని జీవిస్తున్నాడు. ఆయన తమ్ముడు జిలాని అదే గ్రామానికి చెందిన మజున్న నయాభా అలియాస్ సున్నా అనే వ్యక్తిని బేల్దారి పనుల నిమిత్తం నిర్మల్ జిల్లాకు తీసుకెళ్లాడు. అక్కడ కొన్ని రోజులు పనిచేసి తర్వాత మేస్త్రికి తెలియకుండా స్వగ్రామానికి వచ్చాడు. ఈ విషయంపై జిలాని నయాబాను ప్రశ్నించగా వారిమధ్య ఘర్షణ జరిగింది. దీనిపై ఖాశింపీరా నయాబాను మందలించాడు. దీన్ని మనసులో పెట్టుకొన్న నయాభా 2017 జనవరి 15న రాత్రి 8గంటల సమయంలో టెంట్‌హౌస్‌ను క్లోజ్‌చేసి ఇంటికి వెళుతున్న ఖాశింపీరా, ఆయన కుమారుడిపై నయాభా, రసూల్, బాబు, ఖాజా, మస్తాన్‌సాహెబ్‌లు కత్తితో, క్రికెట్‌బ్యాట్‌తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ దాడిలో ఖాశింపీరా మృతిచెందాడు. ఈఘటనపై పామూరు పోలీస్‌స్టేషన్‌లో అప్పటి ఎస్‌ఐ సాంబశివరావు కేసు నమోదు చేయగా సీఐ ఎం రాజేష్‌కుమార్ అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేశారు. కోర్టులో వారిపై అభియోగ పత్రం దాఖలు చేశారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. ప్రశాంతి కుమారి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. నిందితులపై సాక్షాధారాలతో నేరనిరూపణ చేయడంతో ఒంగోలు మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయాధికారి డి రాములు యావజ్జీవ కారాగార శిక్ష, ఒక్కొరికి రూ.7,500 లు జరిమానా విధిస్తూ బుధవారం తీర్పునిచ్చారు.

పృథులగిరి.. ప్రగతి వడివడి!


నిర్మాణంలో ఉన్న ముఖద్వారం


పృథులగిరిపై రూ.50 లక్షలతో నిర్మించిన సీసీరోడ్

మంత్రి స్వామి చొరవతో పలు అభివృద్ధి పనులు
దాతల సహకారంతో మరికొన్ని..
8 నుంచి బ్రహ్మోత్సవాలు

మర్రిపూడి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పృథులగిరిపై అటు ప్రభుత్వం, ఇటు దాతల సహకారంతో అభివృద్ధి పనులు వడివడిగా జరుగుతున్నాయి. ఈనెల 8వతేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో పనులు తుది దశకు చేరుకుంటున్నాయి. స్థానిక శాసనసభ్యుడైన రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ప్రత్యేక దృష్టి సారించడంతో ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమయ్యాయి. గతంలో నీటి కుంట నుంచి ఆర్యవైశ్య సత్రం వరకు రెండు వందల మీటర్లకుపైగా రహదారి రాళ్లారప్పలతో ఎగుడుదిగుడుగా ఉండేది. దీని అభివృద్ధికి మంత్రి స్వామి రూ.50లక్షల ఉపాధి నిధులు మంజూరు చేయించారు. వాటితో ఘాట్‌రోడ్డు దిగువ ప్రాంతం నుంచి గోశాలమీదుగా స్వామివారి సోపానాల వరకు 200 మీటర్ల మేర 35 అడుగుల వెడల్పుతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చకచకా జరిగిపోయాయి. ఆర్యవైశ్య సత్రం నుంచి నరసింహస్వామి పాదాలసట్టు మార్గం వరకు మరో రూ.30లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మంత్రి స్వామి ప్రతిపాదనలు సిద్ధం చేయించారు. కొండపైన 24గంటలూ విద్యుత్ సరఫరాకు త్రీఫేస్ పనులను ఆగమేఘాల మీద పూర్తి చేయించారు. అటవీ శాఖ అనుమతులు లభించక పెదనర్సింహులు వాగు నుంచి పృథులగిరి సోపానాల వరకు 1,200 మీటర్ల తారురోడ్డు పనులు ఏడాదిగా నిలిచిపోయాయి. మంత్రి స్వామి చొరవతో అటవీ అనుమతులు లభించాయి. ఈ రహదారి పనులు వారంలోపు పూర్తికానున్నాయి. పృథులగిరిపై మరికొన్ని అభివృద్ధి పనులు కూడా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సమయంలో లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి భక్తులు గంటల తరబడి ఎండలో నిరీక్షించాల్సి వచ్చేది. వారికి నీడ కల్పించేందుకు అక్షయ సేవా సమితి వ్యవస్థాపకులైన రాజంపల్లికి చెందిన కొండేటి బ్రదర్స్ సహకారంతో రూ.20లక్షల వ్యయంతో అన్నసత్రం సముదాయాల నుంచి దేవాలయం వరకు సోపానాలపై ముఖద్వార నిర్మాణంతోపాటు రేకుల షెడ్డు పనులు ప్రారంభించారు. ఇప్పటికే అక్షయ సేవా సమితి రూ.20లక్షలతో సిమెంటు మెట్ల నిర్మాణంతోపాటు మరో రూ.10లక్షలతో శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయించింది. ఆ శుద్ధి జల కేంద్రం నుంచి దేవాలయం వరకు మరో నాలుగు లక్షలతో పైపులైన్ ఏర్పాటు చేసి భక్తులకు తాగునీటిని అందించే పనులు జరుగుతున్నాయి. గతంలో తలనీలాలు సమర్పించుకునేందుకు భక్తులు ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు రూ.10లక్షల వ్యయంతో పొదిలికి చెందిన దాతల సహకారంతో కల్యాణకట్ట నిర్మాణం పూర్తయ్యింది. మొత్తంమీద కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పృథులగిరి అభివృద్ధి చెందుతుండటంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


సోపానమార్గంలో ఏర్పాటు చేస్తున్న రేకులషెడ్డు

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

ఒంగోలు విద్య, మార్చి 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉత్తమ పౌరులుగా ఎదగాలని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి తస్నీరు బాలాజీ సూచించారు. మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 108 స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గత నెలలో 40 మంది ఉపాధ్యాయులకు స్కౌట్స్ మాస్టర్ బేసిక్ శిక్షణ, 40 మంది మహిళా టీచర్లకు గైడ్స్ కెప్టెన్ బేసిక్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రారంభించే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వీవీ.నరసరాజు, స్కౌట్ మాస్టర్ జె.అంజయ్య, గైడ్ కెప్టెన్ పి.కౌసల్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలి

మద్దిపాడు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల హెచ్‌ఆర్ పాలసీ అమలు కోసం ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయాలని మండల జేఏసీ అధ్యక్షురాలు యు.కళ్యాణి కోరారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు బుధవారం మద్దిపాడులోని ఎమ్మార్సీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకురాలు శ్రీదేవి మాట్లాడుతూ పీఎఫ్ అమలు, ప్రభుత్వ ఉద్యోగాలలో వెయిటేజీ, కారుణ్య నియామకాలు మొదలైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఆర్‌ఎంటీలు కె.వినయ్‌కుమార్, టి.సుజనా రాణి, జి.రాణి, పి.వసంతలక్ష్మి, ఎస్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సౌకర్యాలకు ప్రాధాన్యత

మద్దిపాడు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): వసతి గృహాల్లోని విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని బీసీ వెల్ఫేర్ అధికారి అంజల పేర్కొన్నారు. బుధవారం మద్దిపాడు బీసీ వెల్ఫేర్ హాస్టల్‌ను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టల్ మరమ్మతుల కోసం రూ.20లక్షలు మంజూరైనట్లు తెలిపారు. వీటితో విద్యార్థులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. హాస్టల్‌లో ఇన్వర్టర్ ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెంచాలని వార్డెన్ రామును ఆదేశించారు. అనంతరం రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

రాష్ట్రాభివృద్ధికి మెరుగైన బడ్జెట్

● ఎమ్మెల్యే బీఎన్

సంతనూతలపాడు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ సమర్పించిన బడ్జెట్ రాష్ట్రాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాటాడారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3లక్షల22వేల359కోట్ల కేటాయించడం శుభపరిణామం అన్నారు. ఈ బడ్జెట్ పేద, మధ్యవర్గాల అనుకూలంగా ఉందని చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అంచెలఅంచెలుగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

శ్రీధర్‌బాబుకు ఘన సన్మానం


ఈడీ శ్రీధర్‌బాబును సత్కరిస్తున్న పొగాకు రైతులు, అధికారులు

మద్దిపాడు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు బదిలీపై వెళుతున్న నేపథ్యంలో బుధవారం వెల్లంపల్లి వేలంకేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి కోవి రామకృష్ణ మాట్లాడుతూ శ్రీధర్‌బాబు పొగాకు రైతులకు గిట్టుబాట ధర కల్పించటంలో విశేష కృషి చేశారన్నారు. రైతు సంఘం అధ్యక్షుడు అబ్బూరి శేషగిరిరావు మాట్లాడుతూ పొగాకు పరిశ్రమ రైతులు వ్యాపారులను సమన్వయం చేస్తూ శ్రీధర్‌బాబు చేసిన సేవలు అద్వితీయమన్నారు. కార్యక్రమంలో పీఎఎస్ఎస్ మేనేజర్ ఆర్ల రామాంజనేయులు, మండవ గోవిందరాజులు, బోయపాటి వెంకయ్యచౌదరి, గంగిరెడ్డి, పల్లకి సత్యనారాయణరెడ్డి, వితలాపురం సురేంద్రబాబు, పెంట్యాల హరిబాబు, రావి సాంబశివరావు, జైతులసి, బ్రహ్మారెడ్డి, వీరారెడ్డి, కాకర్ల విజయకుమార్, మండవ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల అందజేత


సీసీ కెమెరాలను అందిస్తున్న టీడీపీ నాయకులు

సంతనూతలపాడు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు బస్టాండ్ లో సీసీకెమెరాలను ఏర్పాటు చేసేందుకు మండల తెలుగు యువత అధ్యక్షుడు ముప్పరాజు శ్రీను, ప్రధానకార్యదర్శి జనార్దన్ ఆధ్వర్యంలో రూ.50వేల విలువచేసే సీసీ కెమెరాలను, వాటికి సంబంధించి ఎస్‌వీఆర్, వైర్లసెట్‌ను బుధవారం ఎస్ఐ అజయ్‌బాబుకు వారు బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ స్వచ్ఛందంగా సీసీకెమెరాలను అందజేయడంపై వారిని ప్రత్యేకంగా అభినందించారు. వాటిని బస్టాండ్‌లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సమాన హక్కుల కోసం ఉద్యమించాలి


ర్యాలీ నిర్వహిస్తున్న ఐద్వా సభ్యులు, మహిళలు

ఒంగోలు(రూరల్), మార్చి5(ఆంధ్రజ్యోతి): సమాన హక్కుల కోసం మహిళలు ఉద్యమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి కోరారు. ఒంగోలు నగరం చైతన్యనగర్ కాలనీలో మహిళా దినోత్సవంలో భాగంగా ఐద్వా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడతూ మహిళల చట్టాలు ఆచరణలో ఉండాలన్నారు. కార్యాలయాల్లో మహిళలపై వేధింపులు నివారించాలని కోరారు. కార్యక్రమంలో జి.ఆదిలక్ష్మి, కె.రాజేశ్వరి, ఎస్.అనిత, డి.తిరుపతమ్మ, పి.సామ్రాజ్యం, పి.పద్మ, పి.సంతానం, పి.నాగమ్మ, ఎ.అనితకుమారి, సీహెచ్.నరసమ్మ పాల్గొన్నారు.

ఘనంగా సత్య పుట్టినరోజు వేడుకలు

తొలిసారి ఒంగోలులో నిర్వహణ ● నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లి ● శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు


సత్య బర్త్‌డే వేడుకలో కేక్ కట్ చేస్తున్న కొండపి మండల నాయకులు


సత్యకు దండను వేస్తున్న జరుగుమల్లి మండల నాయకులు

కొండపి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య) జన్మదిన వేడుకలు బుధవారం ఒంగోలులో ఘనంగా జరిగాయి. కొండపి నియోజకవర్గం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి సత్యకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు గజ పూలమాలలతో సత్కరించారు. టీడీపీ జరుగుమల్లి మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఆ మండలంలోని గ్రామాల నాయకులు జీడిపప్పుతో ప్రత్యేకంగా మాలలు తయారు చేయించి సత్య మెడలో వేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గొర్రెపాటి రామయ్యచౌదరి, కొండపి మండల నాయకులు బత్తుల నారాయణస్వామి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, చాగంరెడ్డి నరసారెడ్డి, బూదవాటి సోమయ్య, గుండపనేని రామ్మూర్తి నాయుడు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొర్రపాటి వీరభోగవసంత రాయుడు, చిన వెంకన్నపాలెం మాజీ సర్పంచ్ పోటు శ్రీనివాసరావు, గుర్రప్పడియ మాజీ ఉప సర్పంచ్ మారెడ్డి సుబ్బారెడ్డి, తెలుగు యువత నాయకుడు మారెడ్డి అబ్బిరెడ్డి, తెలుగు రైతు మండల ప్రధాన కార్యదర్శి తుళ్లూరి బాలచెన్నయ్య, పోలిరెడ్డిపాలెం నాయకులు కొణతం రామయ్య, కొత్తా రవిబాబు, పార్టీ నేతివారిపాలెం గ్రామ అధ్యక్షుడు నువ్వుల శ్రీనివాసరావు, నాయకులు నేతి కోటేశ్వరరావు, దివి రోశయ్య, మన్నెం రాంబాబు, గుట్టపల్లి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి, పొన్నలూరు మండలాల నుంచి..

సత్య జన్మదిన వేడుకల్లో జరుగుమల్లి మండల నాయకులు ఉత్సాహంగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు పోటు శ్రీనివాసమురళి, కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, నాయకులు నరాల సోమయ్య, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, గాలి సందీప్, కొమ్మాలపాటి కృష్ణ, పాతూరి కోటేశ్వరరావు, రావి నాగేశ్వరరావు, జి.వెంకటేశ్వరరావు (జీవీ), నలదల రామారావు, చదలవాడ బ్రహ్మేంద్రం, కొరిమిల్ల వెంకటస్వామి, బండ్లమూడి నరసింహారావు, బత్తిన పూర్ణ, పోతినేని అనిల్, స్వర్ణ బ్రహ్మయ్య, కొమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారాయణ పాల్గొన్నారు. పొన్నలూరు మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు సత్యకు గజమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, నాయకులు కర్నా కోటిరెడ్డి, అనుమోలు సుధాకర్, గుమ్మళ్ల వెంకటరావు, పల్లపోతు ప్రసాద్, మన్నెం రమణయ్య, ముళ్లమూరి నితీష్‌చౌదరి, దాసరి కృష్ణారావు, తిమ్మపాలెం నాయకులు మోరబోయిన మాల్యాద్రి, రామనబోయిన తిరుపాలు, ముచ్చు మాల్యాద్రి, జీఎంఆర్ యాదవ్, ముచ్చు ఆదెయ్య, జి.మాలకొండారెడ్డి పాల్గొన్నారు. పొన్నలూరు బస్టాండ్ సెంటర్‌లో అన్నదానం నిర్వహించారు. టంగుటూరులోని పార్టీ కార్యాలయంలో సత్య జన్మదిన వేడుకలు జరిగాయి.


సత్యను సత్కరిస్తున్న పొన్నలూరు మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు, కొండపి ఏఎంసీ మాజీ చైర్మన్ రామయ్య చౌదరి తదితరులు

సింగరాయకొండలో..

సింగరాయకొండ: మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జన్మదినం సందర్భంగా స్థానిక కందుకూరు రోడ్డు సెంటర్‌లో భారీ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, నేతలు కృష్ణ, సుబ్బారావు, సందానీ, బ్రహ్మయ్య, అబ్దుల్ సుభాన్, సయ్యద్ యాసిన్, గుదే వెంకటేశ్వర్లు, సనావుల్లా, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి నుంచి..

మర్రిపూడి: మండలంలోని టీడీపీ నాయకులు ఒంగోలుకు వెళ్లి సత్యను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారిలో యర్రమోతు శ్రీనివాసులు, చేరెడ్డి నర్సారెడ్డి, రేగుల వీరనారాయణ, తుళ్లూరి నరసింహారావు, గొంటు హనుమారెడ్డి, మలసాని కోటేశ్వరరావు (కోటు), యర్రంరెడ్డి వెంకటరెడ్డి, గుళ్లాపల్లి మల్లికార్జున, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గురిజాల రాజేష్, ముల్లమూరి పురుషోత్తం, గురిజాల ఏసుపాదం, మందలపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండకు రూ.2వేల కోట్లు కేటాయించాలి

● ఏపీ రైతు సంఘం నాయకుల విజ్ఞప్తి

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వెలిగొండ ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేసేందుకు బడ్జెట్‌లో రూ2వేల కోట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం నాయకులు కోరారు. విజయవాలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ప్రకాశం జిల్లా కు వెలిగొండ ప్రాజెక్టు ఎంతో ముఖ్యమైనదని, జిల్లాలోని 33 మండలాలతో పాటు నెల్లూరు జిల్లాలో నాలుగు మండలాలు, కడప జిల్లాలో మూడు మండలాలకు సాగునీటితో పాటు తాగునీరు అందించే ప్రాజెక్టు అని తెలిపారు. అనేక సంవత్సరాల నుంచి ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగడం లేదని, అందువల్ల ఈ సారి బడ్జెట్‌లో నిధులు కేటాయించి పూర్తిలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. 11 ముంపు గ్రామాల ప్రజలకు ప్యాకేజీని విడుదల చేయడంతో పాటు ప్రజలకు పునరావాసం కల్పించాలన్నారు. ఈ ఏడాది నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరికి పునరావాస ప్యాకేజీ కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పమిడి వెంకట్రావు, జె.జయంతిబాబు, డీటీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మంత్రి రామానాయుడుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

విలువలు లేని వ్యక్తి జగన్

● జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్ ధ్వజం



మాట్లాడుతున్న రియాజ్, కంది రవిశంకర్

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 5(ఆంధ్రజ్యోతి) : వైసీపీ అధినేత, మాజీముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వ్యక్తిత్వం, విలువలు లేవని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ మండిపడ్డారు. స్థానిక రవిప్రియా మాల్‌లో బుధవారం రాత్రి జనసేన పార్టీ నాయకుడు కంది రవిశంకర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌పై జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. వైనాట్ 175 అనే నినాదంతో ఎన్నికల బరిలోకి దిగితే జగన్‌కు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. పదిశాతం కూడా రాని వైసీపీకి ప్రతిపక్ష హోదా కావాలని జగన్ అడుక్కోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కన్నతల్లి, చెల్లి, రక్తసంబంధీకులు జగన్‌ను ఛీ కొడుతున్నా సిగ్గు లేకుండా పోయిందన్నారు. త్వరలో జగన్‌ను కలవాలంటే తీహార్ జైలుకో, చంచల్‌గూడ జైలుకో వెళ్ళాలని ఆయన ఆరోపించారు. జగన్ బుద్ధి మారకుంటే రానున్న ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ముత్యాల కళ్యాణ్, రాంబాబు, రాజేష్, ఆలా నారాయణ యానిస్ తదితరులు పాల్గొన్నారు.

హుస్సేన్ మరణం సీపీఐకి తీరని లోటు

పొన్నలూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ సీనియర్ నాయకుడు హుస్సేన్ మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య అన్నారు. అనారోగ్యంతో మరణించిన హుస్సేన్ భౌతికకాయాన్ని అయన స్వగ్రామమైన తిమ్మాయపాలెంలో ఉంచగా సీపీఐ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. వారిలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు వై.రవీంద్రబాబు, కుర్రా వీరారెడ్డి, ఎస్టీయూ నాయకుడు ఆదినారాయణ, సయ్యద్ యాసిన్, సురేష్‌బాబు పాల్గొన్నారు.

సర్వేలను పారదర్శకంగా నిర్వహించాలి

● డీఏహెచ్‌వో బేబీరాణి

నాగులుప్పలపాడు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఇంటింటి సర్వేలను పారదర్శకంగా చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి, డీఏహెచ్‌వో బేబీరాణి సూచించారు. బుధవారం నాలుగులప్పలపాడులోని మండల పరిషత్ కార్యాలయంలో పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ మురళీకృష్ణ పాల్గొన్నారు. అనంతరం చదలవాడలో జరుగుతున్న గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని డీఏహెచ్‌వో బేబీరాణి పరిశీలించారు. టీకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పొన్నలూరు: సచివాలయ సిబ్బంది ప్రభుత్వం సూచించిన సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ డి.వరలక్ష్మి ఆదేశించారు. బుధవారం పొన్నలూరు మండల కార్యాలయంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో ఎంపీడీవో సుజాత, ఇరిగేషన్ ఏఈ రవికుమార్, ఈవోఆర్డీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొండపి : కొండపిలోని మండల పరిషత్ సమావేశం హాలులో ఎన్టీఆర్ హౌసింగ్ పీడీ శ్రీనివాసప్రసాద్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. సర్వేలను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో రామాంజనేయులు పాల్గొన్నారు.

ఫైజీ అరెస్టు అప్రజాస్వామికం

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) జాతీయ అధ్యక్షుడు ఎంకే.ఫైజీని మనీ ల్యాండరింగ్ పేరుతో ఈడీ అధికారులు అరెస్టు చేయడం దుర్మార్గంగా ఉందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ ఆరోపించారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడిని అరెస్టు చేస్తే తమ క్యాడర్ భయపడదన్నారు. అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలానాఅసద్, నియోజకవర్గ ప్రధానకార్యదర్శి పఠాన్ ఖాజావలి, చాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పేస్‌లో ముగిసిన శిక్షణ


అవగాహన కల్పిస్తున్న ఐశ్వర్

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు డేటా అనలైజేషన్ విత్ ల్యాబ్స్ అనే అంశంపై శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. తిరుపతిలోని యంగ్ మైండ్స్ టెక్నాలజీస్‌లో సైంటిస్టుగా పనిచేస్తున్న ఐశ్వర్ విద్యార్థులకు ప్రస్తుతం సోషల్ మీడియా సాఫ్ట్‌వేర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కామర్స్ అప్లికేషన్స్ పనితీరును కూడా వివరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, మద్దిశెట్టి కళ్యాణ్, ప్రిన్సిపాల్ జీవీకే.మూర్తి, సీవీ.సుబ్బారావు, రూప అక్షేష్, ఎన్.గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అమ్మనబ్రోలులో హోమియో వైద్యసేవలు

నాగులుప్పలపాడు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): అమ్మనబ్రోలు ప్రభుత్వ హోమియో వైద్యశాలలో ప్రతి శనివారం ఓపీ వైద్యసేవలు అందించేందుకు బాపట్ల జిల్లా స్వర్ణ గ్రామంలోని హోమియో వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్ ప్రదీప్‌కుమార్‌ను నియమిస్తూ ఆయుష్‌శాఖ ఒంగోలు ప్రాంతీయ ఉప సంచాలకులు జి.పద్మజాతి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రదీప్‌కుమార్ గతంలో గుడివాడ ప్రభుత్వ హోమియో కళాశాలలో అసోసియేటెడ్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఆయన నియామకంతో పేద ప్రజలకు హోమియో వైద్యం సేవలు అందనున్నాయి.

దివ్యాంగునికి ఆర్థికసాయం


చెక్కును అందిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు కల్చరల్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఓ దివ్యాంగునికి సూర్యశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మండవ మురళీకృష్ణ ప్రోత్సాహంతో బుధవారం రూ.1,15,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లా మద్దాల శ్రీనివాస్‌కు చిన్నతనంలో పోలియో వచ్చి దివ్యాంగునిగా మారారు. ఇటీవలే తన తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలాడు. దీంతో తన జీవనాధారం కోసం సెంట్రింగ్ యూనిట్ సహాయం కోసం ట్రస్ట్‌ను అభ్యర్థించారు. దీంతో ప్రవాస భారతీయురాలు మండవ గీతమాధురి, మిత్రుల సహకారంతో సెంట్రింగ్ యూనిట్ కొనుగోలు కోసం అవసమైన నగదు చెక్కును బుధవారం స్థానిక ట్రస్ట్ కార్యాలయంలో చైర్మన్ షహనాజ్, సెక్రటరీ సర్దార్‌బాషాలు శ్రీనివాస్‌కు అందజేశారు.

ఈకేవైసీ వెంటనే పూర్తి చేయాలి

సంతనూతలపాడు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): రబీ సీజన్‌లో పంట సాగు చేసి ఉండి ఇంకా ఈ-పంట నమోదు, ఈకేవైసీ పూర్తిచేయని రైతుల వివరాలను వెంటనే అప్‌లోడ్ చేయాలని ఈవో పావని తెలిపారు. బుధవారం మండలంలో పి.గుడిపాడు, సంతనూతలపాడు గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పి.గుడిపాడులో రైతులతో ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుతం సాగుచేసిన పంటలకు సంబంధించి తెగుళ్లు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న హేమలత

సంతనూతలపాడు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): పేర్నమిట్ట జడ్పీ హైస్కూల్‌ను బుధవారం గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కె.హేమలత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులకు రుచికరంగా భోజనం వండి వడ్డించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పార్వతిశాంతి, కెరీర్ కౌన్సిలర్ అనిల్ పాల్గొన్నారు.

నేడు శ్రీరామ్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం

ఒంగోలు కార్పొరేషన్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులోని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గుంటూరు రోడ్‌లోని టీడీపీ కార్యాలయం వెనుక శ్రీరామ్ హాస్పిటల్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు జరిగే వైద్యశిబిరంలో పలు వ్యాధులకు ఉచిత ఓపీతో వైద్యసేవలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

అవీ..ఇవీ

విద్యతో దివ్యాంగులకు మెరుగైన జీవనం



దివ్యాంగులకు ఫిజియోథెరపీని పరిశీలిస్తున్న ఎంఈవో

కంభం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ మెరుగైన జీవనాన్ని అందిస్తుందని, ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఉపయుక్తంగా ఉంటుందని ఎంఈవో-2 టి.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక బోర్డు స్కూలులోని భవిత కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను, రికార్డులను, బోధనోపకరణాలను, విద్యార్థుల హాజరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీని పరిశీలించారు. అనంతరం డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం రుచి చూసి ప్రశంసించారు. కార్యక్రమంలో సీఆర్‌పీ మురళీమోహన్, హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయురాలు కుర్షీద్‌తమీమ్, ఫిజియోథెరపిస్టు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ



విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేస్తున్న దాతలు

గిద్దలూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): రాచర్ల మండలం యడవల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు పూర్వ విద్యార్థి వాసవిక్లబ్ జిల్లా సమన్వయకర్త శేగు పద్మావతి పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ మాజీ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాగులూరి శ్రీకాంత్, వాసవి వనితాక్లబ్ అధ్యక్షురాలు గర్రె సాహితి, పాఠశాల హెచ్ఎం షేక్ గౌస్‌బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీల్‌చైర్ అందజేత

గిద్దలూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): గిద్దలూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి విశ్రాంత ఉపాధ్యాయుడు వి.వెంకట రామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మురళీమోహన్‌రెడ్డి రోగుల సౌకర్యార్థం వీల్‌చైర్‌ను అందజేశారు. ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ కడప రమణరెడ్డికి వీల్‌చైర్‌ను అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల, ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు జి.రవీంద్రనాథరెడ్డి పాల్గొన్నారు.



వీల్‌చైర్‌ను అందజేస్తున్న మురళీమోహన్‌రెడ్డి

చలో పార్లమెంటును జయప్రదం చేయాలి

గిద్దలూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): రవాణారంగ పరిరక్షణకు చలో పార్లమెంటు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆల్‌ఇండియా ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషనన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు కార్మికులను కోరారు. ఈ సందర్భంగా గిద్దలూరులో కార్మిక సంఘాల ప్రతినిధులతో కలిసి చలో పార్లమెంటు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ రవాణా రంగ పరిరక్షణ కోసం కార్మిక సంక్షేమ చట్టాలను అమలు చేయాలని కోరారు. బీమా ప్రీమియాన్ని, టోల్ చార్జీలు తగ్గించాలని కోరారు. ప్రమాదబీమా, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న తలపెట్టిన చలో పార్లమెంటు ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆటోవర్కర్స్ యూనియన్ ప్రతినిధులు షేక్ రఫి, రసూల్, నాగయ్య, సిద్దయ్య, సిఐటియు నాయకులు థామస్, ఆవులయ్య, తదితరులు పాల్గొన్నారు.

400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



బెల్లంఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

పెద్దదోర్నాల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : నాటుసారా నిర్మూలనకు ప్రారంభించిన నవోదయం-2లో భాగంగా మండలంలోని పనుకుమడుగు గిరిజన గ్రామంలో ఎక్సైజ్, పోలీసు, అటవీశాఖ సిబ్బంది సంయుక్తంగా బుధవారం విస్తృత దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో లోతట్టు అటవీ ప్రాంతంలో సారా తయారీకి సిద్ధంగా ఉన్న 400 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. అనంతరం గ్రామంలో గిరిజనులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాటుసారా తయారు చేసినా, అమ్మినా, నిల్వ ఉంచిన పట్టుబడితే ఎనిమిదేళ్ల జైలుశిక్షతో పాటు రూ.5లక్షల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. నాటుసారా తయారీ చేస్తున్న సమాచారం తెలిస్తే 9440902505 నంబరుకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి, ఈఎస్‌టీఎఫ్, సీఐ, పోలీసు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లం విక్రయిస్తే కఠిన చర్యలు

మార్కాపురం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): నాటుసారా తయారీదారులకు బెల్లం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మార్కాపురం ఎక్సైజ్ సీఐ ఎం.వెంకటరెడ్డి హెచ్చరించారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం మార్కాపురంలోని బెల్లం హోల్‌సేల్ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ. నాటుసారా రాష్ట్రంలో ఎక్కడా భవిష్యత్తులో కనిపించకుండా ఉండేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. బెల్లం అమ్మే హోల్‌సేల్ వ్యాపారులు ప్రతి 15 రోజులకు ఒకసారి తప్పక ఎక్సైజ్ అధికారులకు క్రయవిక్రయాలకు సంబంధించిన వివరాలను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై గోపీకృష్ణ, హోల్‌సేల్ బెల్లం వ్యాపారులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు రామ్మోహన్‌రావు

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేసిన రామ్మోహన్‌రావు ఆదర్శనీయుడని ఎన్ఎంయూ నాయకులు అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో వద్ద నేషనల్ మజ్దూర్ యూని యన్(ఎన్ఎంయూ) వ్యవస్థాపకులు పి.రామ్మోహన్‌రావు 20వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బుధవారం నివాళులర్పించారు కార్యక్రమంలో ఎన్ఎంయూ నాయకులు వీఎస్.రెడ్డి, టీఎన్‌కే రావు, కాశయ్య, శ్రీనివాసులు, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

రైతులు అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలి

- పొగాకుబోర్డు ఈడీ శ్రీధర్‌బాబు
- నాణ్యమైన పొగాకును తీసుకొస్తే వేలంలో అధిక ధరలు



పొదిలిలో నూతన వేలం కేంద్రం పరిసరాలను పరిశీలిస్తున్న ఈడీ

పొదిలి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యం అని పొగాకు బోర్డు గుంటూరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక పొగాకు వేలంకేంద్రం ఆవరణలో వేలం నిర్వహణాధికారి గిరి రాజ్ కుమార్ అధ్యక్షతన రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్నదాతలు ఏడాది పొడవున ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పంటలు సాగుచేస్తారన్నారు. అందుకు ప్రతి ఫలంగా మంచి ధరలు ఉంటే రైతు కష్టాన్ని కూడా మర్చిపోతారన్నారు. అలా మంచిధరలు ఉండాలంటే పొగాకులో నాణ్యతప్రమాణాలు పాటించాలని రైతుల కు సూచించారు. మొక్కనాటిన దగ్గర నుంచి బేళ్ల ఏర్పాటు చేసేంత వరకు ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నా రు. రైతులు నాణ్యతలో ఎలాంటి వ్యత్యాసం లేకుండా మండెలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా గ్రేడింగ్, బేళ్ల ఏర్పాటు చేయడంలో తగు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేలానికి సంబంధించిన ఏర్పాట్లు రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా చూసుకోవాలన్నారు. ఈ ఏడాది కొనుగోళ్ల ప్రారంభం అవుతున్న సందర్భంగా బోర్డ్‌ను పరిశీలించి ఏర్పాట్లను పరిశీలించారు. మార్చి 10వతేదీ నుండి వేలం ప్రారంభం అవుతుందన్నారు. వేలంకేంద్రం ఆవరణలో వసతులను పరిశీలించి వేలానికి వచ్చే రైతులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని చెప్పారు. ఈ ఏడాది మంచిధరలు ఉండాలని ఆకాంక్షించారు.

పొగాకు రైతులకోసం పనిచేసిన శ్రీధర్‌బాబు

ఏడు సంవత్సరాలుగా పొగాకు రైతులకు అండదండగా ఉంటూ రైతులకోసం పనిచేసిన వ్యక్తి ఈడి అద్దంకి శ్రీధర్‌బాబు అని రైతు సంఘ నాయకులు దండే వీరనారాయణ అన్నారు. ఫెనాల్టీలు లేకుండా అమ్మకాలు చేసుకునే వెసులుబాటు కల్పించడం, రెండు సంవత్సరాలు ఫెనాల్టీలు ఎత్తివేయడం, అమ్మకం జరిగిన తరువాత గతంలో లాగా 14 రోజులకు కాకుండా 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమయ్యే విధంగా, మంచి మార్కెట్ ధరలు వచ్చేందుకు విదేశాల్లో స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం వంటి రైతులకు అనుకూలమైన ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చేశారన్నారు. ఏడు సంవత్సరాల తరువాత బదిలీపై వెళుతున్న ఈడీని బోర్డ్ పరిధిలోని రైతులు, రైతు సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దక్షిణప్రాంత తేలికనేలల ప్రాతీయ అధికారి ఎం.లక్ష్మణరావు, గుంటూరు ప్రధాన కార్యాలయం ప్రొడక్షన్ మేనేజర్ కేవీ రామాంజనేయులు, రైతుల సంఘ నాయకులు ఆవులూరి కోటేశ్వరరావు, రేగుల వీరనారాయణ, సిద్దవరం బ్రహ్మయ్య, చంద్రశేఖర్, రామయ్య తదితర గ్రామాల రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

పనిభారం తగ్గించండి

కలెక్టర్‌కు ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు

మార్కాపురం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): గ్రామాభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తున్న తమకు అదనంగా మండల లెవెల్ హౌసింగ్ గోడౌన్‌లకు గ్రామస్థాయి ఉద్యోగులైన ఇంజనీరింగ్ సహాయకులను ఇన్‌చార్జ్‌గా అదనపు బాధ్యతలు అప్పజెప్పవద్దని బుధవారం కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినతిపత్రం అందజేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాలను సమాయత్తం చేసేందుకు హాజరైన ఆమెకు డివిజన్‌లోని ఇంజనీరింగ్ సహాయకులు వినతిపత్రం ఇచ్చి సమస్యలను తెలియజేశారు. గ్రామ సచివాలయాల్లో పనిచేస్తూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలైన పల్లెపండుగ, జల్‌జీవన్ మిషన్, హౌసింగ్ కార్యక్రమాలతో పని ఒత్తిడిలో ఉన్నట్లు తెలిపారు. ఇటువంటి సమయంలో అదనపు పనిభారం మోపవద్దని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పీవీ శివసూర్యతేజ, కోశాధికారి డి.రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, తిలకిస్తున్న భక్తులు, గ్రామోత్సవంలో జగదాంబ సమేత మార్కండేశ్వరుడు

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 5 ఆంధ్రజ్యోతి: మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో వెలసిన ఆమలక లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల కళ్యాణం భక్తజన రంజకంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. కమిటీ సభ్యులు డా. డీవీ.కృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, మల్లారెడ్డి, ఎస్.యోగిరెడ్డి, వెంకటరెడ్డి, మహిళా కమిటీ, వికాస తరంగిణి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

శివపార్వతులకు వైభవంగా నగరోత్సవం

మార్కాపురం వన్‌టౌన్ : మార్కాపురంలోని జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివపార్వతులకు నగరోత్సవం నిర్వహించారు. ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది కార్యక్రమాలు పర్యవేక్షించారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు



ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న డీటీ, సిబ్బంది

ఎర్రగొండపాలెం రూరల్ మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ అధికారులపై దురుసుగా ప్రవర్తించి వారి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన బుధవారం చోటుచేసుకొంది. ఈ ఘటనకు సంబంధించి ఎర్రగొండపాలెం తహసీల్దారు కార్యాలయంలో డీటీగా విధులు నిర్వహిస్తున్న నలగాటి మల్లికార్జున నాయుడు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం తహసీల్దారు, డీటీ, రెవెన్యూ సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఆ సమయంలో ఆర్‌టీఐ ప్రచార వేదిక సంఘం అధ్యక్షుడిగా పేర్కొంటూ నారాయణ చార్యులు అనే వ్యక్తి కార్యలయంలోకి వచ్చి పలు రికార్డులు కావాలని అడిగినట్లు తెలిపారు. ఆయన అడిగిన రికార్డుల కోసం కొంత సమయం కావాలని సమావేశం జరుగుతుందని తెలిపామన్నారు. అయితే తర్వాత రమ్మని తెలిపినట్లు వివరించారు. అయితే కొద్దిసేపు ఆగి అనంతరం కార్యాలయంలోకి వచ్చి తనపై రెవెన్యూ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించారని ఆయన తెలిపారు. ఘటనపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో నారాయణచార్యులపై ఫిర్యాదు చేసినట్లు వివరించారు.. అనంతరం వీఆర్వోలు, సర్వేయర్లు, వీఆర్ఏలు నారాయణచార్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ విషయంపై ఎస్సై పి.చౌడయ్యను వివరణ కోరగా ఫిర్యాదు చేశారని కేసు నమోదు చేసి విచారిస్తామన్నారు.

బాల్యం ప్రారంభ దశలో జాగ్రత్తలు అవసరం

కంభం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): బాల్యం ప్రారంభదశలో పలు జాగ్రత్త లు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగచెంచులక్ష్మి తెలిపారు. మండలంలోని యర్రబాలెం అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం సమూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించి సందడి చేశారు. శిశువుల ఎత్తు, బరువులను తూచి ఆహార, ఆరోగ్య సూత్రాలను వివరించారు. బాలికా సంరక్షణ, బాల్యవివాహాల నిర్మూలనపై సంతకాల సేకరణ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇంగ్లీషు పరీక్షకు 630 మంది హాజరు

గిద్దలూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వివేకానంద, జీవనజ్యోతి, సాహితి జూనియర్ కళాశాలల్లోని మూడు పరీక్ష కేంద్రాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీషు పరీక్ష నిర్వహించారు. 680 మందికి 50 మంది గైరు హాజరు కాగా 630 మంది పరీక్షలకు హాజరైనట్లు పరీక్ష కేంద్రాల పర్యవేక్షక అధికారులు శిరీషకుమారి, ఎస్.కృష్ణయ్య, వి.పూర్వచంద్రుడు తెలిపారు

దివ్యాంగునికి ఆర్థికసాయం

సెంట్రింగ్ యూనిట్ ఏర్పాటుకు తోడ్పాటు

ఒంగోలు కల్చరల్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఓ దివ్యాంగునికి సూర్యశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మండవ మురళీకృష్ణ ప్రోత్సాహంతో బుధవారం రూ. 1,15,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పశ్చిమ గోదా వరి జిల్లా మద్దాల శ్రీనివాస్‌కు చిన్నతనంలో పోలియో వచ్చి దివ్యాంగునిగా మారారు. ఇటీవలే తన తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలాడు. దీంతో తన జీవనాధారం కోసం సెంట్రింగ్ యూనిట్ సహాయం కోసం ట్రస్టును అభ్యర్థించారు. దీంతో ప్రవాస భారతీయురాలు మండవ గీతమాధురి, మిత్రుల సహకారంతో సెంట్రింగ్ మిషన్ కొనుగోలు కోసం అవసమైన నగదు చెక్కును బుధవారం స్థానిక ట్రస్ట్ కార్యాలయంలో చైర్మన్ షహనాజ్, సెక్రటరీ సర్దార్‌బాషాలు శ్రీనివాస్‌కు అందజేశారు. ట్రస్టుద్వారా సాయం అందించడంపై పలువురు అభినందించారు.

మాజీ సర్పంచ్‌కు గాయాలు

గిద్దలూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): రాచర్ల మండలం జేపీ.చెరువు మాజీ సర్పంచ్, నెమలిగుండ్ల రంగనాయకస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ కన్నెసాని ఓబులేసు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. జేపీ.చెరువు సమీపంలోని లక్ష్మీదేవి అమ్మవారి గుడి సమీపంలో మోటార్ సైకిల్‌పై ఓబులేసు వెళుతుండగా ఎదురుగా వస్తున్న మరో మోటార్ సైకిల్ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఓబులేసుకు తీవ్ర గాయాలయ్యాయి. పొలాల్లో పనిచేస్తున్న కూలీలు గమనించి గాయపడ్డ ఓబులేసును ఆసుపత్రి తరలించారు.

తురిమెళ్ల పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ

కంభం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): కంభం మండలం తురిమెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రహరీగోడ పడిపోవడంతో రాత్రివేళ సర్పాలు, జంతువులు వస్తున్నాయని, దీనితో రోగులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్నారు. వైద్యశాల భవనం శిథిలావస్థలో ఉందని గమనించిన ఆయన నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎన్‌సీడీ కార్యక్రమంపై రివ్యూమీటింగ్ ఏర్పాటు చేసి సూచనలు అందజేశారు. కార్యక్రమంలో తురిమెళ్ల ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి అత్తర్‌రసూల్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్, రాజ్యలక్ష్మి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మమ్మకు ఘన నివాళి



లక్ష్మమ్మ మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎంపీపీ దప్పిలి లక్ష్మమ్మ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతిచెందగా బుధవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీగా ఉన్న సమయంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మండలాభివృద్ధికి తోడ్పడ్డారని ఆయన అన్నారు. బుధవారం సాయంత్రం లక్ష్మమ్మ అంత్యక్రియలు కుటుంబసభ్యులు నిర్వహించారు. నివాళులు అర్పించిన వారిలో టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, అంబవరపు శ్రీనివాసరెడ్డి, కమతం శ్రీనివాసులు, నంది శ్రీను, తదితరులు ఉన్నారు.

పోలీసుస్టేషన్‌కు సీసీకెమెరాల అందజేత

పొదిలి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో తరచూ చోటు చేసుకుంటున్న దొంగతనాలను అరికట్టేందుకు 200ల సీసీ కెమేరాల ఏర్పాటు చేసేందుకు పోలీసులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. దొంగతనాలు కట్టడి చేయాలని, జిల్లా ఎస్పీ దామోదర్ నిర్ణయం మేరకు అన్ని ప్రాంతాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటుకు ఎస్ఐ వేమన కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం గోల్డ్ అసోసియేషన్ తరఫున 14 కెమేరాలను 60వేల రూపాయలతో, పెర్టిలైజర్స్ అసోసియేషన్ నుంచి 8 కెమెరాలను రూ.35వేలతో బుధవారం ఎస్ఐకి అందజేశారు. పలువురు దాతలు స్తోమతకొద్ది సీసీ కెమేరాలను అందజేయడం సంతోషకరమన్నారు. ఎలాంటి అసాంఘిక ఘటనలు జరగకుండా సీసీ కెమేరాలను అందజేసిన దాతలను ఎస్ఐ వేమన అభినందించారు.



సీసీ కెమేరాలను ఎస్ఐ వేమనకు అందజేస్తున్న గోల్డ్ అసోసియేషన్ నాయకులు

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

ఒంగోలు విద్య, మార్చి 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో మె లిగి ఉత్తమ పౌరులుగా ఎదగాలని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కా ర్యదర్శి తన్నీరు బాలాజీ సూచించారు. మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 108 స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గత నెలలో 40 మంది ఉపాధ్యాయులకు స్కౌట్స్ మాస్టర్ బేసిక్ శిక్షణ, 40 మంది మహిళా టీచర్లకు గైడ్స్ కెప్టెన్ బేసిక్ శిక్షణ ఇచ్చినట్లు తెలి పారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రా రంభించే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు వీవీ.నరసరాజు, స్కౌట్ మాస్టర్ జె.అంజయ్య, గైడ్ కెప్టెన్ పి.కౌసల్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు భూఆధార్ తప్పనిసరి



త్రిపురాంతకంలో 'పొలంపిలుస్తోంది' కార్యక్రమంలో పాల్గొన్న ఏవో నీరజ

త్రిపురాంతకం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : రైతులందరూ భూఆధార్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఏవో కె.నీరజ తెలిపారు. మండలంలోని జి.ఉమ్మడివరం, పాతఅన్నసముద్రం గ్రామాలలో మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలను అధికారులు సందర్శించారు. అనంతరం రైతుసేవా కేంద్రాల వద్ద గ్రామ సభలను ఏర్పాటు చేసి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పంటలో ఆశించే తెగుళ్లను వివరించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ప్రతి రైతూ తను సాగు చేసిన పంటలకు నమోదు చేయించుకోవాలని, త్వరలో యంత్రపరికరాలు అందజేస్తామన్నారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్‌నాయక్, పవన్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

గిద్దలూరుటౌన్ : రసాయన ఎరువులను విచ్చలవిడిగా వినియోగించడం ద్వారా భూసారం దెబ్బతింటుందని, వాటి వినియోగాన్ని నియంత్రించాలని ఏవో విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొంగళవీడు, తిమ్మాపురం గ్రామాలలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఆరోగ్య పరిరక్షణకు రైతులు రసాయన ఎరువులతోపాటు సేంద్రీయ ఎరువులు, వానపాముల ఎరువులను, పశువుల ఎరువులను సమగ్ర పోషక యాజమాన్యాన్ని చేపడితే అధిక దిగుబడులు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాసరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు కల్యాణి, భవాని, రైతులు పాల్గొన్నారు.

బేస్తవారపేట : భూములు కలిగిన ప్రతి రైతు తప్పని సరిగ్గా పార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏవో జె.మేర్సీ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎంపీచెరువు, ఖాజీపురం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొని రైతులకు పలు సూచనలు ఇచ్చారు. రైతులు వారికి సంబంధించిన రైతు సేవ కేంద్రం సిబ్బంది ద్వారా పార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొని విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలన్నారు. దీని ద్వారానే ప్రభుత్వ పథకాల లబ్ధి అందుతుందన్నారు. ఉద్యానవన శాఖాధికారి డి.శ్వేత మాట్లాడుతూ యాంత్రీకరణ పథకం కింద స్ప్రేయర్లు 50 శాతం రాయితీపై అందజేస్తామన్నారు. పండ్ల మొక్కలు సాగు చేసే రైతులకు రాయితీలు ఇస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

పెద్దదోర్నాల : మండలంలోని తిమ్మాపురం, ఐనముక్కల గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో జవహర లాల్‌నాయక్ గ్రామాలలో సాగు చేసిన పొగాకు, మిరప పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన నూతనంగా ప్రవేశపెట్టిన రైతు విశిష్ట సంఖ్య నమోదుపై అవగాహన కల్పించారు. ప్రతి రైతు సమీప రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఆధార్‌కార్డు, అనుసంధానించిన ఫోన్ నెంబర్, పొలం పట్టాదార పాసుపుస్తకం జిరాక్స్ ఇచ్చి విశిష్ట సంఖ్యను పొందాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో చైతన్యకుమార్ వీహెచ్‌ఏ శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ


ప్రతిష్ఠకు ముస్తాబైన వేంకటేశ్వరస్వామి ఆలయం

నేటి నుంచి నూతన ఆలయ ప్రతిష్ఠ వేడుకలు

సీఎస్‌పురం(పామూరు) మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రతిష్ఠ వేడుకలు గురువారం నుంచి 9 తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు, మాజీ జాయింట్ కలెక్టర్ పిడుగు బాబురావు తెలిపారు. ఆలయ ప్రతిష్ఠ వేడుకల్లో భాగంగా గురువారం గరుడ, విమాన కలశ, జీవధ్వజ, రాజగోపుర, ప్రతిష్ఠ కార్యక్రమాలను రుత్వీకులు నారాయణం వెంకట రమణ దీక్షితులు ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో హనుమంతరావు

నాణ్యతగల పరికరాల పంపిణీ

తాళ్లూరు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఆదరణపథకం-3లో కులవృత్తుల వారికి నాణ్యతగల పరికరాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీడీవో దారా హనుమంతరావు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశం హాలులో కులవృత్తులు, సంఘనాయకులతో బుధవారం సమావేశం జరిగింది. ఆదరణ పనిముట్లలో నాణ్యతలేనందున పరికరాలు నిరుపయోగంగా ఉన్నాయని లబ్ధిదారులు ఆరోపణలు చేయటం వల్ల ఈ పర్యాయం అలాంటి తప్పిదాలు జరుగకుండా నాణ్యతగల పరికరాలు లబ్ధిదారులే తెచ్చుకునేందుకు వెసులు బాటుకల్పించిందన్నారు. ఆదరణ పనిముట్లు వాటినాణ్యత,, దరలు కంపెనీల ఏజన్సీల వివరాలు స్వయంగా అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో కార్యాలయ ఏవో ఎస్‌సత్యం, పంచాయతీ కార్యదరులు, కుల వృత్తుల వారు, సంఘనాయకులు పాల్గొన్నారు.


పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఎంఈవో, ఎంపీడీవోలు

పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయుల భాగస్వామ్యం

● ఎంఈవో నారాయణరెడ్డి

కనిగిరి, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయులు భాగస్వామ్యం అభినందనీయమని ఎంఈవో ఉడుముల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కోడిగుడ్లపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఉపాధ్యాయులు గ్రామస్థుల సహకారంలో అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో బుధవారం ఆ పాఠశాలలో మొక్కలు నాటారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి 52వ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు రంగా, తిరుపతిరెడ్డి, హెచ్‌ఎం ప్రసన్నలు 52 మొక్కలను నాటినట్లు తెలిపారు. పాఠశాలలకు మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి సహకారాన్ని అందించి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు, పంచాయతీ సెక్రటరీ సుబ్బారెడ్డి, గ్రామస్థులు బాబు, వెంకటయ్య, గ్రామకమిటీ అధ్యక్షుడు వడ్డెంపూడి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.


ఉపాధిహామీ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రభాకరశర్మ

ఉపాధి పనులను వేగవంతం చేయాలి

పీసీపల్లి,మార్చి5(ఆంధ్రజ్యోతి):మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో ప్రభాకరశర్మ అన్నారు.స్థానిక మండ పరిషత్ కార్యాలయంలో బుధవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న టీఏలు, ఎఫ్‌ఏలతో ఆయన మాట్లాడుతూ డిమాండ్ ఇచ్చిన ప్రతిఒక్కరికీ ఉపాధి పని కల్పించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఇంకుడుగుంతలు, పొలాల్లో ఫారంపాండ్స్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు రోజూ క్షేత్రస్థాయికి వెళ్లి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించాలన్నారు. పనులు చేసిన కూలీలకు త్వరితగతిన వేతనాలు అందించాలన్నారు. ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పురుషులకు దీటుగా రాణిస్తున్న మహిళలు

పీసీపల్లి,మార్చి5(ఆంధ్రజ్యోతి):పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పీసీపల్లి ఎస్సై జి.కోటయ్య అన్నారు.ఈనెల 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినులకు బుధవారం మహిళల భద్రత-లింగసమానత్వంపై వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి పోలీసుశాఖ తరఫున బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జగనన్న చిల్లచెట్లు

అడవిని తలపిస్తున్న కాలనీలు

నిరుపయోగంగా స్థలాలు

రూ. కోట్ల నిధులు వృథా

ముండ్లమూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో గత వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో స్థలాలను ఎంపిక చేసి చదును చేసేందుకు రెండు కోట్ల మేర నిధులు వెచ్చించింది. అయితే నేడు ఆ స్థలాలు చిల్లచెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నాయి. మండలంలో 21 పంచాయతీలకు గాను రూ. 5,49,24,000 నిధులు మంజూరు చేసింది. దానిలో రూ. 2,53,30,000 నిధులను ఖర్చు పెట్టింది. మొత్తం 31 చోట్ల జగనన్న స్థలాలు కేటాయించారు. అందులో కేవలం ఒకటి రెండు చోట్ల తప్ప మిగతా గ్రామాల్లో ఎక్కడా కూడా ఆ స్థలాల్లో ఇళ్ల నిర్మించుకున్న దాఖలాలు లేవు. గ్రామాలకు సుదూర ప్రాంతంలో అనువుగాని చోట మంజూరు చేయటం, ఒక్కొక్కరికి సెంటున్నర నుంచి రెండు సెంట్లు వరకు కేటాయించారు. ప్లాట్లు తీసుకున్న లబ్ధిదారులు గ్రామాలకు సుదూరంలో ఉండటంతో ఎవరూ కూడా ముందుకు రాలేదు. దీంతో ప్రస్తుతం జగనన్న కాలనీలు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి చదును చేసి వదిలి వేయటంతో నేడు చిల్ల చెట్లు పెరిగి అడవులను తలపిస్తున్నాయి. ముండ్లమూరులో


చిన ఉల్లగల్లు వద్ద అడవిని తలపిస్తున్న జగనన్న కాలనీ స్థలాలు


ఊరికి దూరంగా ఉండటంతో ఖాళీగా జగనన్న కాలనీల స్థలాలు

గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలో సింగనపాలెం వెళ్లే దారిలో స్థలాలు ఇచ్చారు. అవి నేడు చిల్ల చెట్లతో దర్శనమిస్తున్నాయి. పెద ఉల్లగల్లు పంచాయతీ పరిధిలో చింతలపూడి వెళ్లే దారిలో ఇళ్ల స్థలాలు కేటాయించారు. అవి కూడా అడవిని తలపిస్తున్నాయి. ఇవి కాక మండలంలోని పులిపాడు, పసుపుగల్లు, ఉమా మహేశ్వర అగ్రహారం, ఈదర, పోలవరం, మారెళ్ళ, జమ్మల మడక, నాయుడుపాలెం, కంభంపాడు, సింగనపాలెంగ్రామాల్లో జగనన్న కాలనీలను చదును చేసేందుకు కోట్ల రూపాయల నిధులు వెచ్చించారు. వైసీపీ ప్రభుత్వం నిర్వాకం వల్ల ఆనిధులన్నీ పిచ్చి చెట్ల పాలయ్యాయి.

ఇద్దరు సర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు

పామూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : పామూరు మండలంలోని మోపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ చప్పిడి వరలక్ష్మి, సీఎస్‌పురం మండలంలోని కోవిలంపాడు గ్రామ సర్పంచ్ షేక్ ఖాదర్‌బీ చెక్ పవర్‌ను రద్దు చేసినట్లు డీపీవో కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయని ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య తెలిపారు. మోపాడు పంచాయతీకి చెందిన రూ. 2,82,805 ల నిధులను అప్పటి పంచాయతీ కార్యదర్శి సంతకాలు లేకుండానే మోటార్ల మరమ్మతులు, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేసినట్లు, నిధులు ఖర్చు చేయకుండానే దుర్వినియోగం కు పాల్పడ్డారని డీఎల్‌పీవో శోభన్‌బాబు చేపట్టిన విచారణలో తేలింది. అలాగే అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన రూ. 9 లక్షల బిల్లులను పనులు చేపట్టిన దేవరపు మాల్యాద్రికి చెల్లించకుండా అక్రమంగా డ్రా చేసుకోవడంవంటి ఫిర్యాదులు సర్పంచ్‌పై ఉన్నాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాలతో డీపీవో చెక్‌పవర్‌ను రద్దు చేస్తూ ఈవోపీఆర్డీ అరవిందకు చెక్ పవర్ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు అందాయని ఎంపీడీవో తెలిపారు.

అలాగే సీఎస్‌పురం మండంలోని కోవిలంపాడు గ్రామ పంచాయతీలో 15 ఆర్థిక సంఘంకు చెందిన రూ. 3 లక్షల నిధులను నిబంధనలకు విరుద్ధంగా దుర్వినియోగం చేసినందుకు సర్పంచ్ షేక్ ఖాదర్‌బీ చెక్ పవర్‌ను రద్దుచేస్తూ డీపీవో కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందినట్లు ఎంపీడీవో ఎం. రంగసుబ్బరాయుడు తెలిపారు. స్టాకు రిజిస్టర్ లేకుండా ఇన్‌వాయిస్ ద్వారా చెల్లించడం, ఎంబుక్ రికార్డు చేయకపోవడం తదితర ఆరోపణలపై విచారణ నివేదిక మేరకు సర్పంచ్ చెక్‌పవర్‌కు రద్దుచేస్తు ఈవోపీఆర్డీ రమణయ్యకు చెక్‌పవర్ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు అందాయని తెలిపారు.

కంది రైతుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- ఏడీఏ రమణ


కంది రైతుల సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ ఈవీ రమణ

కనిగిరి, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : కంది రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నదని ఏడీఏ ఈవీ రమణ అన్నారు. మండలంలోని ఏరువారిపల్లి, గోసులవీడు గ్రామాల్లోని రైతు సేవాకేంద్రంలో బుధవారం కంది రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది పంట సాగు చేసిన రైతులకు ప్రభుత్వం రూ.7,500లు చొప్పున క్వింటాకు గిట్టుబాటు ధరను అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో జ్యోష్నాదేవి, సిబ్బంది ధనలక్ష్మి, కిషోర్, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

కందులకు మద్దతు ధర రూ.7,550

సీఎస్‌పురం(పామూరు) మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం క్వింటా కందులకు రూ.7,550లు వంతున మద్దతు ధర ప్రకటించిందని, రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోరాదని ఏవో బి సంపత్‌కుమార్ తెలిపారు. మండలంలోని నల్లమడుగుల, కోవిలంపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సాగు చేసిఉన్న బొబ్బర, నూగు,పంటలను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. రైతులు మద్దతు ధరకు అమ్ముకొనేందుకు సీఎం యాప్‌నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పెద్దగోగులపల్లి గ్రామంలో ప్రొక్యూర్మెంట్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి పావలి తిరుపతయ్య, వీఏఏలు విజయ్‌భాస్కర్, హరీష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆరు తడి పంటలు మేలు

ముండ్లమూరు : రైతులు ఆరుతడి పంటలు సాగు చేయటం వల్ల ఎంతో మేలు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఎండీ ఫరూక్ అన్నారు. ఆయన బుధవారం మండలంలోని వేముల, వేములబండ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మినుము, పెసర పంటలను పరిశీలించారు. ప్రస్తుతం రైతులు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. రైతులు ఆరు తడి పంటలను సాగు చేయటం వల్ల తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చునని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గజ్జల ఆదెమ్మ సుబ్బారెడ్డి, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

మహిళల తోడ్పాటుతో వ్యవసాయం

తాళ్లూరు: వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల్లో మహిళల కృషి వల్ల ఫలితం దక్కుతుందని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు తెలిపారు. నాగంబొట్లపాలెం, తూర్పుగంగవరంలో అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా బుధవారం సమావేశం జరిగింది. మహిళలు, మహిళా సంఘాల ద్వారా పెరటి తోటల పెంపకంతో పాటు వ్యవసాయంలో విపత్తునుంచి విక్రయం వరకు ప్రతిపనిలో మహిళలపాత్ర ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వీఏఏ దయాసాగర్, వెంకటసుమ, విజయలక్ష్మి రైతులు,తదితరులు పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన

పామూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని గోపాలపురం, వగ్గంపల్లి ఎస్టీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఈసీసీఈ డే కార్యక్రమాన్ని సూపర్‌వైజర్లు గోళ్ల పద్మజ, ఎంవీఎస్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. తల్లిదండ్రులకు బోధనాభ్యసన సామగ్రితో ఆటపాటలతో వివిధ కృత్యాలతో పూర్వ ప్రాథమిక విద్యను ఎలా బోధించాలో వివరించారు. పిల్లలందరిని అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని, బాల్యవివాహాలు చేయరాదని కేంద్రంలో ఇచ్చే పాలు, గుడ్లు, బాలామృతం, బాలసంజీవిని కిట్లను తీసుకోవాలని కోరారు. అనంతరం పలువురి పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. హెచ్ రవి, అంగన్‌వాడీ కార్యకర్తలు రామాంజమ్మ, దేవిశ్రీ పాల్గొన్నారు.

హాస్టల్ భవన నిర్మాణ పనులు ప్రారంభం

ఆంధ్రజ్యోతికి స్పందన

నిధులు మంజూరు చేయించిన టీడీపీ దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి

ముండ్లమూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ముండ్లమూరులోని ఏపీ మోడల్ విద్యార్థుల హస్టల్ భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 2009లో నిధులు మంజూరు కాగా వివిధ కారణాలతో వెనక్కి వెళ్ళాయి. దీంతో అప్పటి నుంచి హాస్టల్ భవనం లేక విద్యార్థులు ఇళ్ల నుంచి పాఠశాలకు వచ్చి చదువుకొని వెళ్లేవారు. ఇటీవల ఆంధ్రజ్యోతిలో హాస్టల్ భవనం నిర్మించరా? అనే శీర్షికన పలుమార్లు కథనాలు ప్రచురించింది. దీనికి స్పందించిన టీడీపీ దర్శి ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి దృష్టికి హాస్టల్ సమస్యను తీసుకు వెళ్లారు. వెంటనే ఆర్‌ఎంఎస్‌ఏ నిధుల నుంచి రూ. 1.08 కోట్లు నిధులు మంజూరు చేశారు. దీంతో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ బుధవారం పనులు ప్రారంభించారు.

దీంతో నిధులు మంజూరు చేయించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి, ప్రిన్సిపల్ కే పూర్ణచంద్రరావు, ఎస్‌ఎంసీ ఛైర్మన్ వీరపనేని రాంబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ నాయకుడికి నివాళి

కురిచేడు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఇటీవల మృతిచెందిన కురిచేడు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం గురునాథం దశదిన కార్యక్రమం గురువారం కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. వెంకటరమణ సినిమా హాల్‌లో డాకుమహరాజ్ సినిమా రెండు షోలు గురునాథం స్మృత్యర్థం ఉచితంగా ప్రదర్శించారు. అద్దంకి తెలుగుదేశం నేత బాచిన చెంచుగరటయ్య, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నెమిలయ్య, కాట్రాజు నాగరాజు, మొఘల్ మస్తాన్ వలి, కాశీ, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, బస్ రామయ్య గడ్డం బాలయ్య, దాసరి ఏడుకొండలు, కమతం నాగిరెడ్డి, డిష్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


గురునాథం చిత్ర పటం వద్ద నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు

తానంచింతల టీడీపీ నేత మృతి

దర్శి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మండలంలోని తానంచింతల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కొమిరిశెట్టి కోటేశ్వరరావు బుధవారం మృతిచెందాడు. ఆయన మృతి పట్ల టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కోటేశ్వరరావు గుంటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో వారు అక్కడకు వెళ్లి పరామర్శించిన విషయం తెలిసిందే. కోలుకుంటున్నట్లు కనిపించిన కోటేశ్వరరావు మృతిచెందటం పట్ల వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.


సీపీఆర్ చేసే విధానాన్ని మహిళా కానిస్టేబుల్‌తో చేయిస్తున్న వైద్యుడు

సీపీఆర్‌తో ప్రాణాల్ని కాపాడవచ్చు

● పోలీసులకు అవగాహన కల్పించిన డాక్టర్ కృష్ణచైతన్య

కనిగిరి, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : సీపీఆర్ ద్వారా ప్రాణాపాయ స్థితినుంచి కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని డాక్టర్ కృష్ణచైతన్య అన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పోలీసు సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది, అధికారులకు బుధవారం సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ఎవరైనా వ్యక్తులు గుండె సంబంధిత వ్యాధితో ఊపిరి అందని పరిస్థితిలోకి వెళితే సీపీఆర్ చేసి ప్రాణాల్ని ప్రమాదం నుంచి తప్పించవచ్చన్నారు. అదేవిధంగా ప్రాణాపాయస్థితి నుంచి బయటికి వచ్చిన వ్యక్తిని సమీప ఆసుపత్రికి తప్పని సరిగా తరలించి వైద్యం అందించాలన్నారు. బహిరంగ రాజకీయ సమావేశాల్లో భాగంగా అత్యధికంగా జన సమూ హాల మధ్య పోలీసులు విధులు నిర్వర్తిస్తుంటారన్నారు. ఆ సమయంలో జనం మధ్య తలెత్తిన ఒత్తిడి కారణంగా కొంతమంది వ్యక్తులు ఊపిరి అందకుండా చనిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. అదే పరిస్థితులను పోలీసులు కూడా ఎదుర్కొన్న ఘటనలు కారణంగా విధి నిర్వహణలో ప్రాణాల్ని కోల్పోయిన వారూ ఉన్నారన్నారు. ఈ సమయంలో సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌పీ సాయిఈశ్వర్ యశ్వంత్, సీఐ ఖాజావలి, ఎస్‌ఐలు, మున్సిపల్ ఛైర్మన్ గఫార్, బీసీసంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.


దర్శి పట్టణంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

మౌలిక వసతులు కల్పిస్తాం

● నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

దర్శి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): దర్శి పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో సీసీరోడ్లు, మురుగు కాల్వలు నిర్మాణంతో పాటు మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పిస్తామని దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పేర్కొన్నారు. పట్టణంలోని 3, 4 వార్డుల్లో బుధవారం అధికారులతో కలిసి పర్యటించారు. ఆ ప్రాంతాల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న సీసీరోడ్లు, మురుగు కాల్వల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సీసీరోడ్లు లేనిచోట వెంటనే ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న మంచినీటి పైపులైన్ పనులు పరిశీలించారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, కౌన్సిలర్ దినకర్ తదితరులు పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లీష్ జాతీయస్థాయి పోటీల్లో దొనకొండ విద్యార్థులు

దొనకొండ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): స్పోకెన్ ఇంగ్లీష్ పోటీల్లో దొనకొండ సెయింట్ ఆంథోనిస్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో విశ్వం హెడ్‌టెక్ సంస్థ సహకారంతో స్పోకెన్ ఇంగ్లీష్‌పై జాతీయస్థాయిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న గుడిపాటి మోనీషశ్రీ, ఒకటవ తరగతి చదివే కే శ్వేతంరాఘవేంద్రలు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ గుడిపల్లి థామస్, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ అరుణపవిత్రలు పాఠశాలలో చదివే విద్యార్థులు వివిధ రంగాల్లో ప్రావీణ్యత సాధించటం కోసం, పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యాబోధన సాగిస్తూ వారిలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు అన్నీ రకాలుగా అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అనంతరం ఇరువురు విద్యార్థులను బుధవారం కరస్పాండెంట్, హెచ్‌ఎం, ఉపాధ్యాయ సిబ్బంది, అభినందించారు.

క్రైం సమాచారం

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

● ఒకరు మృతి ● ఇద్దరికి తీవ్ర గాయాలు


మృతి చెందిన చెన్నయ్య

ముండ్లమూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద ఉల్లగల్లు వద్ద అద్దంకి - దర్శి ప్రధాన రహదారిపై బుధవారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే పొదిలి మండలం ఉన్నగురవాయపాలెం గ్రామానికి చెందిన చెన్నయ్య, శివ కోటిరెడ్డిలు పొదిలి వైపు నుంచి అద్దంకి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా చిన ఉల్లగల్లు గ్రామానికి చెందిన జిల్లెలమూడి సురేష్ దర్శి వైపు వస్తూ పెట్రోలు బంకు సమీపంలో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది దర్శి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ చెన్నయ్య మృతి చెందాడు. తీవ్రంగా గాయపడ్డ శివ కోటిరెడ్డి, సురేష్‌లను మెరుగైన చికిత్స కోసం ఒంగోలులోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేర్పించారు. ముండ్లమూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ మద్యం పట్టివేత

దొనకొండ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని రుద్రసముద్రం గ్రామంలో అక్రమంగా విక్రయిస్తున్న మద్యం సీసాలను దొనకొండ ఎస్‌ఐ టి. త్యాగరాజు బుధవారం పట్టుకున్నారు. ఎస్‌ఐ సమాచారం మేరకు పెద్దారవీడు మండలం బద్వీడు గ్రామానికి చెందిన శెట్టిబత్తిన కాశయ్య గ్రామానికి చెందిన వీరయ్య సహకారంతో మద్యం విక్రయిస్తున్నాడు. అతని షాపుపై దాడి చేయగా 368 క్వాటర్ బాటిళ్లు, 48 బీరు బాటిళ్లు లభించినట్లు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకొని మద్యం సీసాలను స్వాధీనంచేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. మండలంలోని ఏ గ్రామంలోనైనా అక్రమ మద్యం విక్రయాలు జరుగుతుంటే 9121102175 నెంబరుకు ఫోన్ చేసి పోలీసులకు సహకరించాలని ఎస్‌ఐ విజ్ఞప్తి చేశారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

● ఐదుగురు అరెస్టు ● రూ. 8,500 స్వాధీనం

ముండ్లమూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పోలవరం సమీపంలో పేకాడుతున్న బుధవారం సమాచారం అందటంతో ఏఎస్‌ఐ వెంకటేశ్వరరెడ్డి సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. ఐదుగురు పేకాట రాయుళ్లు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి రూ. 8,500 నగదును స్వాధీన పరుచుకున్నట్టు ఏఎస్‌ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.



గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు (విద్య), మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాడికొండలోని జనరల్, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జయప్రకాశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ విద్యార్థినుల కోసం, జనరల్ బాలుర కోసం రెండు గురుకులాలు ఉన్నాయని తెలిపారు. ఆయా గురుకులాల్లో 5వ తరగతితోపాటు 6,7,8 తరగతుల్లో ప్రవేశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఈ నెల 31లోగా వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం 8712625038లో లేదా https://aprs.ap.cfss.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించారు.

బియ్యంతో సరి



రేషన్‌లో కోతలే కోతలు

- కందిపప్పు సహా సరుకుల పంపిణీ బంద్
- ప్రభుత్వ తీరుపై కార్డుదారులు తీవ్ర అసంతృప్తి
- బహిరంగ మార్కెట్‌లో మండుతున్న కందిపప్పు, నూనెలు

రేషన్ అంటే.. బియ్యంతో సరిపెడుతున్నారు. గతంలో కందిపప్పు, జొన్నలు, రాగులు, గోధుమ పిండితో పాటు బహిరంగ మార్కెట్‌లో ఆకాశాన్నంటేలా ఉండే నిత్యావసరాలను సబ్సిడీపై సరఫరా చేసేవారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ వ్యవస్థలో విపరీత మార్పులు తేవడంతో పాటు సరుకుల్లో కోతలు పెట్టింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలుత గత టీడీపీ హయాంలో ఇచ్చినట్లుగా సరుకులను కార్డుదారులకు అందించారు. ఆ తర్వాత యథావిధిగా రేషన్ అంటే ఒక్క బియ్యం అన్నట్లుగా మార్చేశారు. పంచదార ఇస్తున్నా అది అందరికీ అందడం గగనమవుతోంది.



(గుంటూరు, నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఏ నెలకానెల రేషన్ సరుకుల్లో మార్పులు తెస్తామని చెప్తున్నా అది ప్రకటనలకే పరిమితమవుతోంది. రేషన్ సరుకుల్లో కొత విధిస్తూ వస్తున్న ప్రభుత్వం ఈ నెల కూడా బియ్యం.. పంచదారకే పరిమితం చేసింది. కార్డుదారులకు వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన రాయితీ కందిపప్పు సరఫరాను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించినా అది కొన్ని నెలలకే పరిమితమైంది. కందిపప్పు.. సరఫరా పూర్తిగా నిలిపేయడంపై కార్డుదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రేషన్‌లో సరుకుల కోత తో పేదలు ఇక్కట్లు పడుతున్నారు. ప్రభుత్వం గతంలో రాయితీపై కందిపప్పు కిలో రూ.67కు ఇచ్చేది. ఈ క్రమంలో రాయితీపై పంపిణీ చేయాలని కోరుతున్నా పాలకులు పట్టించుకోవడంలేదని కార్డుదారులు విమర్శిస్తున్నారు. కందిపప్పుతో పాటు నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో పేదలపై ఆర్థిక భారం పడుతుండటంతో వారు ఆవేదన చెందుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను దారుణంగా దెబ్బ తీసింది. పౌర సరఫరాల వ్యవస్థ మొత్తం గడిచిన ఐదేళ్లలో నిర్వీర్యమై పోయింది. కూటమి ప్రభుత్వం రాకతో పరిస్థితి మారుతుందని, గత టీడీపీ ప్రభుత్వంలో మాదిరిగా బియ్యం, పంచదారతో పాటు కందిపప్పు, పామాయిల్, గోధుమ పిండి, రాగులు, శనగలు అందుతాయని నిరుపేదలు ఆశపడ్డారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలినాళ్లలో ఆ దిశగా కొన్ని ప్రయత్నాలు చేసినా అది మూణ్ణాళ్ల ముచ్చటగా మారింది. కంది పప్పు, రాగులు, జొన్నల నిల్వలు సరఫరా లేకపోవడంతో వాటి సరఫరాలో ఆటంకాలు తలెత్తుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. సరుకుల రవాణాలో తలెత్తిన సమస్యలను పరిష్కరించి, తక్షణ ప్రాతిపదికన కందిపప్పు, రాగులు, జొన్నలు, గోధుమ పిండి వంటి సరుకులు పంపిణీ చేయాల్సిన అవసరం ఉంది.

కందిపప్పు ధర రూ.180

బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు కిలో రూ.175 నుంచి రూ.180 వరకు ధర ఉంది. ప్రభుత్వం కార్డుదారులందరికీ ప్రతి నెల కందిపప్పు పంపిణీ చేయక పోవడంతో సామాన్యులు ఇంట్లో పప్పు ఉడకడంలేదు. బహిరంగ మార్కెట్‌లో ధర పెరగడంతో ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేసే కందిపప్పు కోసం కార్డుదారులు ఆశగా ఎదురు చూస్తున్నారు. మార్కెట్‌లో కంది పప్పు ధర పెరిగే సమయంలో గతంలో కార్డుదారులకు రేషన్ సరుకుల్లో, ఇతరులకు రైతుబజార్లలో సబ్సిడీపై సరఫరా చేయడాన్ని పౌరసరఫరాలశాఖ పూర్తిగా విస్మరించింది. కార్డుదారులు కొన్ని నెలలుగా కందిపప్పు అడిగితే ఎండీయూ వాహనదారులు రాలేదని సమాధానం ఇస్తున్నారు. నూనెల ధరలు సలసలా కాగుతున్న నేపథ్యంలో చౌక ధరల్లో పామాయిల్ అందించాల్సిన అవసరం ఉంది. నిత్యావసర ధరలు మండిపోతున్న తరుణంలో రేషన్ ద్వారా నిత్యావసర సరుకులు అందిస్తే పేదల ఆకలి తీరుతుంది.

అరకొరగానే సరఫరా..

గత నెలలో పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాలకు అరకొరగానే కందిపప్పు సరఫరా అయింది. ఈ నెలలో కందిపప్పు, జొన్నలను పూర్తిగా నిలిపేశారు. పల్నాడు జిల్లాలో 6,34,893 తెల్ల కార్డులు ఉండగా ఈ నెలలో 3.62 శాతం కార్డుదారులకు మాత్రమే కందిపప్పు సరఫరా చేసినట్లు పౌరసరఫరాల శాఖ లెక్కలు తెలియజేస్తున్నాయి. బాపట్ల జిల్లాలో 4,76,529 తెల్ల కార్డులకు 1.07 శాతం, గుంటూరు జిల్లాలో 5,89531 కార్డులకు 1.43 శాతం కార్డుదారులకు కందిపప్పు సరఫరా చేశారు.

రేషన్ సరఫరాపై అధికారుల నియంత్రణ

రోజుకు 150 కార్డులకే సరఫరా

రేషన్ కార్డుదారులకు కూటమి ప్రభుత్వంలోనూ కష్టాలు తప్పడంలేదు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ఎండీయూ వ్యవస్థతోనే ఇబ్బందులు పడుతున్న కార్డుదారులకు.. రేషన్ సరుకుల సరఫరాలో అధికారుల నియంత్రణ చర్యలు కొత్త కష్టాలు తెచ్చి పెట్టింది. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి జరగాల్సిన పంపిణీలో అధికారుల నిర్వాకంతో జాప్యం జరుగుతోంది. కొత్త కొత్త నిబంధనలను తెర మీదకు తెచ్చి రేషన్ పంపిణీలో జాప్యం చేస్తున్నారు. ఈ నెల రేషన్ పంపిణీలో పౌర సరఫరాల అధికారులు కొత్త నిబంధనను తెరపైకి తెచ్చారు. రేషన్ సరఫరా చేసే ఎండీయూ వాహనాలకు నియంత్రణ విధించారు. ఒక్కో ఎండీయూ రోజుకు 150 కార్డులకు మించి రేషన్ సరఫరా చేయకూడదని ఆదేశించారు. ఒక్కో ఎండీయూ వాహనం ఒక రోజులో సగటున 300 కార్డులకు రేషన్ సరఫరా చేస్తుంటుంది. అలాంటిది ఈ నెల నుంచి ఒక్కో ఎండీయూ రోజుకు 150 కార్డులకు మించి రేషన్ సరఫరా చేయకూడదని అధికారులు హుకుం జారీ చేశారు. దీంతో ఎండీయూ వాహనదారులు ఒక పూట సరుకులు సరఫరా చేసి రెండోపూట ఆపేస్తున్నారు. దీంతో ఎండీయూ వాహనాల కోసం ఎదురు చూసే రోజు కూలీలు, చిరు ఉద్యోగులు పనులు మానుకుని ఇంకో రోజుపాటు ఎదురు చూడాల్సి వస్తోంది.

వేసవి దృష్ట్యా నిబంధన

వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని రేషన్ సరఫరాను పరిమితం చేశాం. ఉదయం 100 కార్డులు, సాయంత్రం 100 కార్డులకు రేషన్ సరుకులు పంపిణీ చేయాలని ఎండీయూ వాహనదారులకు సూచించాం. కార్డుదారులు ఎండలో నించుని ఇబ్బందులు పడకూడదని ఈ నిర్ణయం తీసుకున్నాం. రోజుకు 200 చొప్పున ఇచ్చినా 17 రోజుల్లో రేషన్ పంపిణీ చేయడం పూర్తవుతుంది. జాప్యమేమీ ఉండదు.

- కోమలి పద్మ, డీఎస్‌వో

గుంటూరు.. ఎగుమతుల హబ్



- డీఈహెచ్ స్కీంకి ఎంపిక చేసిన కేంద్రం
- ఇక ఉమ్మడి జిల్లాలో ఉత్పత్తులు, ఎగుమతుల పెంపు
- మిర్చి, పసుపు, పత్తినూలు రంగాల్లో పెట్టుబడుల ఆకర్షణ
- బాపట్లలో గ్రానైట్, రొయ్యల ప్రాసెసింగ్ ఉత్పత్తులకు ఊతం
- పల్నాడు ప్రాంతం నుంచి టెక్స్‌టైల్స్, సుగంధ ద్రవ్యాల ఎగుమతి

గుంటూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మిర్చి, పసుపు, పత్తినూలు ఉత్పత్తిలో ఉమ్మడి గుంటూరు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశ వ్యాప్తంగా పేరుగాంచింది. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జిల్లా ఎగుమతుల హబ్ (డీఈహెచ్) పథకానికి ఉమ్మడి గుంటూరు జిల్లాను ఎంపిక చేసింది. రాష్ట్రంలో మూడు ఉమ్మడి జిల్లాలను ఈ పథకం కింద ఎంపిక చేయగా ఉమ్మడి గుంటూరుకు కూడా ఇందులో చోటుదక్కించుకున్నది. ఈ స్కీమ్‌తో ఆయా రంగాల్లో ఉత్పత్తుల పెరుగుదలతో పాటు పెట్టుబడులను ఆకర్షించే చర్యలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుంది. ఆయా ఉత్పత్తులు, ఎగుమతులను గణనీయంగా పెంచే వాతావరణాన్ని కల్పిస్తారు. టెక్నాలజీ వినియోగానికి ఎకో సిస్టమ్‌ని కూడా అమలు చేసి ఎగుమతిదారుల మధ్య పోటీ తీసుకువస్తారు. దీంతో ఎగుమతి దారులకు వివిధ దశలలో లావాదేవీల ఖర్చు తగ్గనుంది. అలానే ఉపాధి కల్పనకు ఉపయోగపడుతుంది. డీఈహెచ్ స్కీమ్‌ని ఇటీవలే ఒక జిల్లా ఒక ఉత్పత్తి(ఓడీఓపీ) కార్యక్రమంతో సమ్మిళితం చేసింది. ప్రధానంగా సప్లై చైన్ సిస్టమ్‌లో ఉన్న ఆటంకాలను గుర్తించి జిల్లా ఎగుమతుల ప్రణాళికలో చర్చించి పరిష్కరిస్తారు. 2030 నాటికి ఎగుమతుల్లో రెండు ట్రిలియన్ల యూఎస్ డాలర్ల లక్ష్యాన్ని అధిగమించేందుకు ఈ డీఈహెచ్ పని చేస్తుంది. ప్రస్తుతం గుంటూరు జిల్లాలో హెక్టార్ మిర్చి సాగు చేస్తే 6.25 మెట్రిక్‌టన్నుల దిగుబడి వస్తుంది. అదే బాపట్లలో 6.20, పల్నాడులో 6.25 ఎంటీల దిగుబడి లభిస్తుంది. గతంలో గోనె సంచుల్లో పత్తినూలు, మిర్చి, పసుపు నింపి ఎగుమతి చేసేవారు. అయితే ఇటీవల కాలంలో దిగుమతి చేసుకుంటున్న దేశాల్లోని కంపెనీల సూచనల మేరకు ప్యాకింగ్స్‌లో మార్పులు చేశారు. ప్యాకింగ్, బ్రాండింగ్‌లో ఇంకా మార్పులు జరగాల్సి ఉన్నది. కాగా బాపట్ల జిల్లాలో రొయ్యలను ప్రాసెసింగ్ చేసి తయారు చేసే ఉత్పత్తులు, గ్రానైట్, ప్రత్తి నూలు, ఎసెన్షియల్ ఆయిల్స్, పల్నాడు జిల్లా నుంచి సుగంధద్రవ్యాలు, టెక్స్‌టైల్స్‌ని ఎగుమతులకు గుర్తించారు. ఈ నేపథ్యంలో త్వరలోనే ఉమ్మడి గుంటూరు జిల్లా ఒక ఎగుమతుల హబ్‌గా మారుతుందని అధికారవర్గాలు చెబుతున్నాయి.

ఈ-కామర్స్, డిజిటల్ మార్కెటింగ్

అంతర్జాతీయంగా ఇక్కడి ఉత్పత్తులకు ఈ-కామర్స్ డిజిటల్ మార్కెటింగ్ విధానాల ద్వారా డిమాండ్ ఏర్పడేలా చేస్తుంది. కిందిస్థాయిలో ఎగుమతుల ప్రోత్సాహం, ఉత్పాదకత, ఉద్యోగాల కల్పన లక్ష్యంగా చేసుకుని కేంద్ర వాణిజ్య శాఖకు సంబంధించిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ సంస్థ డీఈహెచ్‌ను ప్రవేశపెట్టింది. ఇప్పటికే డీజీఎఫ్‌టీ అమేజాన్ ఇండియా, షిప్ రాకెట్, డీహెచ్‌ఎల్ వంటి సంస్థలో ఒప్పందాలు కుదుర్చుకున్నది. స్థానిక ఎగుమతిదారులకు మద్దతివ్వడం, ఈ-కామర్స్ ఎగుమతులను ప్రమోట్ చేయడం, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్‌పై వ్యక్తిగత సామర్థ్యం పెంచడం కోసం ఎంఎస్ఎంఈలకు వర్క్‌షాపులను నిర్వహిస్తున్నది.



పర్యాటక ప్రాంతంగా జిల్లా అభివృద్ధి

పర్యాటకశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్

బాపట్ల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): పర్యాటక ప్రాంతంగా జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా కృషి చేయాలని పర్యాటకశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ సూచించారు. బుధవారం బాపట్ల కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలులో పర్యాటకశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తక్కువ సమయంలో మెరుగుపర్చేందుకు, జీడీపీ పెంచేందుకు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పర్యాటకరంగంలో పెట్టుబడులు వస్తాయన్నారు. పర్యాటకరంగం ద్వారా ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి పర్యాటకులను ఆకట్టుకోవచ్చని, తద్వారా రాష్ట్ర ఆదాయం పెరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి బీచ్‌ల వద్ద పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. బీచ్‌లలో బీచ్ స్పోర్ట్స్, హౌస్‌బోటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. బీచ్ దగ్గర రోడ్లు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు, కాల్వలు, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రంగా ఉండాలన్నారు. పర్యాటకులు బీచ్‌కు వచ్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషదాయకంగా ఉండేలా తప్ప నిరాశకు గురికాకుడదన్నారు. ఆదిశగా బీచ్‌ల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అధికారులకు సూచించారు. పర్యాటకులను ఆకట్టుకునేలా బీచ్ దగ్గర వివిధ రకాలైన భోజన స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటకులను ఆకట్టుకునేలా జిల్లా వివరాలతో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. చీరాలలో చేనేత చీరలు, జీడిపప్పు, రొయ్యల ప్రాసెసింగ్ గురించి కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : 6.22 (గురువారం)
సహరి : 5.05 (శుక్రవారం)



సమావేశంలో మాట్లాడుతున్న అజయ్‌జైన్, కలెక్టర్ వెంకటమురళి తదితరులు

జిల్లాలో ఆరు బీచ్‌లు : కలెక్టర్

జిల్లాలో మొత్తం ఆరు బీచ్‌లు ఉన్నాయని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. చీరాల ఓడరేవు, పాండురంగాపురం, సూర్యలంక, విజయలక్ష్మీపురం, రామాపురం, పొట్టి సుబ్బయ్య పాలెంబీచ్‌లు ఉన్నాయన్నారు. దేవాలయాలు,బీచ్‌ల వద్ద చేపట్టే పనులను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ముఖ్యకార్యదర్శికి కలెక్టర్ వివరించారు. బాపట్ల, చీరాలో 50 హెక్టార్లలో ఏర్పాటు చేసిన నగర వనం గురించి వివరించారు. సమావేశంలో జేసీ ప్రఖర్‌జైన్, ఏఎస్పీ విఠలేశ్వర్, జిల్లా అధికారులు, రిసార్ట్స్ యజమానులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలకు ఆర్థిక స్వేచ్ఛ

- ఆరేళ్ల తర్వాత ఆర్థిక కష్టాలకు చెక్
- ఇక నుంచి బిల్లుల చెల్లింపులకు అవకాశం
- పట్టణాల్లో అభివృద్ధి పనులకు సానుకూల పరిస్థితి

సత్తెనపల్లి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్నా నిధులు వినియోగించుకునే అవకాశం లేక ఇంతకాలం మున్సిపాలిటీలు ఇబ్బందులు పడుతుండేవి. నిధులు ఉన్నా బిల్లులు చెల్లింపులు చేసుకోలేక.. ప్రభుత్వ అనుమతి కోసం ఎదరుచూపులతో ఉండాల్సి వచ్చేది. మున్సిపాలిటీల్లో పనులు అంటే కాంట్రాక్టర్లు పారిపోయేవారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇక ఇలాంటి కష్టాలకు చెక్ పడేలా కూటమి ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో మున్సిపాలిటీలకు ఆర్థిక స్వేచ్ఛ లభించింది. ఇక నుంచి ప్రభుత్వ అనుమతితో సంబంధం లేకుండా నిధులను వినియోగించుకునే అవకాశం మున్సిపాలిటీలకు ప్రభుత్వం ఇచ్చింది. దీంతో ఆరేళ్ల కష్టాలకు చెక్ పడినట్లుగా మున్సిపల్ పాలకవర్గాలు, అధికారులు భావిస్తున్నారు. 2018కి ముందు మున్సిపాలిటీల నుంచే నేరుగా బిల్లులు చెల్లింపులు జరిగేవి. దీంతో ఎక్కడికక్కడ మున్సిపాలిటీల వారీగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు జరిగేవి. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టనప్పటి నుంచి ఈ విధానాన్ని పూర్తిగా మార్చేసింది. దీంతో అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా ఉన్న మున్సిపాలిటీల పరిస్థితి మారింది. ఆర్థిక పుష్టి ఉన్నప్పటికీ నిధులు ఖర్చు చేసుకునే అవకాశం లేక పురపాలక సంఘాలు అల్లాడిపోయేవి. కనీసం వెయ్యి రూపాయలు ఖర్చు చేసినా సంబంధిత బిల్లు వెంటనే చెల్లించే అవకాశం లేకుండా పోయింది. మున్సిపాలిటీలకు సంబంధించి 001, 002 ఆర్థిక సంఘం నిధులు, పద్దులు ఉంటాయి. వీటి ద్వారా వచ్చే నిధులను మున్సిపాలిటీలు ఖర్చు చేసుకుంటాయి. అయితే ఈ పద్దుల అజమాయిషీ ప్రభుత్వం చేతుల్లో ఇప్పటి వరకు ఉంది. అందువల్ల రూపాయి ఖర్చు పెట్టినా సీఎఫ్ఎంఎస్ నుంచే తీసుకునే పరిస్థితి. అది కూడా ఎప్పుడు మంజూరు చేస్తారో అనేది కూడా ప్రశ్నార్థకమే. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకునే విధంగా మున్సిపాలిటీల నుంచే నిధులు చెల్లించే అవకాశం కల్పించింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో మున్సిపల్ పట్టణాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెట్టే అవకాశాలు ఉన్నాయి.



సీఎఫ్ఎంఎస్‌తో కష్టాలే కష్టాలు

2019 చివరిలో అప్పటి వైసీపీ ప్రభుత్వం సీఎఫ్ఎంఎస్ విధానం అమల్లోకి తీసుకువచ్చింది. మున్సిపాలిటీలకు సంబంధించిన నిధులు కూడా ప్రభుత్వ ఆధీనంలోకి వెళ్లాయి. మున్సిపాలిటీలు బిల్లులు చెల్లించాలంటే సీఎంఎఫ్‌లో నమోదు చేస్తే ఆర్థిక శాఖ ఆమోదం తెలపాలి. ఆ తర్వాతే నిధులు విడుదలయ్యేవి. దీంతో మున్సిపల్ పట్టణాల్లో అత్యవసర, ఇతర ఏ అభివృద్ధి పనులు చేసినా నిధులు మంజూరు కాని పరిస్థితి నెలకొంది. బిల్లులు మంజూరు కాక కాంట్రాక్టర్లు అల్లాడిపోయేవారు. సంబంధిత బిల్లుల చెల్లింపులపై సమాధానాలు చెప్పలేక అధికారులు కూడా నలిగిపోయారు. ఈ పరిస్థితుల్లో ఆరేళ్లుగా మున్సిపాలిటీల్లో పనులు అంటే కాంట్రాక్టర్లు పారి పోయే పరిస్థితి నెలకొంది. చాలా మున్సిపాలిటీల్లో కాంట్రాక్టర్లకు రూ.కోట్లలో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

వచ్చే నెల నుంచి అమలు..

సీఎఫ్ఎంఎస్ విధానానికి చెక్ చెప్తూ కూటమి ప్రభుత్వం మున్సిపాలిటీలు నేరుగా నిధులు వ్యయం చేసుకునే అవకాశం కల్పించింది. ఈ విధానం ఏప్రిల్ నుంచి అమల్లోకి రానుంది. అయితే నిధుల ఖర్చుకు సంబంధించి గతంలో నిబంధనలే అమలు చేస్తారా?, కొత్తగా ఏమైనా మార్పులు చేస్తారా? అనేది ఇంకా స్పష్టం కాలేదు. కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులు చేసేందుకు ముందుకు వచ్చే అవకాశంతో పాటు ఏదైనా అత్యవసర పనులను వెంటనే చేపట్టే అవకాశం మున్సిపాలిటీలకు వచ్చింది. కూటమి ప్రభుత్వం నిర్ణయం పట్టణాభివృద్ధికి దోహద పడుతుందని పలువురు కాంట్రాక్టర్లు తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో దాదాపు ఆరేళ్లు మున్సిపాలిటీలు ఆర్థిక చెల్లింపుల్లో పడుతున్న ఇబ్బందులు తొలిగిపోయినట్లే.

మద్యం షాపులకు నేడు లాటరీ

జిల్లాలో 12 దుకాణాలకు 160 దరఖాస్తులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

గీత కార్మిక కులాలకు జిల్లాలో కేటాయించిన 12 మద్యం షాపులకు గురువారం లాటరీ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. కలెక్టరేట్లో కలెక్టర్ వెంకటమురళి సమక్షంలో లాటరీ తీయనున్నారు. దరఖాస్తుల పక్రియ అంతా ఫిబ్రవరి 8 నాటికే ఓ కొలిక్కి వచ్చింది. వెంటనే లాటరీ జరిపి షాపులు కేటాయించాల్సి ఉండగా ఎమ్మెల్సీ కోడ్ అమల్లోకి రావడంతో ప్రక్రియను అధికారులు నిలిపివేశారు. అయితే ఎన్నికల ఫలితాలు తాజాగా వెల్లడికావడంతో కోడ్‌ను ఎత్తివేస్తున్నట్లు మంగళవారం ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి విదితమే. దీంతో గతంలో నిలిచిపోయిన లాటరీ ప్రక్రియను మళ్లీ ప్రారంభించడానికి ఎక్సైజ్‌శాఖ సమాయత్తమైంది. జిల్లావ్యాప్తంగా 12 మద్యం దుకాణాలకు 160 దరఖాస్తులు వచ్చాయి. వీటి లాటరీ ప్రక్రియ గురువారం కలెక్టర్ సమక్షంలో జరిపి గీత కార్మికులకు మద్యం షాపులను కేటాయించేందుకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేసింది. ఇందుకు సంబంధించి దరఖాస్తుదారులంతా ఉదయం 7 గంటలకే కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకోవాలని ఎక్సైజ్‌శాఖ అధికారులు బుధవారం ఓ ప్రకటనలో కోరారు. దరఖాస్తుదారులు అందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. దరఖాస్తుదారులు అప్లికేషన్ కాపీతో పాటు ఎంట్రీ పాస్, తహసీల్దారు జారీ చేసిన కుల, ఉపకుల ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకురావాలి. లాటరీలో మద్యం షాపులు పొందిన దరఖాస్తుదారుడు మొదటి విడత నగదును అక్కడికక్కడే చెల్లించాలి.

చీరాలలో 3.90 కేజీల గంజాయి స్వాధీనం

గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం : డీఎస్పీ

చీరాల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ ఎండీ మొయిన్ తెలిపారు. బుధవారం చీరాలలో 3.90 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆ వివరాలను డీఎస్పీ విలేకర్లకు వెల్లడించారు. నెల్లూరు జిల్లా కొండబిట్రగుంటకు చెందిన బల్లాని పవన్‌కుమార్ ప్రస్తుతం చీరాలలోని రామనగర్ న్యూకాలనీలో నివాసం ఉంటున్నాడు. అతడితోపాటు బాపట్ల దగ్గుమల్లివారిపాలేనికి చెందిన దొప్పలపూడి యెహోషువా, అరవకాలనీకి చెందిన నీరుకంటి సురేష్ 3.90 కేజీల గంజాయిని రెండు బ్యాగులతో సాయికాలనీ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్నారు. సమాచారం అందుకున్న టూటౌన్ సీఐ నాగభూషణం, ఎస్ఐ నాగశ్రీను సిబ్బందితో కలిసి దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి గంజాయితోపాటు మూడు సెల్‌ఫోన్లు, స్కూటీ, 2వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు డీఎస్పీ చెప్పారు. నిందితులను పట్టుకున్న సిబ్బందిని ఎస్పీ తుషార్‌డూడీ ప్రత్యేకంగా అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మొయిన్

తిరునాళ్ల ఏర్పాట్లపై కసరత్తు

- శింగరకొండలో ప్రారంభమైన హడావుడి
- నేడు ఆర్డీవో అధ్యక్షతన అధికారులతో సమన్వయ సమావేశం
- ఆలస్యమైన కోఆర్డినేషన్ మీటింగ్
- ప్రత్యేక దృష్టి సారిస్తేనే పనులు పూర్తి

అద్దంకి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండ లక్ష్మీనరసింహ స్వామి, ప్రసన్నాంజనేయస్వామి వార్ల 70వ వార్షిక తిరునాళ్ల ఉత్సవాల ఏర్పాటుపై అధికారులు కసరత్తు ప్రారంభించారు. తిరునాళ్ల ఉత్సవాలు 12వ తేదీన ప్రారంభమై, ప్రధాన తిరునాళ్ల 14వ తేదీ జరగనుంది. ప్రధాన తిరునాళ్ల రోజు విద్యుత్ ప్రభల ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో వివిధ శాఖల అధికారులతో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు అధ్యక్షతన గురువారం వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేవం జరనుంది. ఏటా తిరునాళ్ల ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించేందుకు కనీసం 20 నుంచి 15 రోజుల ముందుగానే తొలి కో-ఆర్డినేషన్ మీటింగ్ జరిగేది. అనంతరం వారం రోజుల ముందు రెండవ విడత కో-ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసి ఆయా శాఖల పరిధిలో పనులు ఏమేరకు పూర్తయ్యాయి. మిగిలిన పనులు వెంటనే పూర్తికి తీసుకోవాల్సిన చర్యల పై సమీక్షి నిర్వహిస్తారు. అయితే ఈ ఏడాది తిరుణాళ్ళ వారం రోజుల గడువు మాత్రమే తొలి విడత సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. దీంతో ఆయా శాఖల ఆద్వర్యంలో చేపట్టే పనులు పూర్తి చేసేందుకు అతి తక్కువ సమయం మా త్రమే ఉన్నందున పనులు పూర్తి చేయటం పై ఒకింత ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. రెండవ విడత సమావేశం 10 వ తేది జరిగే అవకాశం ఉండటంతో నాలుగు రోజుల వ్యవధిలోనే అత్యధిక శాతం పనులు పూర్తి చేయాల్సి ఉంది.



శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వ్యూ



శింగరకొండ వద్ద తిరునాళ్లకు సిద్ధం చేస్తున్న జెయింట్‌వీల్స్, రంగులరాట్నాలు

శింగరకొండ వద్ద రంగులరాట్నం, జయింట్ వీల్స్ లు ఏర్పాటు పనులు ప్రారంభం కావటం తో తిరుణాళ్ళ హడావుడి కనిపిస్తుంది. ఇక అన్ని సామాజిక వర్గాల అన్నదాన స త్రాలలో తిరుణాళ్ళ సందర్భంగా 14 వ తేది ఉదయం నుండి అర్ధరాత్రి దాటే వరకు భక్తులకు అన్నదానం నిర్వహించేందుకు ఆయా స త్రాల నిర్వహకులు ఏర్పాట్లు లో నిమగ్నమయ్యారు.



పరిశీలిస్తున్న వీఆర్వో సుజాత

వాగును ఆక్రమించి.. మెరక తోలి

పరిశీలించి నిలిపేయించిన వీఆర్వో

అద్దంకి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ఏ చిన్నపాటి ప్రభుత్వ భూమి కనిపించినా కబ్జా చేసేందుకు ఆ క్రమణదారులు కాసుకొని కూర్చుంటున్నారు. ఈ క్రమంలో అద్దంకి పట్టణంలో ఊరచెరువు కు నీరు చేరే వాగు ఇప్పటికే పెద్ద ఎత్తున ఆ క్రమణలకు గురి కాగా, తాజా గా మరి కొంత భాగం ను ఆ క్రమించి మెరక తోలుతున్నారు. వర్షాల సమయంలో నీరు ప్రవహించటం తో పాటు చెరువు లో నీరు లేనప్పుడు సాగర్ కాలువ నుండి నీటిని పెట్టిందుకు కూడా ఈ వాగు ను వినియోగిస్తున్నారు. అయితే ఎక్కడికక్కడ ఆ క్రమణలకు గురవుతూ ఇప్పటికే పలు చోట్ల వాగు వెడల్పు తగ్గిపోయింది. ఈ క్రమంలో చెరువు సమీపంలో కొత్తగా వాగు ను ఆక్రమించనుండటంతో నీటి ప్రవాహం కు మరింత అడ్డంకి గా మారే అవకాశం ఉందని పలువురు రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. విషయం తెలుసుకున్న విఆర్ఓ సుజాత పనులను నిలిపి వేయించారు. అయితే తాత్కాలికంగా పనులు నిలిపి వేసినా ఎదో ఒక విధంగా అధికారుల కళ్ళు గప్పి ఆ క్రమించి నిర్మాణాలు చేస్తారనే అభి ప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాగు లో ఇప్పటికే ఉన్న ఆ క్రమణలు తొలగించటం తో పాటు కొత్త గా జరిగే ఆ క్రమణలు నిలువరించాలని పలువురు కోరుతున్నారు.

మంచి నీటి చెరువులను నింపుతున్నాం

బల్లికురవ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : వేసవిలో గ్రామాలలో మంచి నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తగా ప్రణాళికతో జిల్లాలోని అన్ని గ్రామాల తాగు నీటి చెరువులను పూర్తి స్థాయిలో నింపుతున్నామని జిల్లా అర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం.అనంతరాజు తెలిపారు. బుధవారం బల్లికురవ మండలం అంబడిపూడి సీపీడబ్ల్యూ రక్షిత మంచి నీటి పథకాన్ని ఎస్ఈ పరిశీలించారు. ఈసందర్భంగా అయన రక్షిత స్టోరేజీ చెరువు కట్టను, నీటి క్లోరినేషన్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ఉన్న తాగు నీటి పథకాలను వినియెగంలోకి తీసుకు వచ్చే చర్యలు చేపడుతున్నామన్నారు. అలానే అంబడిపూడి పదకం ద్వారా ఆరు గ్రామాలకు తాగు నీరు అందుతుందని ఈ పథకం చాలా బాగుందన్నారు. త్వరలో ఈ పథకం ద్వారా నీరు అందే గ్రామాలలో ప్రత్యేక ట్యాంకులు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో డీఈ ఏ శ్రీనివాసులు, ఏఈ గిరినాయక్, టీడీపీ నాయకులు మందలపు సుధాకర్ పాల్గొన్నారు.

సారా తయారీపై ఉక్కుపాదం



సమావేశంలో పాల్గొన్న ఎక్సైజ్ అధికారులు

చీరాల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : సారా తయారీపై ఉక్కుపాదం మోపుతామని, తయారీదారులు ఇకపై ఆపకుంటే చర్యలు కఠినంగా ఉంటాయని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఒంగోలు బాపట్ల అధికారులు విజయ, జనార్దనరావు, వెంకటేశ్వర్లు, అన్నారు. బుధవారం స్థానిక రామనగర్ న్యూ కాలనీలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించి కౌన్సెలింగ్ చేశారు. తయారీ నిలుపకుంటే శిక్షలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ నాగేశ్వరరావు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

దుకాణాలకు లాటరీలు

చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల గీత కులస్థుల మద్యం దుకాణాలకు గతంలో ఉత్తర్వులు వెలవడినట్లు సీఐ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అయితే చీరాల 12, కారంచేడు 8, వేటపాలెం 21 దరఖాస్తులు అందినట్లు చెప్పారు. వాటికి సంబంధించి నేడు బాపట్ల కలెక్టరేట్ పీజీఆర్ఎస్ కాంపౌండ్‌లో లాటరీ పద్ధతిలో నిర్వహణ జరుగుతుందని అన్నారు. దరఖాస్తు దారులు కులధ్రువీకరణ, ఆన్‌లైన్ చేసిన రశీదుతో హాజరు కావాలని తెలిపారు.

నిరుద్యోగులను గుర్తించండి

చీరాల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ-4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్‌పార్టనర్‌షిప్) సర్వేను నిశితంగా నిర్వహించి నిరుద్యోగులను గుర్తించాలని వేటపాలెం ఎంపీడీవో రాజేష్ ,చీరాల మండలం ఈవోఆర్డీ రామకృష్ణ అన్నారు. బుధవారం ఆయా కార్యలయాలలో సచివాలయ సిబ్బందితో సర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్వే వలన నిరుద్యోగం శాతం తగ్గించే అవకాశంతో పాటు ఎందరికో ఉపాధి అందుతుందని చెప్పారు.

నేడు తిరునాళ్లపై సమావేశం

అద్దంకి, మార్చి5(ఆంధ్ర జ్యోతి): శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి, ప్రసన్నాంజనేయస్వామి వార్ల 70వ వార్షిక తిరునాళ్ల ఏర్పాట్లపై చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం గురువారం ఉదయం 10 గంటలకు శింగరకొండ లో జరుగుతుందని తహసీల్దార్ శ్రీచరణ్, ఈవో తిమ్మానాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ప్రజలు హాజరై తగు సలహాలు, సూచనలు చేయాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

అద్దంకి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : గుండ్లకమ్మ నదిలో ఇసుక అ క్రమంగా తరలిస్తుండగా ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని తహసీల్దార్ వద్ద హాజరుపరచగా, రూ.5వేల అపరాధ రుసుము విధించినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు. మండలంలోని తిమ్మాయపాలెం వద్ద గుండ్లకమ్మ నదిలో నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా బుధవారం ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని తహసీల్దార్ శ్రీచరణ్ వద్ద హాజరు పరచగా రూ.5వేల అపరాధ రుసుము విధించినట్లు తెలిపా రు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని సీఐ సుబ్బరాజు తెలిపారు.

వైసీపీ మండల కన్వీనర్ నియామకం

ఇంకొల్లు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ మండల కన్వీనర్‌గా చిన్ని పూర్ణారావును నియమించారు. ఈమేరకు బుధవారం కేంద్రపార్టీ కార్యాలయం నుంచి నియామకపత్రం అందినట్లు పూర్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని పూర్ణారావు అన్నారు.

యాంత్రీకరణతో సాగు ఖర్చులు తగ్గించవచ్చు

అద్దంకిటౌన్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ యాంత్రీకరణతో సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని ఏవో క్రొరపాటి వెంకటకృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని ధేనువకొండ, గోపాలపురం గ్రామాలల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ యంత్ర పరికరాలు రాయితీపై అందిస్తామని తెలిపారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

ఇంకొల్లు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని న్యూఢిల్లీ సెంట్రల్ టీం వైద్యుడు డాక్టరు రమణ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సెంట్రల్ వైద్య బృందం బుధవారం సందర్శించింది. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం, రాష్ట్రీయ కిషోర్ స్వస్థ కార్యక్రమం అమలును పరిశీలించారు. టీం పాన్ ఇండియా స్టడీ తరుపున డాక్టర్లు రమణ, పాదాలు, సాదిక్, భూషణ్, జిల్లా ఎస్‌టీఎల్ఎస్ నరేంద్ర పాల్గొన్నారు. ప్రోగ్రామం అమలుతీరును పీహెచ్‌సీ డాక్టరు అంజలిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కోటేశ్వరరావు, సూపర్‌వైజర్ మౌళి, ప్రభావతి, సహస్ర, ఆశా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలను తెలుసుకుంటున్న సెంట్రల్ టీం వైద్యులు

ఓపెన్ ఇంటర్‌లో ఐదుగురు ఇన్విజిలేటర్ల తొలగింపు

ఒంగోలు విద్య, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలకు నిబంధనలకు విరుద్ధంగా సుదూర ప్రాంతాల నుంచి ఒంగోలులో ఇన్విజిలేటర్లుగా నియమితులైన ఐదుగురు ఉపాధ్యాయులను పరీక్షల విధుల నుంచి తొలగించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తున్న వారిని ఇన్విజిలేటర్లుగా నియమించాలి. అయితే 100 కిలోమీటర్ల దూరం నుంచి ఇన్విజిలేటర్లను ఒంగోలులో నియమించారు. స్థానిక పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల, బండ్లమిట్టలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల కేంద్రాల్లో సుదూర ప్రాంతాల్లో పనిచేస్తున్న టీచర్లను ఇన్విజిలేటర్లుగా నియమించారు. మార్కాపురం డివిజన్‌కు చెందిన వారిని ఆ డివిజన్‌లోనే నియమించాల్సి ఉండగా అక్కడి వారిని ఒంగోలులో నియమించారు. దీని వెనుక ఏమి మతలబు జరిగిందో తెలియదు కాని నిబంధనలకు తూట్లు పొడిచారు. ఒంగోలులోని ఈ రెండు కేంద్రాల్లో పుల్లలచెరువు, దొనకొండ, తాళ్లూరు, ఈదర పాఠశాలల నుంచి ఐదుగురు టీచర్లను నియమించారు. వీరిలో ముగ్గురిని డీఈవో గుర్తించి వారిని వెంటనే రిలీవ్ చేయాలని సంబంధిత చీఫ్‌లు, డీవోలను ఆదేశించారు. డీఈవో ఆదేశాల మేరకు మొత్తం ఐదుగురిని పరీక్షల విధుల నుంచి తప్పించి వారి స్థానంలో ఒంగోలు ఎంఈవో కిషోర్‌బాబు సూచించిన వారిని ఇన్విజిలేటర్లుగా నియమించారు.



విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎస్ఐ రవితేజ

క్రమశిక్షణతో చదువుకోవాలి

అద్దంకిటౌన్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆ శలను వమ్ము చేయకుండా క్రమశిక్షణతో చదువుకుని అందిపుచ్చుకోవాలని ఎస్ఐ కె. రవితేజా అన్నారు. మహిళ దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాలల్లో భాగంగా స్థానిక ఎన్‌టీఆర్ మెమోరియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీలకు నిర్వహి ంచిన డిబెట్, డ్రాయింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో బుధవారం ఎస్ఐ పాల్గొన్నారు. చదువుకున్న విద్యార్థులగా ఎ లాంటి మోసాలకు గురి కాకుండా ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఇతరులకు తెలియజేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి ఇతరులకు మీరు అ వగాహన కల్పించి, వారు ఎటువంటి మోసాల భారిన పడకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా డిబెట్, డ్రాయింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థినీలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్తయ్య, కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం పర్యటనపై ముమ్మర ఏర్పాట్లు

- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తిరిగిన యంత్రాంగం
- ఎస్‌వీకేపీలో మహిళా దినోత్సవం
- దరిమడుగు వద్ద పార్టీ కార్యకర్తల సమావేశం
- పరిమిత సంఖ్యలోనే జనసమీకరణకు సీఎంవో ఆదేశం



ఎస్‌వీకేపీ కాలేజీలో ఏర్పాట్లపై చర్చిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, జిల్లా అధికారులు

మార్కాపురం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురం వస్తున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పలువురు జిల్లాస్థాయి అధికారులతో కలిసి బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సభాస్థలి, కార్యకర్తల సమావేశం, హెలీప్యాడ్ స్థలాల కోసం పరిశీలన చేశారు. ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 6 వరకు ఏకబిగిన తిరుగుతూ ఐదు ప్రాంతాలను పరిశీలించారు. మహిళాదినోత్సవానికి 3వేల మంది, కార్యకర్తల సమావేశానికి 400 మందికి మించి జనసమీకరణ చేయవద్దని సీఎంవో నుంచి ఆదేశాలు అందాయి. అందుకనుగుణంగానే అధికారులు కూడా పలు ప్రాంతాలను పరిశీలించారు. ఒంగోలు నుంచి మార్కాపురం చేరుకునే క్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా తొలుత మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామం వద్ద మెడికల్ కళాశాల సమీపంలోని పొలాలను పరిశీలించారు. అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్‌లు వేసి ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతాయని గమనించారు. అక్కడ నుంచి ఎస్‌వీకేపీ కళాశాల మైదానంలోకి చేరుకుని అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం తర్లుపాడు రోడ్డులోని సాయి బాలాజీ స్కూల్ సమీపంలోని పాత హెలీప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ నుంచి తర్లుపాడు మండలం సీతానాగులవరంలోని రెండు ప్రాంతాలను పరిశీలించారు. అంతా బాగానే ఉన్నా ప్రధాన రహదారి పరిస్థితి ఇబ్బందికరంగా ఉండటంతో విరమించుకున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని హెలీప్యాడ్ స్థలాన్ని మారిస్తే బాగుంటుందని భావించారు. బోడపాడు రహదారిలోని రియల్ ఎస్టేట్ వెంచర్‌ను పరిశీలించి అనువైనదిగా గుర్తించారు. కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక సమావేశానికి సంబంధించిన స్థలాన్ని దరిమడుగు గ్రామం వద్ద గుర్తించారు. అనంతరం మళ్లీ ఎస్‌వీకేపీ కళాశాల వద్దకు చేరుకుని మహిళా దినోత్సవాన్ని కాలేజీలో, కార్యకర్తల సమావేశాన్ని దరిమడుగులో, హెలీప్యాడ్‌ను బోడపాడు రోడ్డులో ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. అవసరమైన చర్యలు ఎలా తీసుకోవాలో పలువురు జిల్లా అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు సూచించారు. వెంటనే ఆయా ప్రాంతాల్లో పనులు కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, ఏఎస్పీ నాగేశ్వరరావు, సబ్‌కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, జడ్పీ సీఈవో చిరంజీవి, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న తదితర అధికారులు పాల్గొన్నారు.

పర్యటనను విజయవంతం చేయాలి

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీఎం చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతున్న కార్యక్రమానికి సంబంధించి స్థానిక ఎస్‌వీకేపీ కళాశాలలో బుధవారం అన్ని శాఖల జిల్లా ఉన్నతాధికారులు, డివిజన్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవ రాష్ట్ర స్థాయి కార్యక్రమం మార్కాపురంలో జరుగుతోందన్నారు. కార్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలన్నారు. సీఎం పర్యటనకు సంబంధించి కేటాయించిన విధులను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ప్రధానంగా సభాస్థలంలో వేదిక, బారికేడ్లు, వీఐపీ, సాధారణ ప్రజల పార్కింగ్, మహిళల స్టాల్స్ ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి కార్యక్రమం అయినందున ఇతర జిల్లాలకు చెందిన మహిళా అచీవర్స్, వివిధ శాఖల హెచ్‌వోడీలు వస్తున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలన్నారు. సీఎం సందర్శించే స్టాల్స్‌పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.



అద్దంకిలో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేస్తున్న నామ్ సిబ్బంది

సిగ్నల్ లైట్లు ఏర్పాటు, మరమ్మతులు

అద్దంకి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండ వార్షిక తిరునాళ్ల నేపథ్యంలో నామ్ రోడ్డులో ఇప్పటికే మరమ్మతులకు గురైన సిగ్నల్ లైట్లకు మరమ్మతులు చేపట్టడంతో పాటు కొత్త సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. సీఐ సుబ్బరాజు ఇటీవల నామ్ రోడ్డు నిర్వహణ అధికారులను సంప్రదించి సిగ్నల్ లైట్లు విషయం చర్చించారు. దీంతో అద్దంకి పట్టణంతో పాటు శింగరకొండ వరకు నామ్ రోడ్డులో వివిధ ప్రాంతాలలో సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేస్తున్నారు.

విద్యుత్ ప్రభల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలి

నేటితో ముగియనున్న గడువు

అద్దంకి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండ 70వ వార్షిక తిరునాళ్లకు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసే నిర్వాహకులు గురువారంలోపు పోలీస్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని అద్దంకిటౌన్ సీఐ సుబ్బరాజు తెలిపారు. విద్యుత్ ప్రభల నిర్వహకులు ఒక్కొక్క ప్రభకు పది మందికి తక్కువ కాకుండా కమిటీగా ఏర్పడాలని కోరారు. పోలీస్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అసభ్యకర మాటలు, రెచ్చగొట్టె ప్రసంగాలు తిరునాళ్లలో చేయరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మణికేశ్వరం స్వామి కానుకల లెక్కింపు

అద్దంకి, మార్చి5(ఆంధ్రజ్యోతి) : మండలంలోని మణికేశ్వరంలో మల్లేశ్వరస్వామి దేవాలయం హుండీల కానుకలను బుధవారం లెక్కించారు. గత మార్చి నుంచి బుధవారం వరకు హుండీల ద్వారా వచ్చిన కానులను బుధవారం దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఈవో గుంటుపల్లి వాసుబాబు ఆధ్వర్యంలో లెక్కించగా రూ.1,31,828 వచ్చాయి. పూజారి నడింపల్లి లక్ష్మీనారాయణ, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు కరిముల్లా, అంజయ్య, రామయ్య పాల్గొన్నారు.

కళాశాలకు వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ అందజేత

చీరాల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రకేసరి ప్రకాశం అండ్ ప్రడగ కోటయ్య జూనియర్ కళాశాలకు వాకర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గుద్దంటి రమేష్‌బాబు రూ.15వేల విలువగల వాటర్ ప్యూరిఫైడ్ మిషన్‌ను అందజేశారు. బుధవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతినిధులు పోలుదాసు రామకృష్ణ, గురు ప్రసాద్, బదరీనాథ్, శ్రీకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

లారీని ఢీకొని ద్విచక్రవాహనదారుడు మృతి

మార్టూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ఎదురుగా వస్తున్న లారీ ముందు భాగంలో కిందికి పల్సర్ బైక్ దూసుకుపోవడంతో వాహనదారుడు బత్తుల రమేష్ (40) మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి మార్టూరు సెంటరు నుంచి జొన్నతాళి రోడ్డుకు వెళ్లే సర్వీసురోడ్డులో జరిగింది. రమేష్‌కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. అతని స్వగ్రామం మండలంలోని కోనంకి గ్రామం కాగా, గత కొన్నిరోజులుగా అతను కుటుంబంతో నేతాజీనగర్‌లో అద్దెఇంటిలో నివసిస్తున్నాడు. బల్లికురవ మండలంలోని వేమవరం దగ్గర గ్రానైట్‌లో సూపర్ వైజర్‌గా పనిచేస్తున్నారు. బల్లికురవ క్వారీ నుంచి జొన్నతాళి రోడ్డులో ఒక గ్రానైట్ పరిశ్రమకు ముడిరాయిని తరలిస్తున్న లారీకి,జొన్నతాళి రోడ్డువైపు నుంచి బైక్‌పై వస్తున్న రమేష్ ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో లారీ కిందికి పల్సర్ బైక్ దూసుకుపోయింది. దీంతో రమేష్ మొఖం కూడా గుర్తుపట్టనంతగా నుజ్జునుజ్జయింది. జొన్నతాళి రోడ్డు వైపు వెళుతున్న లారీ ఎదురుగా వస్తున్న ఆటోవాలాను తప్పించే క్రమంలో సైడుకు రావడంతో, ఈ విషయాన్ని గమనించకుండా ఎదురుగా వస్తున్న రమేష్ లారీని ఢీకొన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదం విషయం తెలియగానే సీఐ శేషగిరిరావు, ఎస్ఐ సైదా, ఏఎస్ఐ బాషా సంఘటనా స్థలానికి వెళ్లి లారీ కింద నుంచి మృతదేహాన్ని బయటకు తీయించారు. దాదాపుగా గంట తర్వాత మృతుని ఆచూకీ తెలిసింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ప్రజా సమస్యలపై సర్వే

పంగులూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలలో ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై జిల్లా వ్యాప్తంగా సర్వే నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య అన్నారు. పంగులూరులో బుధవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో పాల్గొన్న కార్యదర్శి గంగయ్య మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు నిత్యం అనేక సమస్యలతో సతమవుతున్నారని, దీనిపై ఈ నెల 8 నుంచి 28 వరకు జిల్లా వ్యాపితంగా సీపీఎం ఆధ్వర్యంలో సర్వే చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తలపనేని రామారావు, వినోద్‌బాబు, మండల కమిటీ సభ్యులు పూసపాటి సుబ్బరాజు, మానం హరిబాబు, ఏలియా పాల్గొన్నారు.

గోశాల నిర్మాణానికి రోటరీ చేయూత

అద్దంకిటౌన్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : అద్దంకిలోకి లోని హరి హర గోశాలను ప్రత్యామ్నాయంగా మరో చోటకు మార్పు చేస్తున్న నేపథ్యంలో అక్కడ కింద ఫ్లోరింగ్‌కు అవసరమైన సిమెంట్, కంకర, ఇతర మెటీరియల్‌ను రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు. గోశాలకు తమ వంతుగా రోటరీ సభ్యుల సహాయ సహకారాలతో సాయం అందించినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి సీహెచ్. మురళీసుధాకరరావు, పోకూరి శ్రీనివాసరావు, కొల్లా పవన్, గోశాల నిర్వాహకులు గోనుగుంట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో పరిస్థితి అస్తవ్యస్తం

- దోమలు, కంపుతో దయనీయంగా ప్రజల మనుగడ
- దండుబాట రోడ్డులో విపరీతంగా ఆక్రమణలు
- కన్నెత్తి చూడని మునిసిపల్ అధికారులు

చీరాల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : చీరాల మునిసిపల్ పరిధిలోని వార్డుల పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. దీంతో ప్రజల జీవనం దయనీయంగా ఉంది. వార్డుల్లో ప్రధానంగా డ్రైనేజీ సమస్య స్థానికులను వేధిస్తోంది. కదలని మురుగుతో దోమలు పెరగడంతోపాటు తీవ్రమైన కంపుతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా 23, 25 వార్డుల్లో అంతర్గత రహదారులు శిథిలావస్థకు చేరాయి. డ్రైనేజీలు రహదారులకు ఒకవైపు మాత్రమే ఉన్నాయి. 23వ వార్డు వైకుంఠపురంలో పలు చోట్ల మురుగు కాలువలు మరమ్మతులకు గుర్యాయి. నీరు ముందుకు కదలక కంపు, దోమల బెడద ఎక్కువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 25వ వార్డు ప్రకాష్‌నగర్‌లో కూడా చాలాచోట్ల రహదారులు ఘోరంగా మరమ్మతులకు గురి కాగా పెద్ద ఎత్తున పెచ్చులు రోడ్లకు అడ్డంగా ఉండడంతో రాకపోకలు సాగిస్తున్న ప్రజలు ప్రమాదాలబారిన పడుతున్నారు. ఇక్కడ పారిశుధ్య కార్మికులు విధిగా కాలువలను శుభ్రం చేస్తున్నారు. కానీ, ఆయిల్ బాల్స్ వంటి వినియోగం జరగడం లేదని స్థానికులు ఆరో పిస్తున్నారు. అలాగే దోమలు మందు పిచికారీ చేయడం లేదని, బ్లీచింగ్ ఊసే లేదని దీంతో కాలువలు కంపు కొడుతున్నాయని అంటున్నారు.



ప్రకాష్‌నగర్ డ్రైనేజీ దుస్థితి



వైకుంఠపురంలో అధ్వానంగా డ్రైన్

దోమల నివారణ చర్యలు శూన్యం



కాలువ పూడికలు నిత్యం జరుగుతున్నాయి. అయితే పిచికారీ వంటివి లేనందున దోమలు ఆవాసాలను ఏర్పాటు చేసుకుని విజృంభిస్తున్నాయి. దీంతో దోమల బెడద అధికంగా ఉంటుంది. అలాగే అంతర్గత రహదారులు ఘోరంగా దెబ్బతిన్నాయి. నిర్మాణాలు జరగాలి.

- మోహన్‌రావు, ప్రకాష్‌నగర్

డ్రైన్లు కంపు



వార్డుల్లో అనేక చోట్ల డ్రైన్‌లు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో కాలువల్లో మురుగు పారక భరించలేని కంపు కొడుతోంది. వెంటనే మురుగు కాలువలను బాగు చేయాలి. రహదారులు మరమ్మతులు చేపట్టి సమస్యలను పరిష్కరించాలి.

- దోమ శ్రీదేవి, వైకుంఠపురం

పెరిగిన ఆక్రమణలు

చీరాల పురపాలక సంఘం పరిధిలోని దండుబాట రోడ్డులో సుమారు 2 కిలో మీటర్ల మేర ఆయా ప్రాంతాల ప్రజలు రోడ్డు మార్జిన్‌లు, డ్రైన్‌లను ఆక్రమించి కొందరు అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. అయినా అధికారులు కన్నెత్తికూడా చూడడం లేదు. నివాసాలు ఏర్పాటు చేసుకునే వారు కొందరయితే, మరి కొందరు ఏకంగా శాశ్వత కట్టడాలను ఏర్పాటు చేసి అద్దెలకు ఇచ్చుకుంటున్నారు. రోజు రోజుకు ఆక్రమణల పర్వం తార స్థాయికి చేరుతున్నా అధికారులు మౌనంగా ఉంటు న్నారు. ఇదే కొనసాగితే భవిష్యత్‌లో ఆక్రమణ దారులకు అడ్డకట్ట వేయలేమని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే మురుగు కాలువల మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



బాలింతలకు పోషకాహారాన్ని అందజేస్తున్న సీడీపీవో ఝాన్సీ

చిన్నారులకు పోషకాహారం అందించాలి

చినగంజాం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : చిన్నారుల్లో పోషకాహార లోపం తలెత్తకుండా పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని సీడీపీవో టీ.ఝాన్సీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంతరావూరు సెక్టారు పరిధిలోని కడవకుదురు-4 అంగన్‌వాడీ కేంద్రంలో చిన్ననాటి సంరక్షణ, విద్యా డే, పోషకాహార లోపంతో ఉన్న పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్యక్రమంపై బుధవారం జరిగిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఆడపిల్లలకు చదువు చాలా ముఖ్యమని, 18 సంవత్సరాలు దాటిన తర్వాతే వివాహం చేయాలని సీడీపీవో సూచించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. పిల్లల ఎదుగుదల, పర్యవేక్షణ, ప్రాముఖ్యత గురించి వివరించారు. పిల్లల ఎత్తు, బరువును పరిశీలించి పోషణ స్థితిని గురించి తెలియజేసినట్లు సీడీపీవో తెలిపారు. ఇంటి దగ్గర తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలకు సీడీపీవో పౌష్టికాహార ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉష, అంగన్‌వాడీ కార్యకర్తలు గీత. శ్రావణి పాల్గొన్నారు.

భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



అన్నంబొట్లవారిపాలెంలో మొక్కజొన్న పరిశీలిస్తున్న ఏడీఏ మోహన్‌రావు

యద్దనపూడి, (మార్టూరు) మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : రైతులు భూసార పరీక్షలను చేయించి భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఏవో ఎన్.మేరమ్మ అన్నారు. బుధవారం మండలంలోని అనంతవరం, సూరవరపుపల్లి గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసా పరీక్షల ద్వారా భూమికి సంబంధించి ఎరువుల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పొలాలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. తక్కువ పెట్టుబడితో భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో వీఏఏ మధుప్రియ, పలువురు రైతులు పాల్గొన్నారు.

కత్తెర పురుగుపై అప్రమత్తం

పర్చూరు : మొక్కజొన్నలో కత్తెర పురుగుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, తొలిదశలో గుర్తిస్తే నివారణ సాధ్యమని ఏడీఏ ఎస్.మోహనరావు అన్నారు. పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని అన్నంబొట్లవారిపాలెం, తన్నీరువారిపాలెం గ్రామాల్లో మొక్కజొన్న పైర్లను ఏడీఏ వ్యవసాయాధికారులతో కలసి పరిశీలించారు. కత్తెర పురుగు పైరు మొదిటి దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఏడీఏ సూచించారు. కార్యక్రమంలో ఏవో రామ్మోహన్‌రెడ్డి, హేమవర్దిని, లావణ్య, ఆదర్శ గ్రామ రైతులు పాల్గొన్నారు.

నల్ల బర్లీ కొనుగోలును ప్రారంభించాలి



తహసీల్దార్ సింగారావుకు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘ నాయకులు

పంగులూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : నల్ల బర్లీ పొగాకు కొనులగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించి వెంటనే కొనుగోలును ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రైతు సంఘం ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై తహసీల్దార్ సింగారావుకు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ ఏడాది రైతులు బర్లీ పొగాకుఉ అధిక విస్తీర్ణంలో సాగు చేశారని, అందులో నల్లబర్లీ సాగు అధికంగా ఉందని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయిణి వినోద్‌బాబు అన్నారు. కంపెనీలు నల్లబర్లీ కొనులగోలు చేపట్టక పోవడంతో పొగాకు బేళ్లు ఇళ్లవద్దే మగ్గి పోతున్నాయన్నారు. లక్షలాది రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేసిన రైతులు కంపెనీలు నల్లబర్లీ కొనుగోలు చేస్తాయో లేదా అనే ఆందోళనలో ఉన్నారని, ఈ దుస్థితిని సొమ్ము చేసుకునేందుకు దళారులు చూస్తున్నారన్నారు. రైతులు పండించిన మొక్కజొన్న, శనగ, మిర్చికి గిట్టుబాటు ధరలేని పరిస్థితి నెలకుందన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ప్రభుత్వం పొగాకు రైతులు ఎదుర్కొంటున్న దుస్థితిని గుర్తించి కొనుగోలుకు తగిన చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తలపనేని రామారావు, తానికొండ సుధాకర్, మానం హరిబాబు, నందవరపు జాన్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సాగునీరు, రైతుల సమస్యలు పరిష్కరించండి

- గత వైసీపీ రివర్స్ టెండరింగ్‌తో ఒరిగిందేమీ లేదు
- అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే కొండయ్య



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గం పరిధిలోని సాగునీటి సరఫరా, రైతుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గుంటూరు కెనాల్ నుంచి సాగుకు అందుతున్న నీటికి సంబంధించిన సబ్ కెనాల్స్ దెబ్బతిన్నట్లు సభ దృష్టికి తీసుకు వచ్చారు. తూటాకు పేరుకుపోయి సాగుకు రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన వివరించారు. దెబ్బతిన్న కాలువలను సాధారణ స్థితికి చేర్చడానికి నిధులు లేవన్నారు. అంతేకాకుండా గత వైసీపీ పాలకులు రివర్స్ టెండరింగ్‌తో రైతులకు ప్రయోజనం శూన్యమన్నారు. టీడీపీ కూటమి రాకతో ఇప్పటికే కొంతమేరకు రైతులకు సహాయం అందించినట్లు చెప్పారు. అయితే ఖరీఫ్‌కు చేరేలోగా నియోజకవర్గానికి అనుకూలంగా ఉన్న ఐదు ఎత్తుపోతల పథకాలకు మరమ్మతులు చేయాల్సి ఉన్నట్లు చెప్పారు. ఇవి సాధారణ స్థితికి చేర్చితే పట్టణానికి కూడా తాగునీరు అందించవచ్చని చెప్పారు. ఈ క్రమంలో ఆయా మరమ్మతులకు నిధులు కేటాయించి రైతులకు సహకరించాలని కొండయ్య అసెంబ్లీలో మాట్లాడారు.

తీరనున్న తాగునీటి సమస్యలు

నియోజకవర్గం ప్రజలకు ఇకపై తాగునీటి సమస్యలు ఉండవని ఇది శుభ పరిణామమని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. చీరాలలో తాగునీటి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో సానుకూలంగా స్పందించి బుధవారం జలజీవన్ మిషన్ ద్వారా చీరాల పరిధిలో 18 వర్క్‌లకు రూ.6.10 కోట్లు, వేటపాలెంలో 16 వర్క్‌లకు రూ.4.62 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

బోగస్ మస్టర్‌లు వేస్తే కఠిన చర్యలు

- డ్వామా పీడీ విజయలక్ష్మి
- మూడు గ్రామాలలో ఉపాధి పనుల తనిఖీ
- కొద్ది రోజులుగా సిబ్బందిపై ఆరోపణలు



ఉప్పుమాగులూరులో ఉపాధి పనులను తనిఖీ చేస్తున్న పీడీ విజయలక్ష్మి

బల్లికురవ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో జరుగుతున్న పనులకు రాకుండా వచ్చినట్లు బోగస్ మస్టర్లు వేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా డ్వామా పీడీ విజయలక్ష్మి హెచ్చరించారు. బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లో ఇటీవల పెద్ద ఎత్తున బోగస్ మస్టర్లు వేయాలని ఉపాధి సిబ్బంది క్షేత్ర సహాయకులపై ఒత్తిడి తెస్తున్నారని వచ్చిన వార్తలు, మస్టర్ల విషయమై సిబ్బంది మధ్య వాదనలు చోటు చేసుకున్నాయి ఈ పరిస్థితుల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ ఆదేశాల మేరకు రెండు రోజుల కిందట బల్లికురవ మండలానికి స్టేట్ విజిలెన్స్ అధికారులు వచ్చి సిబ్బందిని విచారించారు. వారి ఇచ్చిన నివేదికల మేరకు బుధవారం మండలం ఉప్పుమాగులూరు, బల్లికురవ గ్రామాలకు పీడీ, కూకట్లపల్లి గ్రామానికి జిల్లా విజిలెన్స్ అఫీసర్ శోభన్ వచ్చి కూలీలు చేస్తున్న పనులను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈసందర్భంగా మూడు గ్రామాలలో క్షేత్ర సహాయకుల వద్ద ఉన్న ఫోన్లను నిలుపుదల చేసి మస్టర్‌లను చెక్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడైనా కూలీలు పనులకు రాకుండా వచ్చినట్లు మస్టర్ వేస్తే క్షేత్ర సహాయకులపై చర్యలు తప్పవన్నారు. అలానే ఉపాధి పనులను పర్యవేక్షించే సిబ్బంది ప్రతి రోజూ పనులను పరిశీలించాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా పనులలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పీడీ అన్ని గ్రామాల క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు లక్ష్యం మేరకు కూలీలకు పనులు కల్పించాలన్నారు. రోజు కూలి రూ.300 తగ్గకుండా పనులు చేయాలన్నారు. సిబ్బంది నగదు కోసం ఒత్తిడి తెస్తే తమకు ఫిర్యాదు చేయాలన్నారు. ఒక్కో గ్రామంలో 15 ఫారం పాండ్సును ఏర్పాటు చేయాలని పీడీ సూచించారు. సమావేశంలో ఎంపీడీవో కుసుమకుమారి, ఏపీడీ కోటయ్యనాయక్ పాల్గొన్నారు.

యూత్ ఫెస్టివల్ పోటీల్లో విన్నర్స్‌గా సెయింట్ ఆన్స్ విద్యార్థులు



విజేతలను అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

చీరాల, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి యూత్ ఫెస్టివల్ వాలీబాల్ పోటీల్లో చీరాల సెయింట్ ఆన్స్‌కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. ఎస్ఆర్ఎం అమరావతి యూనివర్సిటీ వారు నిర్వహించిన పోటీల్లో సుమారు 25 జట్లు పోటీల్లో ఉండగా, వారితో తలపడి విజయం సాధించి రూ.30వేల నగదు బహుమతి సాధించారు. ఈక్రమంలో బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.జగదీష్, అన్నం శ్రీనివాసరావు, మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

8 నుంచి పీ-4పై సర్వే



ఎంపీడీవో కార్యాలయంలో పీ4 సర్వేపై సూచనలిస్తున్న ప్రత్యేకాధికారి అనంతరాజు

పంగులూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో పేదలను గుర్తించి వారిని ఆర్థికంగా శక్తిమంతులను చేసేందుకు ప్రభుత్వం అమలు చేయ తలపెట్టిన పీ-4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్, పార్టనర్ షిప్) కార్యక్రమంపై ఈ నెల 8 నుంచి 18 వరకు గ్రామాలలో సర్వే నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు తెలిపారు. పీ4 కార్యక్రమంపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో స్వరూపారాణి అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సంద్భంగా అనంతరాజు మాట్లాడుతూ సిబ్బంది గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి సర్వేచేయాలన్నారు. ఈ సర్వే ద్వారా ప్రధానంగా ధనవంతులు, పేదలను గుర్తించడంలో స్పష్టమైన అవగాహన వచ్చేలా నిర్వహించాలన్నారు. నిజమైన పేదలను గుర్తించి వారికి ప్రభుత్వం అమలు చేసే పథకాలు అందేలా చూడడం పీ4 ఉద్దేశమన్నారు. పట్టణంలో ఇంటి స్థలం ఉన్నా, పది ఎకరాల పొలంఉన్నా, కారు, ఫ్యాన్, టీవీ, ఫ్రిజ్ కలిగి ఉన్నవారిని ధనవంతులుగా గుర్తించాలని సూచించారు. ఇవేవీ వారినే పేదలుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సింగారావు, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బాలరాజేశ్వరి, ఈవోఆర్డీ సుమంత్, పీఆర్ హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు కె.హనుమంతరావు, కిషోర్‌కుమార్, శివయ్య, ఎంఈవో వీరాంజనేయులు, ఏపీఎం జ్యోతి ప్రసాద్, ఏపీవో సంతోషం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, వెల్‌ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా సమగ్ర శిక్షా సీఎంవో శ్రీనివాసరెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలి

బల్లికురవ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేలా సిబ్బంది గ్రామాలలో ప్రత్యేక క్యాంపెయిన్ కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా సమగ్ర శిక్షా సీఎంవో శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల డ్రాప్ బాక్స్‌లు, పాఠశాలల సోషల్ ఆడిట్‌లపై పలు సూచనలు చేశారు. రానున్న విద్యా సంవత్సరం నుంచి విద్యాశాఖలో నూతన మార్పులు జరుగుతాయని విద్యార్థులకు అన్ని వసతులను అందిచేలా చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. సమావేశంలో ఎఎల్ఎస్ కోర్డినేటర్ సాగర్, ఎంఈవో రమేష్ పాల్గొన్నారు.

పోరాట యోధుడు సింగయ్య మృతి

అవినీతిపై సమాచార హక్కు చట్టం అస్త్రంతో యుద్ధం



సింగయ్య (ఫైల్)

అన్నంబొట్లవారిపాలెం (పర్చూరు), మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : సమాచార హక్కు చట్టమే అస్త్రంగా అవినీతిపై పోరాటం చేసిన అలుపెరగని యోధుడు చెన్నుపాటి సింగయ్య(86) బుధవారం మృతి చెం దారు. పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన సింగయ్య తెలుగుదేశం మండలపార్టీ అధ్యక్షుడిగా, మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆయన చివరి వరకు పనిచేసి అక్రమార్కులకు సింహ స్వప్నంగా నిలిచారు. ఎక్కడ అవినీతి జరిగినా అక్కడ సింగయ్య దర్శనం ఇచ్చేవారు. వైఎస్సార్ సీఎంగా ఉన్న సమయంలో జలయజ్ఞంలో జరిగిన అవినీతికి వ్యతిరేకంగా సింగయ్య హైకోర్టులో న్యాయపోరాటం చేశారు. అప్పట్లో ఈవిషయం సంచలనంగా మారింది. గత జగన్‌రెడ్డి పాలనలో రహస్య జీవోలు, తదితర అంశాలపై హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసి వైసీపీ పాలకులకు సంహ స్వప్నంగా మారారు. సమాజంలో ఎక్కడ అవినీతి జరిగినా దానిపై పోరాటం చేయడం ఆయన నైజం. ఎలాంటి లాభాపేక్ష లేకుండా తన సొంత ఖర్చులు పెట్టుకొని హైకోర్టులను ఆశ్రయించేవారు. సింగయ్య మరణం పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మజ్జిగ పంపిణీ అభినందనీయం



కొమ్మినేనివారిపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు మజ్జిగను పంపిణీ చేస్తున్న ఎంఈవో రమేష్

బల్లికురవ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వేసవిని దృష్టిలో పెట్టుకొని దాతలు మజ్జిగను పంపిణీ చేయడం అభినందనీయమని ఎంఈవో రమేష్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొమ్మినేనివారిపాలెం ఉన్నత పాఠశాలలో దాతలు కాకర్ల యజ్ఞనారాయణ, పోపూరి శ్రీను విద్యార్థులకు పరీక్షలు ము గిసే వరకూ మజ్జిగను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ఎం ఈవో రమేష్ ప్రారంభించగా హెచ్ఎం రామాంజనేయులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై వినతి

మార్టూరు, మార్చి5 (ఆంధ్రజ్యోతి) : రైతు సమస్యలపరిష్కారం చేయాలని కోరుతూ బుధవారం తహసీల్దారు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు తహసీల్దార్ టి ప్రశాంతికి వినతి పత్రం అందచేశారు. ఆ వినతిపత్రంలో స్వామినాథన్ కమిషన్ రిపోర్టు ప్రకారం ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం ధర పెంచి చట్టబద్ధం చేయాలని, రైతుల అప్పులు రద్దు చేయాలని, వైసీపీ హయాకంలో చేసిన రీసర్వే లోపాలను సరిదిద్దాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, బత్తుల హనుమంతరావు, గాడిపర్తి శివనాగేశ్వరరావు, తిరువీధుల భిక్షాలు పాల్గొన్నారు.

చలో విజయవాడను జయపద్రం చేయాలి

చినగంజాం, మార్చి 5(ఆంధ్రజ్యోతి) : ఆశా కార్యకర్తలు తమ డిమాండ్ల సాధన కోసం గురువారం చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.ప్రతాఎకుమార్ కోరారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆశాలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పీహెచ్ఎన్ కే.స్వర్ణలతకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్ ఆదిలక్ష్మి, సాయిసరస్వతి, బి.శారమ్మ, కే.రోహిణి, బి.జయమ్మ, ఎం.రాములమ్మ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గ్రానైట్ కార్మికుడి మృతి


మార్టూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : మార్టూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రానైట్ పరిశ్రమలో కార్మికుడు జారిపడి తలకు రాయి తగలడంతో మధ్యప్రదేశ్‌కు చెందిన సంపత్‌కుమార్ యాదవ్ (25) మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం అర్ధరాత్రి జరిగింది. బుధవారం అతని మృతదేహానికి శవ పంచనామా చేసి ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టమ్ నిర్వహించారు. అనంతరం అంబులెన్స్‌లో మధ్యప్రదేశ్‌కు తరలించారు. యాదవ్ సహచరుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎం.శేషగిరిరావు తెలిపారు.

పోస్టుమార్టం పూర్తి

మార్టూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలో మంగళవారం ఉదయం కొమ్మినేనివారిపాలెం, రామకూరు గ్రామాల మధ్య రోడ్డుపక్కన ప్రాణాలు పోగొట్టుకున్న మురకొండ సిసింద్రి అలియాస్ చిట్టిబాబు మృతదేహానికి బుధవారం ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. జె.పంగులూరు మండలం రామకూరు గ్రామానికి చెందిన చిట్టిబాబు ద్విచక్రవాహనంపై వస్తూ ప్రమాదవశాత్తూ రోడ్డు పక్కన మట్టికాలువలో పడి ప్రాణాలు పోగొట్టుకున్న విషయం విదితమే. అతని భార్య వెంకట శోభారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ సైదా తెలిపారు.

నేడు మద్యం దుకాణానికి డ్రా

పర్చూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఇంకొల్లు మండలంలో గౌడ కులస్థులకు కేటాయించిన మద్యం దుకాణానికి డ్రా జరుగనుంది. గురువారం ఉదయం 8గంటలకు బాపట్ల కలెక్టరేట్ ఆవరణలో పీజీఆర్ఎస్ హాలులో డ్రా తీయడం జరుగుతుందని ఆ శాఖ సీఐ భుజంగరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. షాప్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు తప్పక పత్రాలతో హాజరు కావాలని కోరారు.



అధ్యక్షా..

వీఎస్‌యూలో ఇంజనీరింగ్, ఫార్మా కాలేజీలు ఏర్పాటు చేయండి

- కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



నెల్లూరు (హరనాథపురం) : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలను ఏర్పాటు చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. బుధవారం ఆమె శాసనసభలో మాట్లాడుతూ వీఎస్‌యూలో టీచింగ్, నాన్ టీచింగ్ విభాగాలలో ఖాళీలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు 2వేల మంది విద్యార్థులు చదువుకుంటున్న ఈ విశ్వవిద్యాలయంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తులకు మంత్రి లోకేష్ సమాధాన మిస్తూ త్వరలోనే ఉన్నత విద్యా రంగంలో సమూల మార్పులు చేసి, సంస్కరణలు తీసుకొస్తామన్నారు. యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల కల్పన, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నియామకాలు చేస్తామని హామీ ఇచ్చారు.

సాగునీటి రంగానికి నిధులు కేటాయించండి

- ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల



ఉదయగిరి : సాగునీటి రంగానికి నిధులు కేటాయించాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అసెంబ్లీ సమావేశంలో కోరారు. తన నియోజకవర్గంలో ఉన్న ఏకైక జలాశయం పొన్నెబోయిన చెంచురామయ్య (గండిపాళెం) జలాశయానికి ప్రత్యేక ఖాతా కూడా లేదని, ఖాతా ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. అలాగే నియోజకవర్గంలో 149 చెరువుల కింద సుమారు 55 వేల ఎకరాల ఆయకట్టు ఉందనీ, ఏళ్ల తరబడి చెరువులు, తూములు, కాలువల మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఆయకట్టు భూములు బీళ్లుగా మారుతున్నాయని చెప్పారు. చెరువుల అభివృద్ధికి అత్యవసర నిధులు మంజూరుచేస్తే తూములు, కాలువలకు మరమ్మతులు చేయించి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

పాతవారికి కొత్త స్కీమ్‌లో అవకాశం ఇవ్వాలి

- కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కావలి : పాతహౌసింగ్ స్కీమ్ లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం కొత్త హౌసింగ్ స్కీమ్‌లో అవకాశం కల్పించి, ఇళ్ల నిర్మించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రతి ఇంటికి రూ.2.50 లక్షలు మంజూరు చేస్తూ, ఎస్టీలకు రూ.75,000, ఎస్సీ, బీసీలకు రూ.50.000లను అదనంగా అందచేస్తున్నదన్నారు. ఇళ్లు నిర్మించుకునే వారికి ఈ పథకం అనుకూలంగా ఉన్నా, గత ప్రభుత్వం ఇళ్లు నిర్మించకుండానే పలువురి ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించినట్లు టార్గెట్లు చూపించిందన్నారు. అయితే ఈ ప్రభుత్వంలో ఇళ్లు నిర్మించుకోవాలనుకునే వారికి ఆన్‌లైన్‌లో ఇళ్ల నిర్మాణం ప్రారంభమైనట్లు, వారిని అనర్హులుగా చూపిస్తోందన్నారు. గతంలో ఇళ్లు మంజూరయిన వారందరికీ ఈ కొత్త పథకంలో ఇళ్లు మంజూరు అయ్యేలా చూస్తే పేదలంతా ఇళ్ల నిర్మాణాలు చేపడతారని చెప్పారు.

కలుజులపై వంతెనలు నిర్మించండి

- రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



నెల్లూరు రూరల్ : తన నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాళెం, ములుముడి ప్రాంతాలలో చెరువు కలుజులపై వంతెనలు నిర్మించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పొట్టేపాళెం కలుజు వద్ద నెలకొన్న సమస్య సగం జిల్లాతో ముడిపడి ఉన్న సమస్య అన్నారు. ఇక్కడ వంతెన లేక ప్రజలు అవస్థలుపడుతున్నారని తెలిపారు. రూ.7 కోట్లు కేటాయిస్తే ఈ రెండు కలుజులపై వంతెనలు నిర్మించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం తన అభ్యర్థనను ఆచరణలోకి తీసుకోవాలని కోరారు.

నేడు ఏపీఎస్‌సీఎస్‌సీఎల్ ఎండీ రాక

నెల్లూరు (హరనాథపురం), (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్, ఎండీ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ గురువారం జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఆశాఖ అధికారులతో సమీక్ష జరిపి, బియ్యం సేకరణ తదితర అంశాల మీద వివరాలు సేకరిస్తారని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

భానుడి ఎఫెక్ట్!

భానుడు భగ్గుమంటున్నాడు. ఉదయం 11 గంటలకే ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. మండుతున్న ఎండలకు మధ్యాహ్నం 12 గంటలకల్లా నెల్లూరు నగరంలోని ప్రధాన కూడళ్లు బోసిపోతున్నాయి. మార్చిలోనే ఎండలు ఈవిధంగా ఉంటే ఇక ఏప్రిల్, మే నెలల పరిస్థితి ఎలా ఉంటుందోనని జనం ఆందోళన చెందుతున్నారు. బుధవారం కేవీఆర్ పెట్రోలు బంకు, ఆర్టీసీ కూడలి, గాంధీబొమ్మ కూడలి తదితర కూడళ్లు బోసిపోయాయి.

- స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి



నిత్యం రద్దీగా ఉండే కేవీఆర్ పెట్రోల్ బంకు కూడలి బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకే ఇలా..



బోసిపోయిన ఆర్టీసీ కూడలి ప్రాంతం

'ఉపాధి'లో అవకతవకలకు పాల్పడితే చర్యలు



పెరిగిన నిమ్మ ధర.. బస్తా రూ.8 వేలు

ప్రసన్నుడి హుండీ ఆదాయం

8 లో

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (గురువారం) : 6.20

సహరి (శుక్రవారం) : 5.02



లక్ష్యం.. చేరేదెలా!?

- ఈ నెలాఖరుతో ముగియనున్న ఆర్థిక సంవత్సరం
- మున్సిపాలిటీల్లో వసూళ్లుకాని పన్నులు
- ఏంచేయాలో దిక్కుతోచక అధికారుల మల్లగుల్లాలు

పురపాలక సంఘాల్లో ఆస్తి, నీటి పన్ను వసూళ లక్ష్యం గడువు ముంచుకొస్తోంది. ఆర్థిక సంవత్సరం ముగింపునకు ఇక 25రోజులు మాత్రమే ఉంది. ఈలోపు వంద శాతం పన్ను వసూలు చేయాల్సిందేనని ఉన్నతాధికారుల ఒత్తిళ్లతో మున్సిపల్ అధికారులు ప్రత్యక్ష చర్యలకు దిగుతున్నారు. బకాయిదారులకు జప్తు నోటీసులు జారీ చేయడంతోపాటు మున్సిపల్ సిబ్బంది ఇంటి కొళాయి కనెక్షన్ తొలగించే దిశగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

నెల్లూరు(సిటీ) : కార్పొరేషన్ పరిధిలో 1,43,633 అసెస్‌మెంట్ల ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం రూ.80.36 కోట్ల పాత ఇంటి పన్ను బకాయిలు, ఈ ఏడాది పన్ను మరో రూ.69.82 కోట్లు కలిపి రూ.150.18 కోట్లు వసూలు కావాల్సి ఉంది. ఈ మొత్తం వసూళ్లకు నూతన బృందాన్ని రంగంలోకి దింపినా ఆశించిన ఫలితాలు రావడంలేదు. రూ.69.82 కోట్లలో రెవెన్యూ విభాగం రూ.9.95 కోట్లు మాత్రమే వసూలు చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. దీన్నిబట్టి బకాయిల వసూళ్లకు ఆర్‌ఐలు పూర్తిగా ముఖం చాటే శారన్న ఆరోపణలకు బలం చేకూరుతోంది. పన్ను కట్టకుంటే కరెంట్, తాగునీటి కనెక్షన్లు కట్ చేస్తామంటూ సామాన్యులను బెదిరిస్తున్న అధికారులు, రూ. కోట్లు బకాయిలు ఉన్న ప్రభుత్వ భవనాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

● తక్కువ వ్యవధిలో సాధ్యమేనా?

ఈ ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను రూ.150.18 కోట్లు వసూళ్లు చేయాలన్నది రెవెన్యూ విభాగం పెట్టుకున్న లక్ష్యం. గడిచిన 11 నెలల్లో రూ. 54.48 కోట్లు మాత్రమే వసూలు చేసి సరిపెట్టుకున్నారు. మిగిలిన 25 రోజుల్లో రూ.95.6 కోట్లు వసూళ్లు చేయాలి. ఇది సాధ్యమేనా!? అనేది చర్చనీయాంశంగా మారింది.

● మంత్రి చెప్పినా..

పన్ను వసూళ్లలో అలసత్వం వద్దని హెచ్చరించిన పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఆస్తి పన్ను రూ.150.18 కోట్లు, నీటి పన్ను రూ.55.72 కోట్లలో కనీసం రూ.100 కోట్లు ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు వసూళ్లు చేయాలని ఆదేశించారు. మంత్రి చెప్పినట్లు ఈ 25 రోజుల్లో వంద కోట్లు వసూలు చేస్తారా.. అనేది ప్రశ్నార్థకంగా మారింది.

మిగిలిన మున్సిపాలిటీల్లో ఇలా..

● కందుకూరు : ఈ మున్సిపాలిటీలో వార్షిక పన్ను రూ.4.8 కోట్లు ఉండగా దీర్ఘకాల బకాయిలతో కలిపి రూ.9.5 కోట్లు ఈ ఏడాది వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో ఇప్పటివరకు రూ.4.2కోట్లు వసూళ్లయ్యాయి. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను వసూలు మరో కోటి రూపాయలు వరకు బకాయి ఉంది. ఈ నెలాఖరులోగా పన్నులరూపంలో మున్సిపాలిటీకి రూ.6కోట్ల వరకు రాబడి ఉంటుందని అంచనా అధికారులు వేస్తున్నారు. దీర్ఘకాలిక బకాయిలలో అత్యధికం మున్సిపాలిటీలో గతంలో ఉండి, అనంతరం పంచాయతీలుగా ఏర్పడి తిరిగి మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలకు సంబంధించిన బకాయిలుండగా వాటిని రద్దు చేయాలని ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఈ తరుణంలో పెండింగ్ బకాయిలు అధికంగా ఉంటున్నాయని అధికారులు చెబుతున్నారు.

● కావలి : ఈ పురపాలక సంఘం పరిధిలో పాత, కొత్త బకాయిలు మొత్తం రూ.17.5 కోట్లు వసూలు కావాల్సి ఉండగా కేవలం 7 కోట్ల రూపాయలు మాత్రమే వసూళ్లయ్యింది. ఇందులో ఈ ఏడాది ఆస్తి పన్ను రూ.9 కోట్లకు ఆరు కోట్లే వసూళ్లు చేశారు. మిగిలిన రూ.3 కోట్లను ఈ నెలఖరుకు వసూలు చేసేలా లక్ష్యం పెట్టుకున్నట్లు కమిషనర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. 11 నెలల్లో రూ.6 కోట్లు మాత్రమే వసూలు చేయగా 25 రోజుల్లో రూ.3కోట్లు ఎలా సాధ్యపడుతుందనే చర్చ జరుగుతోంది. కరెంట్ డిమాండ్ కాకుండా మరో రూ.7కోట్లు అరియర్స్ పన్నులు వసూలు చేయాల్సి ఉంది. వీటితో కలుపుకుంటే మొత్తం రూ.10 కోట్ల వరకు పన్నులు వసూళ్ల చేయాల్సి ఉంది. అయితే అరియర్స్‌లో సుమారు రూ.4కోట్ల వరకు ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు ఉన్నాయి. విశ్వోదయ సంస్థల భవనాలకు సంబంధించి రూ.2.5 కోట్లు అరియర్స్ ఉండగా అది కోర్టులో కేసు నడుస్తోంది. ఇక ప్రైవేట్ ఆస్తులకు సంబంధించి మరో రూ.10 లక్షలు కోర్టు పరిధిలో ఉంది.

● ఆత్మకూరు : మున్సిపాలిటీలో ఆస్తి, నీటి పన్ను రూ.4.27 కోట్లు వసూలు కావాల్సి ఉండగా రూ.2.75 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ఇంకా రూ.1.52 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఈ నెలాఖరుకు పూర్తిస్థాయి పన్నుల వసూళ్లకు అధికారులు రంగంలోకి దిగారు. పన్నులు వసూళ్లయితే మున్సిపల్ సిబ్బందికి వేతనాలు, విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి ఉంది. అయితే సకాలంలో పన్నులు వసూళ్ల కాకపోవడంతో జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఆత్మకూరు మున్సిపాలిటీ కొట్టుమిట్టాడుతోంది. సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ ప్రగతి సహకరించాలని అధికారులు మైకుల ద్వారా ప్రచారం చేస్తున్నారు.

● బుచ్చిరెడ్డిపాళెం : నగర పంచాయతీలో ఏడాదికి అరియర్స్‌తో కలిపి అన్ని రకాల పన్నులు రూ.4.30 కోట్లు వసూలు కావాల్సి ఉంది. ఇందులో ఇప్పటివరకు రూ.2.17 కోట్లు వసూలు కాగా వసూలు అయినట్లు కమిషనర్ బాలకృష్ణ తెలిపారు. ఇంకా రూ.2.13 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాదిలో ఇప్పటిదాకా రూ.25 లక్షలు అదనంగా వసూలైనట్లు కమిషనర్ తెలిపారు.

గృహ నిర్మాణ శాఖలో భోక్తలపై చర్యలు

- ఇసుక తినేసినట్టు గుర్తించిన విజిలెన్స్
- ఓ ఏఈపై సస్పెన్షన్ వేటు
- రిటైర్డ్ ఈఈతో సహా పలువురికి షోకాజ్ నోటీసులు

నెల్లూరు (జడ్పీ, ఆంధ్రజ్యోతి): గత వైసీపీ హయాంలో గృహ నిర్మాణ శాఖలో జరిగిన అవినీతి, అక్రమాలపై చర్యలు ప్రారంభమయ్యాయి. కొంతమంది అధికారులు, కాంట్రాక్టర్లపై ఫిర్యాదులు అందడంతో కూటమి ప్రభుత్వం విజిలెన్సు విచారణకు ఆదేశించింది. దీంతో విచారణ చేపట్టిన అధికారులు నెల్లూరు రూరల్ నియోజక వర్గంలోని జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.34.5 లక్షల మేర ఇసుక దోపిడీ జరిగినట్లు గురించారు. జగనన్న ఇళ్ల పేరుతో తోలిన ఇసుక మధ్యలోనే మాయమైపోయింది. ఈమేరకు నివేదికను హౌసింగ్ ఎండీకి పంపగా, సిటీ ఏఈగా పనిచేస్తున్న మధుసూదన్‌రావును సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే నెల్లూరుతోపాటు మనుబోలు జగనన్న లేఅవుట్లలోనూ ఇసుక అక్రమాలు జరిగినట్లు విజిలెన్సు విచారణలో తేలింది. మనుబోలు మండలంలో దాదాపు రూ.16లక్షల విలువైన ఇసుక దోపిడీకి గురైనట్లు గుర్తించారు. దీంతో బాధ్యులైన రిటైర్డ్ ఈఈ నాగరాజు, గతంలో డీఈగా విధులు నిర్వహించి ప్రస్తుతం తిరుపతి ఇన్‌చార్జి పీడీగా పనిచేస్తున్న దయాకర్, గతంలో మనుబోలు ఏఈలుగా పని చేసిన రవికుమార్, సుబ్రహ్మణ్యంలకు షోకాజ్ నోటీసులు జారీచేసి అక్రమాలపై సమాధానం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో మిగిలిన అధికారుల్లో గుబులు మొదలైంది.

యువ శాస్త్రవేత్తలకు ఇస్రో ఆహ్వానం

పాఠశాల స్థాయిలోనే అంతరిక్ష విజ్ఞానం

'యువికా' పేరుతో 14 రోజుల శిక్షణ

23 వరకు దరఖాస్తుల ఆహ్వానం



నెల్లూరు (విద్య), మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఇస్రో సువర్ణావకాశం కల్పిస్తోంది. అంతరిక్ష పరిజ్ఞానం తెలుసుకునేందుకు, ఉపగ్రహాల ప్రయోగాలను చూపేందుకు, శాస్త్రవేత్తలతో మాట్లాడేందుకు ఇస్రో యువ విజ్ఞాన కార్యక్రమానికి (యువికా) ఆహ్వానం పలుకుతోంది. ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవగా, ఈనెల 23వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖాధికారులు తెలిపారు. ఏడు ఇస్రో కేంద్రాల్లో రెండు వారాల రెసిడెన్షియల్ కోర్సుగా యువికా కార్యక్రమం నిర్వహిస్తారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తరువాత ఎంపిక చేసిన జాబితాను ఏప్రిల్ 7వ తేదీన విడుదల చేస్తారు. ఎంపికైన విద్యార్థులకు మే 19 నుంచి 30వ తేదీ వరకు యువికా కార్యక్రమం ఉంటుంది. 14 రోజులపాటు ఇస్రోకు చెందిన స్పేస్ సెంటర్లలో విద్యార్థులు పర్యటిస్తారు. అక్కడ వివిధ అంశాలపై శిక్షణ, శాస్త్రవేత్తలతో ముఖాముఖి మాట్లాడే అవకాశం ఉంటుంది. అంతరిక్షంలో సాధిస్తున్న ప్రగతి సవాళ్ల, శాస్త్రవేత్తలు కావాలంటే ఏం చేయాలన్న అంశాలతోపాటు ప్రయోగశాలల సందర్శన, నిపుణులతో చర్చాగోష్టి వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు.

● అర్హతలు ఇవే..

'యువికా' కార్యక్రమానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు కొన్ని అర్హతలు నిర్ణయించారు. 8వతరగతిలో ఉత్తమ విద్యా ప్రమాణాలు ఉండటంతోపాటు కనీసం 50శాతం మార్కులు ఉండాలి. గడిచిన మూడు సంవత్సరాల్లో వారు చదివే పాఠశాల జిల్లా లేదా రాష్ట్రస్థాయిల్లో ఎక్కువ స్థాయిలో సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటారు. అదేవిధం గా క్రీడాపోటీల ర్యాంకింగ్‌లు, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్‌లలో సభ్యులుగా ఉన్న విద్యార్థులకు 5శాతం వెయిటేజి, గ్రామీణ పాఠశాలల విద్యార్థులకు 15శాతం వెయిటేజీ ఇవ్వనున్నారు.

● ఖర్చులన్నీ ఇస్రోవే..

ఎంపికైన విద్యార్థులకు ప్రయాణం, వసతి, బోర్డింగ్, కోర్స్ సామగ్రికి సంబంధించిన ఖర్చులనీ ఇస్రోనే భరిస్తుంది. విద్యార్థులకు అంతరిక్ష సాంకేతికత, అంతరిక్ష శాస్త్రం, అంతరిక్ష విజ్ఞానం అందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. సైన్స్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ కెరీర్‌లలో వారిని ప్రోత్సహించేందుకు 'యంగ్‌గా వారిని పట్టుకోండి' అనే థీమ్‌తో జరిగే ఈ కార్యక్రమానికి విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జీటు॰.జౌరి.జీ వెబ్‌సైట్‌లో ఈ నెల 23వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి. దీనిపై ఇప్పటికే జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు పూర్తి సమాచారం అందచేశామని విద్యాశాఖాధికారులు తెలిపారు.

- ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో నిబంధనల ఉల్లంఘన
- నెట్‌వర్క్ ఆసుపత్రుల తీరుపై విమర్శలు
- 12 ఆసుపత్రుల గుర్తింపు.. కలెక్టర్ సీరియస్
- పేదలకు డబ్బు తిరిగివ్వాలని ఆదేశం

పరీక్షలు చేసి.. పైసలు కాజేశారు!



నెల్లూరు (వైద్యం), మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ఎన్టీఆర్ వైద్య సేవా పథకం నిబంధనలు ఖచ్చితంగా నెట్‌వర్క్ ఆసుపత్రు లు పాటించాలి. అయితే జిల్లా లోని ఆ నెట్‌వర్క్ పరిధిలో ఉన్న ఆసుపత్రులలో చాలావరకు నిబంధనలు గాలికొదిలేశారన్న విమర్శలు ఉన్నాయి. నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా అది కాగితాలకే పరిమితం అవుతోంది. చాలా నెట్‌వర్క్ ఆసుపత్రులలో ఎన్టీఆర్ వైద్యసేవలు సరిగ్గా అందడం లేదని గుర్తించిన అధికారులు అలాంటివాటిపై కొరడా ఝుళిపించారు. 12 నెట్‌వర్క్ ఆసుపత్రులు నిబంధనలు పాటించకుండా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తిం చారు. ఆయా నెట్‌వర్క్ ఆసుపత్రుల నుంచి రోగులకు రావాల్సిన నగదు తిరిగి చెల్లించేలా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కోఆర్డినేటర్ సుధీర్‌కు మార్ చర్యలు తీసుకుంటున్నారు. మరోసారి తప్పు చేస్తే రోగులకు చెల్లించాల్సిన బకాయిలలో 10 రెట్లు వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

● ట్రస్ట్ డబ్బులు చెల్లిస్తున్నా..

జిల్లావ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ పరిధి లో 71 ఆసుపత్రులు ఉండగా, 3,225 వ్యాధులకు వైద్యసేవలు అందిస్తున్నారు. వీటిలో 30 ఆసుపత్రులలో అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు చేస్తున్నారు. మరో 3 ప్రభుత్వ ఆసుపత్రులలో పాటు 38 డెంటల్ ఆసుపత్రులు ఎన్టీఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ కింద ఉన్నాయి. అయితే, చాలా ఆసుపత్రులలో ట్రస్ట్ నిబంధనలు అమలు కావడం లేదు. రోగులు నెట్‌వర్క్ ఆసుపత్రులకు రాగానే ముందస్తు పరీక్షల పేరుతో అన్ని రకాల పరీక్షలు చేస్తున్నారు. ఇందుకయ్యే ఖర్చును కొన్ని సందర్భాలలో రోగులే ముందస్తు చెల్లించాల్సి ఉంటోంది. ఆ తర్వాత ఆయా పరీక్షలకు అయ్యే ఖర్చును ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో చేర్చి తిరిగి రోగులకు చెల్లిస్తారు. అయితే 12 ఆసుపత్రుల నిర్వాహకులు ఆ పరీక్షల నగదును కూడా తమ ఖాతాలో వేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఆఖరుకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సైతం రోగుల నగదును తిరిగి ఇవ్వలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. రోగుల నుంచి వేల రూపాయలు వసూలు చేసిన నెట్‌వర్క్ ఆసుపత్రులపై కలెక్టర్ ఆనంద్ మంగళవారం వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ వ్యవహారంపై అధికారులను నిలదీసి, వెంటనే ఆ నగదును రికవరీ చేసి రోగులకు అందజేయాలని సూచించారు.

రోగులకు తిరిగి చెల్లించేలా చర్యలు

వివిధ రకాల పరీక్షల పేరుతో వసూలు చేసిన నగదును తిరిగి రోగులకు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నాం. కలెక్టర్ ఆనంద్ నెట్‌వర్క్ ఆసుపత్రులకు హెచ్చరిక జారీ చేస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరిగితే వెంటనే మాకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. నెట్‌వర్క్ ఆసుపత్రులపై నిఘా విస్తృతం చేస్తాం. రెండవసారి తప్పు చేస్తే ఆయా నెట్‌వర్క్ ఆసుపత్రుల నుంచి 10 రెట్ల నగదు వసూలు చేస్తాం.



- డాక్టర్ సుధీర్‌కుమార్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్

న్యూస్ బాక్స్

ఇంటర్ పరీక్ష కేంద్రం తనిఖీ

లింగసముద్రం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదపవని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని స్క్వాడ్ అధికారి తనిఖీ చేశారు.బుధవారం ఉదయం 9.15 గంటలకు నెల్లూరు డీఎస్‌సీ కమిటీ సభ్యులు వేణు, సీనియర్ ఇంటర్ ఇంగ్లిషు పరీక్ష రాస్తున్న విద్యార్థులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ కే స్నేహలత తదితరులు ఉన్నారు.

ఎస్టీ కాలనీలో పారిశుధ్య పనులు



పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు

వలేటివారిపాలెం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): గ్రామంలోని ఎస్టీకాలనీలో బుధవారం పంచాయతీ కార్యదర్శి మురళీ పారిశుధ్య పనులు చేయించారు. ఆ ప్రాంతంలో డ్రైనేజీకి అడ్డుగా చెత్తచెదారంతో మురుగునీరు ముందుకు పోకుండా నిల్వ ఉండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి వచ్చింది.ఆయన వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శికి చెప్పి పనులు చేయించారు.

8న జూడో ఎంపికలు

ఉలవపాడు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా జూడో అసోషియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8న బాలబాలికలకు, మహిళలు, పురుషుల జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు జూడో అడహక్ సెక్రటరీ మురళీ ఒక ప్రకటనలో తెలిపారు. కరేడు జడ్పీ హైస్కూల్ మైదానం వెనుక ఉన్న జీఎం హాల్‌లో శనివారం ఎంపికలు జరుగుతాయన్నారు. జూనియర్ విభాగంలో పాల్గొనే విద్యార్థులు 2002 నుంచి 2010 మధ్య పుట్టినవారై ఉండాలన్నారు. మహిళలకు, పురుషులు వయసుతో నిమిత్తం లేకుండా పోటీల్లో పాల్గొవచ్చునన్నారు. వివరాలకు 89190 36160 నంబరుకు సంప్రదించాలన్నారు.

అల్లూరులో వరి కోతలు



వరి కోస్తున్న యంత్రం

అల్లూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలో రబీ సీజను వరికోతలు ప్రారంభమయ్యాయి. మండలంలో అధికారికంగా, అనధికారికంగా దాదాపు 40 వేల ఎకరాల్లో వరిసాగు చేస్తుంటారు. ఈ సీజనులో ఆశాజనకంగా ధాన్యం దిగుబడులు ఉన్నాయి. మండలంలో దాదాపుగా 60 శాతం మంది రైతులు బీపీటీ 5204 రకం సాగు చేపట్టారు. కెఎన్‌ఎం 1638 రకం దాదాపు 30 శాతం మంది రైతులు సాగు చేశారు. దిగుబడులు కొంత నిరాశను మిగిల్చినప్పటికీ ధరలు తీవ్ర నిరాశకు గురిచేశాయి.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



బోధనను పరిశీలిస్తున్న ఎంఈవో-2 ఆనందరావు

కొండాపురం, మార్చి5(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈవో-2 ఆనందరావు అన్నారు. మండలంలోని నేకునాంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఐఎఫ్‌బీ ప్యానల్ ద్వారా జరుగుతున్న బోధనను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధం చేయాలన్నారు. అనంతరం తూర్పుపాలెం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో నేకునాంపేట జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం. మారుతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కళ్లద్దాల పంపిణీ



కళ్లద్దాలు అందుకున్న విద్యార్థులతో వైద్యాధికారి వెంకటసుబ్బయ్య

కలిగిరి, మార్చి5(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుమ్మరకొండూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం సుమారు 100 మంది విద్యార్థులకు జలదంకి మండలం గట్టుపల్లి పీహెచ్‌సీ నేత్రవైద్యాధికారి కే. వెంకటసుబ్బయ్య కంటి పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలోని ఐదుగురు విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి కళ్లద్దాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎమ్.ఉమామహేశ్వర శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడులో ప్రధాన రోడ్డు కబ్జా !

- అంగళ్లు, తోపుడు బండ్లతో రద్దీగా ట్రంకురోడ్డు
- ఖాళీ స్థలానికి రూ.వేలు అద్దె వసూలు చేస్తున్న వైనం
- కిలోమీటరు మేర ట్రాఫిక్ అంతరాయం
- చోద్యం చూస్తున్న పంచాయతీ, పోలీసు అధికారులు



ఉలవపాడులోని అంబేడ్కర్ బొమ్మ సెంటర్‌లో వాహనాల రద్దీ

ఉలవపాడు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పాత జాతీయ రహదారి ఇరువైపులా అంగళ్లు, పండ్లు, కూరగాయలు, కొబ్బరి బోండాల షాపులు, తోపుడు బండ్లతో కబ్జాకు గురైంది. విశాలమైన 60 అడుగుల రోడ్డు కలిగిన ట్రంకురోడ్డు ఇరువైపులా అంగళ్ల నిర్వాహకులు ఒకరిని చూచి ఒకరు ముందుకు జరుగుతూ రోడ్డు మార్జిన్ లేకుండా చేశారు. ఆటోలు, ద్విచక్ర వాహనాలు రోడ్డుపైనే ఆపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాయంత్రం నాలుగు మొదలైన ట్రాఫిక్ రాత్రి 10గంటల వరకు వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. అంబేడ్కర్ బొమ్మ సెంటర్ మలుపు వద్ద ద్విచక్ర వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. పీవీ రావు విగ్రహం నుంచి దర్గా చెట్టు వరకు కిలోమీటరు మేరకు ప్రధాన రహదారికి ఇరువైపులా రోడ్డు మార్జిన్ కబ్జాకు గురైంది. ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులు ఎదురెదురుగా వచ్చినప్పుడు మార్జిన్ దిగడానికి ఆటోలు, బైక్‌లు నిలిపి ఉండటంతో ట్రాఫిక్ స్తంభించి పోయింది.

● ప్రభుత్వ స్థలంలో అద్దె దందా

ఉలవపాడులో అద్దె ఇళ్ల కంటే ట్రంక్‌రోడ్డు ఇరువైపులా ఖాళీ స్థలానికి అద్దె రేటు ఎక్కువ. రోడ్డుకు ఇరువైపులా భవనాల యజమానులు వ్యాపారాల నిమిత్తం అద్దెకు రూములు ఇస్తుంటారు. ప్రధాన రహదిరికి ఇరువైపులా పంచాయతీ మురుగు కాలువ నిర్మాణం హద్దును చూపిస్తుంది. డ్రైనేజీ దాటిన తరువాత ఉన్న ఖాళీ స్థలం ఆర్‌అండ్‌బీకి చెందింది. అయితే ట్రంకు రోడ్డు మార్జిన్ వరకు ఖాళీ స్థలం తమదే అన్నట్లు ప్రధాన రహదిరిపై ఇళ్ల యజమానులు టిఫిన్, కొబ్బరిబొండాలు, పండ్ల దుకాణాలు, స్వీట్ షాపులు, కూరగాయ అంగళ్లు, పానీపూరి, న్యూడీల్స్ వంటి తోపుడుబండ్ల వ్యాపారుల నుంచి నెలకు గరిష్ఠంగా రూ.6వేలు అద్దెకు వసూలు చేస్తున్నారు. ఈ రకంగా ఏళ్ల తరబడి ఆర్‌అండ్‌బీ ఖాళీ స్థలానికా లక్షల్లో అల్పాదాయం పొందుతున్నారు. ఇంత జరుగుతున్నా తమకేమి పట్టనట్లుగా పంచాయతీ అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలి : జేసీ కార్తీక్



కావలి మండలం గౌరవరం ధాన్యం కొనుగోలు కేంద్రంలో అధికారులతో మాట్లాడుతున్న జేసీ కార్తీక్

కావలి రూరల్, మార్చి5(ఆంధ్రజ్యోతి): రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని జేసీ కే. కార్తీక్ పేర్కొన్నారు. కావలి మండలం గౌరవరంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ బయట మార్కెట్ కంటే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పుట్టి రూ.19, 720తో కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యంలో తేమశాతం 23 నుంచి 24 శాతం ఉండటం వల్ల, ధాన్యం ఆరబోతకు కల్లాలు లేనందున ధాన్యాన్ని బయట మార్కెట్‌లో అమ్ముతున్నామని రైతులు జేసీ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన తేమశాతం విషయంలో రైతులకు కొంత వెసులుబాటు కల్పిస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరును పరిశీలించి, ధాన్యం అమ్మకాలపై అవగాహన కల్పిస్తుండాలని వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. అనంతరం మద్దూరుపాడులోని సివిల్ సప్లయ్ గోదాములను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. పట్టణంలోని 8వ నెంబరు రేషన్ దుకాణంలో నిత్యావసర వస్తువుల స్టాకును పరిశీలించి, ఎండీయూ వాహనంలోని సరుకులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వంశీక్రిష్ణ, ఏడీఏ నాగరాజు, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఏవో లలిత, పలు గ్రామాల రైతులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● రైతులకు అవగాహన కల్పించాలి

బిట్రగుంట, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన కల్పించాలని జేసీ కార్తీక్ అన్నారు. బోగోలు మండలం చెంచులక్ష్మీపురంలోని పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో అన్నీ కచ్చితంగానూ, సిద్ధంగానూ ఉండాలని సిబ్బందికి సూచించారు. బయట మార్కెట్‌లో దళారులు పుట్టి రూ.18,200 కు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, నష్టమైనా శ్రమపడకుండా రైతులు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని స్థానిక రైతు గోవర్థన్‌రెడ్డి జేసీ దృష్టికి తీసుకుపోయారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు కలిగే లాభాలను సంబంధిత అధికారులు వివరించాలన్నారు. కార్యక్రమంలో కావలి ఆర్డీవో వంశీకృష్ణ, డీటీ భరత్ కుమార్, ఏడీఈ నాగరాజు, ఏవో విజయలక్ష్మి, బోగోలు టీడీపీ ఇన్‌చార్జి సీహెచ్ వెంకటేశ్వర్లు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

● బోగోలులో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

బోగోలు మండలంలోని వివిధ పంచాయతీల్లో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు వ్యవసాయాధికారిణి విజయలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ బోగోలు - 3, 1, నాగులవరం, జక్కేపల్లి గూడూరు, తాళ్లూరు, కడనూతల, కోవూరుపల్లి, బిట్రగుంట, ముంగమూరు, జువ్వలదిన్నె, ఏనుగులబావి పంచాయతీల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో సాధారణ రకం ధాన్యం పుట్టి రూ.19,550, ఏ గ్రేడ్ రూ.19,720కు కొనుగోలు చేస్తామన్నారు.

ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి



లింగసముద్రం : బాల్య వివాహలపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త శైలజ, తదితరులు



వలేటివారిపాలెం : చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న సీడీపీవో శర్మిష్ఠ

వలేటివారిపాలెం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) గర్భిణీలు, బాలింతలు ప్రొటీన్లు ఎక్కువగా ఉండే పోషక పదార్థాలను తీసుకోవాలని కందుకూరు ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీవో శర్మిష్ఠ తెలిపారు. మండలంలోని చుండి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీపీవో మాట్లాడుతూ కేలరీలు ఎక్కువగా ఉండే విత్తనాలు, చిరుధాన్యాలు, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. తదుపరి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. గర్భిణీలకు సీమంతాలు చేసి పండ్లు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, కార్యకర్తలు జ్యోతి, రాజ్యలక్ష్మి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

● బాల్య వివాహలపై అవగాహన

లింగసముద్రం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): కిశోర బాలికలకు బాల్య వివాహలపై మండలంలోని పెదపవని సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించారు.బుధవారం పెదపవని అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈడేను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల గురించి, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ పురుషోత్తమ్, అంగన్‌వాడీ నాయకురాళ్లు శైలజ, శాంతి, రాజేశ్వరి, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేపు కావలిలో జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

కావలి,మార్చి5(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 3 గంటలకు స్థానిక మినీస్టేడియంలో కబడ్డీ సబ్‌జూనియర్ బాల, బాలికల జట్ల ఎంపిక నిర్వహించనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీ వెంకటేశ్వర్లు, వీ. శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు 2009 మార్చి3 తర్వాత జన్మించి, 55 కిలోల లోపు బరువు కలిగి ఉండాలన్నారు. ఎంపికైన జట్లు వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలో ఈనెల 14,15,16 తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పూర్తి వివరాలకు 94405 03548, 92989 50860 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సునీల్‌కుమార్ సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసన

కందుకూరు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్‌పై అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మాల ఉద్యోగుల సంఘం, మాలమహానాడు లిబరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కందుకూరులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం సెంటర్‌లో నిర్వహించిన నిరసనలో ఎల్. బ్రహ్మయ్య, పాలేటి కోటేశ్వరరావు, బొక్క వెంకటేశ్వర్లు, డీసీహెచ్ మాలకొండయ్య, బుద్ధకోటి తదితరులు మాట్లాడుతూ సునీల్‌కుమార్‌ను విధుల్లోకి తీసుకుని, డీజీపీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆలయానికి శంకుస్థాపన

కందుకూరు, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తూర్పుసాలిపాలెంలో పల్నాటి వీర్ల అంకమ్మ ఆలయ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. అనుమల వెంకటశరత్‌బాబు, కార్తీక్‌శాంతి దంపతులు భూమిపూజ నిర్వహించగా, ఆలయ శిల్పులు మాట్లాడుతూ పూర్తిరాతికట్టడంతో ప్రాచీన ఆలయాలకు దీటుగా పల్నాటి వీర్ల అంకమ్మ ఆలయాన్ని నిర్మిస్తామన్నారు.

'ప్రకాశం'లో డ్రోన్లు, స్మార్ట్ హెల్మెట్ల రూపకల్పన



స్మార్ట్ హెల్మెట్, డ్రోన్లను రూపొందించిన విద్యార్థులు, డీన్‌ను అభినందిస్తున్న కరస్పాండెంట్ కంచర్ల రామయ్య

కందుకూరు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): శాస్త్రసాంకేతికతను వినియోగించుకుని ప్రజలకు ఉపకరించే పరికరాలను తయారుచేసేందుకు ఆసక్తి చూపుతున్న విద్యార్థులను, వారిని ప్రోత్సహిస్తున్న డీన్ డాక్టరు ఎం. లక్ష్మణరావును కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అభినందించారు. కళాశాల విద్యార్థులు రూపొందించిన స్మార్ట్ హెల్మెట్, డ్రోన్ ప్రాజెక్టులు పలు పోటీల్లో బహుమతులు గెలుచుకున్న సందర్భంగా బుధవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు ఎరువులు, పురుగుమందులు పిచికారి చేసుకునేలా, అతితక్కువ బడ్జెట్‌తో డ్రోన్‌ను రూపొందించిన వైనాన్ని వారు ఆయనకు వివరించారు. అలాగే స్మార్ట్ హెల్మెట్‌కు కూడా ప్రజల నుంచి మంచి ఆదరణ ఉన్నట్లు తెలిపారు.

జీ.మేకపాడులో 'పొలం పిలుస్తుంది'



కందిపైరును పరిశీలించి నూర్పిళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచనలిస్తున్న ఏవో రాము తదితరులు

కందుకూరు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని జీ. మేకపాడులో బుధవారం మండల వ్యవసాయాధికారి వీ. రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించుకోవటం ద్వారా గిట్టుబాటు ధర పొందాలని కోరారు. జీ. మేకపాడులో అధిక విస్తీర్ణంలో సాగుచేసి ఉన్న కందిపైరును పరిశీలించి నూర్పిళ్లలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై సూచనలిచ్చారు. రైతులంతా తక్షణం తాము ఈ క్రాఫ్ చేయించుకోవాలని కోరారు.

కారు ఢీకొని వృద్ధుడి మృతి

● మరొకరికి గాయాలు

వలేటివారిపాలెం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అయ్యవారిపల్లె జాతీయ రహదారిపై బుధవారం ఉదయం కారు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు, అయ్యవారిపల్లెకు చెందిన గుడిమిట్ల పెద మాలకొండయ్య (75) ఇంటి దగ్గర నుంచి బస్టాండు సెంటరుకు టీ తాగేందుకు వస్తున్నాడు . అదే సమయంలో వలేటివారిపాలెం నుంచి మొగిలిచెర్ల వెళ్తున్న కారు వేగంగా వచ్చి మాలకొండయ్యను ఢీకొంది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా లింగసముద్రం మండలం మొగిలిచెర్లకి చెందిన పవని నాగేంద్రప్రసాద్ కారును హైవేలో వేగంగా డ్రైవింగ్ చేస్తూ అయ్యవారిపల్లె బస్టాండు సెంటరులో ముందుగా కుమ్మరి వెంకటేశ్వర్లును ఢీకొన్నాడు. వెంకటేశ్వర్లు గాయాలతో పడిపోయాడు. అప్పటికీ కారు కంట్రోల్ కాక నిలబెట్టి ఉన్న మోటారుబైకును ఢీ కొట్టడంతో అది నుజ్జునుజ్జు యింది. అనంతరం పెద్దమాలకొండయ్యను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ మరిదినాయుడు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పెదమాలకొండయ్య మృతదేహం

9 నుంచి వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు



గోడపత్రికలు అవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కావలిటౌన్, మార్చి5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కచ్చేరిమిట్టలో వెలసి ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 9 నుంచి ప్రారంభం అవుతాయని ఆలయ కమిటీ సభ్యులు అన్నవరం వెంకటసత్యనారాయణ, తిరివీధి బ్రహ్మయ్య తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో వారు విలేకరులతో మాట్లాడారు. 9న అంకురార్పణ, 10న ధ్వజారోహణ, శేషవాహనసేవ, 11న హంసవాహనసేవ, 12న సింహవాహనసేవ, 13న హనుమంతసేవ, 14న గురుడ సేవ, 15న శ్రీవారి కల్యాణం, గజవాహన సేవ, 16న అశ్వవాహనసేవ, 17న ఏకాంత సేవ నిర్వహించనున్నట్లు వారు వివరించారు. అనంతరం వారు బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బుర్రా శేషాచార్యులు, కమిటీ బాధ్యులు తిరివీధి ప్రసాద్, అన్నవరం హనుమకుమార్, ఎస్ హరిబాబు, కే. బాబు, వాసు పాల్గొన్నారు.

అంతిమ సంస్కారం మంచి పద్ధతి



పశుపక్ష్యాదులకు అంతిమ సంస్కారాన్ని నిర్వహిస్తున్న డివిజన్ అధికారిణి మాధవీలత తదితరులు

బిట్రగుంట, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : మృతి చెందిన పశుపక్ష్యాదులను వదిలేయకుండా అంతిమ సంస్కారం చేయడం మంచి పద్ధతని, సామాజికంగా ఆరోగ్యకరమని కావలి డివిజన్ అధికారిణి మాధవీలత అన్నారు. బోగోలులోని చెత్తనుంచి సంపద తయారీ కేంద్రంలో జరుగుతున్న ప్రత్యేక శిక్షణకు బుధవారం ఆమె పరిశీలించారు. తడి, పొడిచెత్తను వేరు చేయడం, వర్మీ కంపోస్టు తయారు చేసే పద్ధతి, రీసైకిలింగ్‌లను వివరించారు. పశుపక్ష్యాదుల దహనవాటిక నిర్వహణతో పాటు గ్రీనరీ పెంచే విధానంపై శిక్షణ ఇచ్చారు. బోగోలు కార్యదర్శి అబ్దుల్ జహీర్ జరిగిన ఈ కార్యక్రమంలో అల్లూరు ఎంపీడీవో రజనీకాంత్, ఈవోపీఆర్డీ పెంచల వీరేంద్ర, కార్యదర్శులు, గ్రీన్‌అబాసిడర్స్, గ్రీన్ గార్డ్స్ పాల్గొన్నారు.

'ఐలవ్‌యూ నెల్లూరు'ను జనాల్లోకి తీసుకెళ్తాం

● అన్నిచోట్ల బోర్డులు : నుడా చైర్మన్ కోటంరెడ్డి

నెల్లూరు(జడ్పీ), మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మన ఊరు, మన ప్రాంతాన్ని ప్రతి ఒక్కరు ప్రేమిస్తే అభివృద్ధికి దోహదమ వుతుందని, ఈ నేపథ్యంలో ఐలవ్‌యూ నెల్లూరు నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తా మని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. నుడా కార్యాలయంలోని అయన చాంబర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నెల్లూరు మీద తనకున్న ప్రేమతో గతంలో నుడా చైర్మన్ కాగానే అందరి సహకారంతో నెక్లస్ రోడ్డుకి శ్రీకారం చుట్టామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక నుడా నిధులు దోచుకుని చిన్నాభిన్నం చేశారని విమర్శించారు. మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సహకారంతో ఎన్టీఆర్ ఘాట్, నెక్లస్ రోడ్డును అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వ్యాపార సంస్థలు, ఇతర కార్యాల యాలపై ఐలవ్‌యూ నెల్లూరు బోర్డులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. అలాగే, ఎమ్మెల్యేల సహకా రంతో ప్రతి నియోజకవర్గంలో ఆ నియోజక వర్గం పేరుతో ఐలవ్‌యూ బోర్డుల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

సర్వే పనులు వేగవంతం చేయాలి



సర్వే ప్రగతిని తనిఖీ చేస్తున్న మోహనరావు

కలిగిరి, మార్చి5(ఆంధ్రజ్యోతి): మండలంలో జరుగుతున్న సర్వేను వేగవంతం చేయాలని జడ్పీ డిప్యూటీ సీఈవో జే.మోహనరావు పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి, ఇప్పటివరకు చేసిన సర్వే రిపోర్టును పరిశీలించారు. సర్వే పనులను వేగవంతంచేసి నిర్ణీత కాలంలో సమాచారాన్ని కంప్యూటరీకరణ చేయాలని ఎంపీడీవో ప్రత్యూషను కోరారు. ఈసందర్భంగా కలిగిరి-1, 2 సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపరిపాలనాధికారి జ్యోతిర్లక్ష్మి, దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ వీఏఏలు లేక ఇక్కట్లు

● అగచాట్లు పడుతున్న అన్నదాతలు



లింగసముద్రంలో ఏడాది నుంచి మూతపడిన రైతు సేవా కేంద్రం

లింగసముద్రం, మార్చి 5(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొన్ని గ్రామ సచివాలయాలకు రెగ్యులర్ గ్రామ వ్యవసాయ సహాయకులు(వీఏఏలు) లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. లింగసముద్రం -2 సచివాలయం, ఎర్రారెడ్డిపాలెం, తిమ్మారెడ్డిపాలెం, అన్నెబోయినపల్లి, చినపవని, పెదపవని -2, సచివాలయాలకు రెగ్యులర్ వీఏఏలు లేరు.ముఖ్యంగా లింగసముద్రం-2 సచివాలయంలో సుమారు ఏడాది నుంచి వీఏఏ లేకపోవడంతో ఈ కార్యాలయం తలుపులు తెరుచుకోలేదు.

● బదలీపై వెళ్లిన స్థానంలో కొత్త వారేరీ ?

ఇకపోతే కొందరు వీఏఏలు కూడా చాలా కాలం క్రితం బదిలీపై వెళ్లారు.దీంతో ఆ రైతు సేవా కేంద్రాల పరిస్థితి కూడా ఇలాగే ఉంది.ప్రస్తుతం ఉన్న ఐదుగురు వీఏఏలు, ఇద్దరు హార్టీకల్చర్ సహాయకులు రైతులకు సేవలు అందిస్తున్నారు.గత 10 రోజుల నుంచి రైతులు రైతు విశిష్ట సంఖ్య నమోదు కోసం రైతు సేవా కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు.అయితే రెగ్యులర్ వీఏఏలు లేని సచివాలయాల పరిధిలోని రైతులు ఇన్‌చార్జులుగా ఉన్న వీఏఏల వద్దకు వెళుతున్నారు.దీంతో రైతు సేవా కేంద్రాల్లో రైతుల రద్దీ ఎక్కువగా ఉంటోంది.ఈ కారణంగా విశిష్ట సంఖ్య నమోదులో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో రైతులు పడిగాపులు కాయాల్సి వస్తోందని వాపోతున్నారు.అయితే కొందరు వీఏఏలు తాము ఇన్‌చార్జులుగా ఉన్న సచివాలయాలకు వెళ్లి రైతులకు విశిష్ట సంఖ్య నమోదు చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఆయా సచివాలయాల్లో వీఏఏలను నియమించాలని రైతులు కోరుతున్నారు.

దోమలు లేని నగరంగా మారుస్తాం

● మంత్రి నారాయణ

నెల్లూరు (హరనాథపురం) మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : నగరాన్ని దోమలు లేని నగరంగా చేయడానికి రామిరెడ్డికాలువ, ఉయ్యాలకాలువకు శ్లాబు వేస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారా యణ తెలిపారు. బుధవారం నెల్లూరులోని కలెక్టర్ తిక్కన భవన్‌లో కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్‌లతో కలిసి అధికారులతో మంత్రి సమీక్షించారు. అనంతరం నారాయణ విలేకరులతో మాట్లాడుతూ ఇందుకోసం రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు చెప్పారు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగు నీటికి రూ.165కోట్లు నిధులు త్వరలో మంజూరు కాను న్నట్లుపేర్కొన్నారు. నగరంలోని అన్నీ పాఠశాలల్లో అత్యాధు నిక ఆటవస్తువులు ఏర్పాటు చేస్తున్నా మని, వీఆర్ హైస్కూ ల్‌ను మోడల్ స్కూల్‌గా తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ఈనెల 15నుంచి స్కూల్ ఆధునీకరణ పనులు ప్రారంభి స్తున్నట్లు చెప్పారు. నగరంలో ఒక్క స్కూల్‌ను కూడా మూసే ప్రసక్తే లేదని, ఏవైనా గత ప్రభుత్వం మూసివేసి వుంటే వాటిని తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో స్వీపింగ్ యంత్రాలను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. స్వీపింగ్ మిషన్లు, కాంపాక్టర్లు అందించి అన్నీ నగరాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ సమావేశంలో నెల్లూరు ఆర్డీవో వంశీకృష్ణ, అదనపు కమిషనర్ వై.ఓబు లేసు నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈలు దేశ్‌నాయక్, గంగాధర్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అధికారులు వెంకటలక్ష్మీ, శోభారాణి, మెప్మా పీడీ రాధ, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

నుడా ఆర్థిక లోటును భర్తీ చేస్తాం

ప్రతి నియోజకవర్గంలో ఎంఐజీ లేఅవుట్లు

చైర్మన్ కోటంరెడ్డి వెల్లడి

నెల్లూరు (జడ్పీ) : ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నెల్లూరు పట్టణాభివృద్ధి సంస్థ (నుడా)ను ఎంఐజీ లే అవుట్ల ద్వారా గట్టెక్కిస్తామని ఆ సంస్థ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. బుధవారం నగరంలోని నుడా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉన్నా ప్రతి నియోజవర్గంలో ఎంఐజీ లే అవుట్లు ఏర్పాటు చేయడం ద్వారా వంద ల కోట్ల నిధులు సమకూర్చుకోనున్నట్లు చెప్పారు. ఈ లే అవుట్లలోని ప్లాట్లను తక్కువ ధరకే ప్రజలకు అందించను న్నట్లు చెప్పారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ స్థలంలో ఎంఐజీ లేఅవుట్ల ఏర్పాటుకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డితో మాట్లాడినట్లు చెప్పారు. అయితే, ఫ్యాక్టరీపై ఉన్న కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే చెప్పారని అన్నారు. అలాగే నగరంలోని ఆత్మకూరు బస్టాండ్‌ను ఆ ప్రాంతానికి తరలించేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు నుడా సహకారంతో జిల్లాలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, ఏవో రాజు పాల్గొన్నారు.

మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(విద్య) : జిల్లాలోని 11 ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్స్) ల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో చేరడానికి విద్యార్థుల నుంచి ప్రవేశ పరీక్ష దర ఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు డీఈవో డాక్టర్ ఆర్ బాలాజీరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20న ఆయా ఆదర్శ పాఠశాలల్లో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు జరుగు తుందని తెలిపారు. ఆసక్తి గల వారు www.cse.ap.gov.in, www.apms.apcfms.in వెబ్‌సైట్‌లలో ఈనెల 31వతేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.



పెరిగిన నిమ్మ ధర.. బస్తా రూ.8 వేలు

పొదలకూరు, (ఆంధ్రజ్యోతి) : పొదల కూరు పట్టణంలోని నిమ్మ మార్కెట్ యార్డులో రెండు రోజులుగా నిమ్మ ధరలు అమాంతం పెరిగాయి. బస్తా (లూజు) కాయల ధర రూ.8వేలు పలికింది. కిలోల వంతున చూసుకుంటే రూ.70 నుంచి రూ.110 వరకు ధర ఉన్నట్లు వ్యాపారులు తెలిపారు. దీంతో రైతుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. ఈ ధరలు ఇంకా పెరుగుతాయని భావిస్తున్నారు. ఉష్ణో గ్రతలు పెరగడం వల్ల నిమ్మ వినియోగం ఇతర రాష్ట్రాల్లో పెరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీ మార్కెట్ ఒక్కసారిగా ఊపందుకు న్నట్లు వ్యాపారులు తెలిపారు. అయితే ప్రస్తుతం అందరి తోటల్లో కాయల్లేవు, ఉన్న రైతులకు మాత్రం మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంది.

ఆది దంపతులకు ఏకాంత సేవ

మూలస్థానేశ్వర ఆలయంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

నెల్లూరులోని భువనేశ్వరీ సమేత మూలస్థానే శ్వరస్వామికి బుధవారం రాత్రి ఏకాంత సేవ నేత్రపర్వంగా జరిగింది. ఉదయం విశేష అభిషేకాలు, రుద్ర హోమ పూర్ణాహుతి, కుంభహారతులు, పూలంగిసేవ జరిగాయి. రాత్రి ఏకాంత సేవ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. వీ కృష్ణారావు, పద్మావతి ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఆలయ ఈవో అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు. ఏకాంత సేవతో స్వామి వారి శివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

- నెల్లూరు (సాంస్కృతికం) ,(ఆంధ్రజ్యోతి)



నాసిరకంగా హైవే పనులు

కావలి నుంచి దుత్తలూరు వరకు జరుగుతున్న జాతీయ రహదారి (ఎన్‌హెచ్-16 బీజీ)పనులు నిబంధనల మేరకు జరగడంలేదు. పనులు ప్రారంభించి రెండేళ్లు అయినా ఇంకా పూర్తికా లేదు. కలిగిరి శివారు ప్రాంతం నుంచి పట్టణం లోకి జరుగుతున్న విస్తరణ పనులు నాసిర కంగా జరుగుతున్నాయి. లేయర్లుగా వేయా ల్సిన మట్టిలో నాణ్యత పాటించడంలేదనే విమర్శలు న్నాయి.క్యూరింగ్ చేయని ప్రాం తంలో వాహనాలు వచ్చే సమయంలో దుమ్ములేవడంతో పాఠశాలలు, దుకాణాలలోకి దుమ్ము చేరుతోంది. నాసిరకం మట్టి వాడిన ప్రదేశంలో నీరుపట్టగానే ఆ ప్రాంతం బురదమయంగా మారుతోంది. నిబంధనల మేరకు గ్రావెల్, కంకర మిశ్రమాన్ని వాడడం లేదని వాహనదారులు పేర్కొంటు న్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

- కలిగిరి, (ఆంధ్రజ్యోతి)





పశువ్యాధుల నివారణే లక్ష్యం

పాడిరైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. పాడి అభివృద్ధితోపాటు పాడి పరిశ్రమను ప్రోత్సహిస్తూ అనేక పథకాలను ప్రవేశపెడుతోంది. అందులో భాగంగానే పశువులకు వచ్చే వ్యాధులను నివారణే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తోంది. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద జిల్లాలో గాలికుంటు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఈ నెలాఖరు వరకు కార్యక్రమం నిర్వహిస్తోంది.



పశువులకు టీకాలు వేస్తున్న పవుసంవర్థక శాఖ వైద్యులు, సిబ్బంది

● గాలికుంటు, బ్రూసెల్లోసిస్‌లకు ఉచితంగా టీకాలు

● నెలాఖరు వరకు జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం అమలు

నెల్లూరు (వ్యవసాయం), మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో దాదాపుగా 57,774 తెల్ల పశువులు, 6,46,088 నల్ల పశువులు ఉన్నాయి. జిల్లాలో పాడిరంగంపై ఆధార పడి జీవిస్తున్న వారి కోసం కూటమి ప్రభుత్వం ఇప్పటికే గోకులాలు మంజూరుతోపాటు పశువులకు అవసరమైన పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకూ చర్యలు తీసుకుం టోంది. అందులో భాగంగానే పశువులకు వచ్చే వ్యాధుల నివారణకు ఉచితంగా టీకాలను అందిం చే కార్యక్రమం నిర్వహిస్తోంది. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలి కుంటు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగా పశువులు, దూడలకు అందిస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం మార్చి 1వతేదీ నుంచి ప్రారంభించగా 31వతేదీ వరకు నిర్వహిం చేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.


● గాలికుంటు వ్యాధి లక్షణాలు, నష్టం

ఈ వ్యాధి సోకిన పశువుల నోటి నుంచి తీగల మాదిరి చొంగ కారుతూ ఉంటుంది. తీవ్రమైన జ్వరం, నోరు, కాలి గిట్టల మధ్య పుండ్లు ఏర్పడతాయి. కొద్దిపాటి ఎండకు కూడా రొప్పడం, చూడిపశువులు ఈసుకు పోవడం ఈ వ్యాధి లక్షణాలు. కలుషితమైన గాలి, నీరు, మేత ద్వారా ఈ వ్యాధి సోకుతుంది. వ్యాధి సోకిన పశువు ద్వారా దాదాపు 90 శాతం పశువులకు ఈ వ్యాధి సంక్ర మించే అవకాశం ఉంది. పాలుతాగే దూడలలో మరణాలు సంభవించే అవకాశం ఉంది. నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోతాయి. ఈ వ్యాధి కారణంగా పాల దిగుబడిలో దాదాపు సగం పాలు తగ్గిపోతాయి.

● టీకా వల్ల లాభాలు

వ్యాధి సోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్ప త్తిని శాశ్వతంగా నివారించవచ్చు. వ్యాధి సోకిన మగ పశువుల్లో తగ్గే పని సామ ర్థ్యాన్ని పూర్తిగా అరికట్టవచ్చు. దూడల్లో మర ణాలు తగ్గించి ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగపడు తుంది. నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు తప్పని సరిగా ఈ టీకా వేయించాలి.

పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలి



జిల్లాలో గాలికుంటు, బ్రూసెల్లో సిస్ వ్యాధి నివారణ టీకాల కార్య క్రమం ముమ్మరంగా సాగుతోంది. 6.68 లక్షల గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, 18వేల బ్రూసె ల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయడమే లక్ష్యం గా పెట్టుకున్నాం. 4 నుంచి 5 నెలల దూడలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకా అంది స్తారు. 4 నుంచి 8నెలల లోపు ఆడ దూడలకు బ్రూసె ల్లోసిస్ టీకా అందించడం జరుగుతుంది. పాడిరైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- రమేష్ నాయక్, జిల్లా పశుసంవర్థకశాఖ జేడి

బ్రూసెల్లోసిస్ లక్షణాలు

బ్రూసిల్లా అబార్టస్ అనే బ్యాక్టీరియా వల్ల పశువులకు వ్యాపిస్తుంది. ఈ వ్యాధికి వైద్యం ఉండదని పశు వైద్యులు చెబుతున్నారు. పశువుల పొదుగు, జననేంద్రియాలను బ్యాక్టీరియా ఆశించడం వల్ల వ్యాధికి గురవుతాయి. ఈ వ్యాధికి గురైన పశువులకు గర్భ స్రావం జరుగుతుంది. ఈవ్యాధికి గురైన పశువుల పాల వల్ల ఇతర జంతువులకూ వ్యాప్తి చెందుతుంది. పాలను వేడి చేయకుండా తాగడం వల్ల మనుషులకు కూడా వ్యాప్తి చెందుతుంది. నెలల తరబడి తీవ్ర జ్వరం, కీళ్ల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. మగ పశువుల్లో వృషణాల వాపులు, కీళ్ల వాపు కనిపిస్తాయి. గుర్తించి వైద్య చికిత్స చేయించుకోవాలి. ఈవ్యాధి రాకుండా 4 నుంచి 8నెలల్లోపు ఉన్న ఆడ దూడలకు ఈ వాక్సిన్ ఉచితంగా అందిస్తున్నారు.

టీకా ఒక్కటే మార్గం

బ్రూసెల్లోసిస్ నివారణకు టీకా ఒక్కటే మార్గం. పశుసంవర్థకశాఖ ఆధ్వర్యంలో ఇంటి వద్దే మూడు విడతలుగా ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారు. 4 నుంచి 8 నెలలు వయస్సు కలిగిన పెయ్య దూడలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి. పాలను బాగా మరిగించి వినియోగించాలి. వ్యాధి బారిన పడ్డ పశువు మిగిల్చిన మేత, గర్భ స్రావ మట్టు, మాయ, పిండాలను గొయ్యి తీసి పూడ్చిపెట్టాలి.

ఇంటర్ పరీక్షలకు 23,821 మంది హాజరు

నెల్లూరు(విద్య), (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా బుధవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ పరీక్ష జరిగింది. జిల్లా వ్యాప్తం గా జన రల్ విభాగంలో 23,310 మందికి 22,877 మంది హాజరయ్యారు. ఒకేషనల్ విభాగం లో 986 మందికి 944 మంది హాజరయ్యారు. మొత్తంగా 23,821 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఆర్ఐవో డాక్టర్ ఏ శ్రీనివాసులు బాలాజీనగర్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బందికి ప్రశ్నపత్రాలు అందచేసి పలు సూచనలు చేశారు. ఆయన ఏడు కేంద్రా లను, డీవీఈవో 5, డీఈసీ 4, ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ 24 కేంద్రాలను తనిఖీ చేశాయి. బుధవారంతో లాంగ్వేజ్ పరీక్షలు పూర్తయ్యా యని, గురు వారం నుంచి గ్రూప్ సబ్జెక్ట్‌ల పరీక్షలు మొదలవుతాయని ఆర్ఐవో తెలిపారు.

ఓపెన్ ఇంటర్‌కు 2,777 మంది..

ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలకు బుధవారం జిల్లావ్యాప్తంగా 2,777 మంది హాజరైనట్లు డీఈవో డాక్టర్ ఆర్ బాలాజీరావు తెలిపారు. పరీక్షలకు మొత్తం 3,056 మంది దరఖాస్తు చేసుకోగా 279 మంది గైర్హాజరయ్యా రన్నారు.

పనితీరుని మెరుగు పరుచుకోండి

● విద్యుత్ ఎస్ఈ విజయన్



నెల్లూరు,(జడ్పీ), మార్చి 5(ఆంధ్ర జ్యోతి): వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా ప్రతి ఒక్కరు విధులు నిర్వర్తించాలని, అలసత్వాన్ని వీడి పనితీరు మెరుగు పరుచుకోవాలని విద్యుత్ అధికారులు, సిబ్బందిని ఎస్ఈ విజయన్ ఆదేశించారు. అయన చాంబర్ నుంచి బుధవారం డీఈ, ఏఈలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అణు గుణంగా పని చేస్తూ వినియోగ దారులకు సంతృప్తికరమైన సేవలు అందించాలన్నారు. స్తంభాలకు తీగలు అల్లుకోవడం, పగటిపూట విద్యుత్ దీపాలు వెలగటం వంటివి నివారిం చాలని సూచించారు. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెపై సంబంధిత లైన్‌మన్ ఫోన్ నెంబర్లు రాయాలన్నారు. ఎక్కడ విద్యుత్‌కి అంతరాయం వచ్చినా వెంటనే కార్యాలయానికి తెలియపరిచేలా ఫోన్ నెంబర్లని ఎక్కడికక్కడ ప్రచురించాలని ఆదేశించారు.

పకడ్బందీగా ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలు

● కావలిలో డీఈవో నాలుగు కేంద్రాల తనిఖీ



మాట్లాడుతున్న డీఈవో బాలాజీరావు

కావలి, మార్చి5 (ఆంధ్రజ్యోతి) ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంట ర్ పబ్లిక్ పరీక్షలను జిల్లాలో పక డ్బందీగా నిర్వహిస్తున్నట్లు డీఈవో ఆర్. బాలాజీరావు తెలిపారు. పట్ట ణంలో ఐదు కేంద్రాల్లో పరీక్షలు జరుగుతుండగా, వాటిలో నాలుగు కేంద్రాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. జడ్పీ బాలుర, బాలికల, పాతూరు మున్సిపల్ , 8వ వార్డు మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న పరీక్షలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం డిప్యూటీ డీఈవో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పరీక్షలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో నెల్లూరుతోపాటు కావలి, కందుకూరు, ఆత్మకూ రులోని 20 కేంద్రాలలో ఈ పరీక్షలు జరుగుతు న్నాయని చెప్పారు. ఈ కేంద్రాల్లో 10 సిటింగ్ స్క్వాడ్‌లు, 5 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు మరో 5 స్క్వాడ్‌లు నిత్యం తనిఖీలు చేస్తున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణపై వారికి శిక్షణ ఇచ్చామ న్నారు. కేంద్రంలోకి ప్రవేశించే టప్పుడే విద్యార్థులను తనిఖీలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఒకరి స్థానంలో మరొకరు రాసేందుకు వీలు లేకుండా, అలాంటి వారు ఉంటే వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయమని ఆదేశించామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఏ రోజు ఏ సెంటర్లకు వెళ్లేది గంటన్నర ముందు మాత్ర మే చెబుతామన్నారు. సిటింగ్ స్క్వాడ్‌లకు కూడా తరచూ సెంటర్లు మారుస్తుంటామని చెప్పారు. ఎక్కడైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడి నట్లు తగిన ఆధారాలతో దొరికితే విద్యార్థులతో పాటు ఇన్విజిలేటర్లు, సంబంధిత అధికారు లపై చర్యలు తీసుకుంటామన్నారు.

చికెన్‌గున్యా అనుమానిత ప్రాంతాల్లో ప్రత్యేక పరిశీలన

నెల్లూరు (వైద్యం), మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు నగ రంలోని చాకలివీధి ఆరోగ్య కేంద్రం పరిధిలో చికెన్‌గున్యా అనుమానిత ప్రాంతాల్లో మలేరియా నివారణ విభాగం వైద్య బృందం బుధవారం ప్రత్యేక పరిశీలన చేపట్టింది. ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించింది. చికెన్‌గున్యా కేసులు లేవని నిర్ధారించుకున్న అధికారులు స్థానికులకు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఇంటిలో నీటినిల్వలు ఉంచుకోవద్దని మలేరియా జిల్లా అదనపు అధికారి నాగార్జున హెచ్చరించారు. దీని వల్ల దోమల లార్వా పెరిగే అవకాశం ఉందని, వెంటనేనీటిని ఒలకబోయాలని సూచించారు. అనంతరం ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.



నీటినిల్వలను పరిశీలిస్తున్న వైద్యాధికారి నాగార్జున, వైద్య సిబ్బంది

నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ



నెల్లూరు (హరనాథపురం), మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : బీసీ సం క్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆ శాఖ జిల్లా అధికారి వెంకట లక్ష్మమ్మ తెలి పారు. బుధవారం ఆమె కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టళ్లలో 551 మంది 10వ తరగతి విద్యార్థులున్నారని, వారిని ఏ, బీ, సీ గ్రేడులుగా విభజించా మన్నారు. ఏ గ్రేడ్‌లో 200 మంది, బీ గ్రేడ్‌లో 226 మంది, సీ గ్రేడ్‌లో 132 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. గత ఏడాది ఆగస్టు నుంచి వారికి ప్రత్యేకంగా ట్యూటర్లతో తరగతులు నిర్వహిస్తున్నా మని చెప్పారు. కాగా, జిల్లాలోని బీసీ సంక్షేమ వసతి గృహాల్లో మొత్తం 3963 మంది బాలబాలికలు విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. విద్యా ర్థులతోపాటు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు కూడా ముఖ హాజరు విధానాన్ని జిల్లాలో ప్రవేశ పెట్టామన్నారు. బీసీ స్టడీ సర్కిల్‌లో డీఎస్సీ కోచింగ్‌కు సంబంధించి అభ్యర్థులకు చెల్లింపుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో చెల్లింపులు చేస్తామని చెప్పారు.

కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఇవ్వండి

● 48 గంటల్లో రైతుల ఖాతాలకు నగదు జమ

● జిల్లా కలెక్టర్ ఆనంద్

మనుబోలు, మార్చి 5(ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కోరారు. మను బోలులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని తేమ శాతం యంత్రాన్ని పరిశీలించారు. ఏరకం ధాన్యంకు ఎంతమేర మద్దతు ధర ఇస్తారన్న వివరాల కరపత్రాలను పరిశీలించి వ్యవసాయాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు గురించి తెలియజేయాలని సూచించారు. కల్లం దగ్గరకే వెళ్లి ధాన్యం కొనుగోలు చేస్తామని రైతులకు తెలపాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలకు ధాన్యం ఇస్తే 48 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాలకు జమ చేస్తామ న్నారు. కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేశామన్నారు. 17 శాతం తేమ కలిగిన ధాన్యం ఎంతైనా కొనుగోలు చేసేం దుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎక్కువ మంది రైతులు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు మునుపు తహసీల్దారు కార్యాలయంలో పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే వీఆర్‌వోలపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దారు సీహెచ్.సుబ్బయ్య, డీటీ బషీర్ పాల్గొన్నారు.



తేమశాతం యంత్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్

ఉపాధి హామీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు

డ్వామా పీడీ గంగాభవానీ ● సామాజిక తనిఖీలో రూ. 4.32 లక్షల రికవరీ



సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు

చేజర్ల, మార్చి5 (ఆంధ్ర జ్యోతి): ఉపాధి హామీ పథకం లో సిబ్బంది అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని డ్వామా పిడి గంగాభవానీ హెచ్చరించారు. బుధవారం చేజర్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు రోజు వారీ వేతనం ప్రస్తుతం రూ.254 వస్తుందని, తదుపరి రూ.300 తగ్గకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా ప్రతిరోజు 2500 కూలీలకు పని కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చేజర్ల మండలానికి ఫారమ్ పాండ్స్, ఇంకుడు గుంతలు 300 చొప్పున మంజూరు అయ్యా యని, వీటిని నాలుగు నెలలు లోపల పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా మండలంలో జరుగుతున్న క్యాటిల్ షెల్టర్స్ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం 2023-24 లో మండలంలో జరిగిన 1007 పనులకు ఖర్చుచేసిన రూ. 7.59 కోట్ల పనుల వివరాలను సామాజిక తనిఖీ బృందం ప్రజా వేదికలో చదివి వినిపించారు. మండలంలోని 26 పంచా యితీల్లో పనుల్లో జరిగిన లోపాలపై ఉపాధి సిబ్బంది నుంచి రికవరీకి ఆదేశించారు. మం డలంలోని 26 పంచాయితీలకు సంబంధించి మొత్తం రూ. 4.32 లక్షలు రికవరీకి ఆదేశించగా, వీటిలో ఒక్క తిమ్మాయిపాళెం పంచాయుతీకి సంబంధించి రూ. 2లక్షలకు పైగా రికవరీ రావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఏపిడి శంకరనారాయణ, డిఈవో విజయనిర్మల, ఎస్క్యూసివో సతీష్‌బాబు, అంబుడ్స్‌మెన్ వెంకటరెడ్డి, ఎంపిడివో విజయలలిత, ఎపివో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షలకు 485 మంది గైర్హాజరు

వెంకటాచలం, మార్చి 5(ఆంధ్రజ్యోతి): విక్రమసింహపురి యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలలో బుధవారం జరిగిన డిగ్రీ 4వ సెమిస్టర్ రెగ్యులర్, 6వ సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలకు 485 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వీఎస్‌యూ పరీక్షల నిర్వాహణాధికారి డాక్టర్ సీహెచ్ వెంకట్రాయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం జరిగిన డిగ్రీ 6వ సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షకు 48 మంది విద్యార్థులకు 40 మంది హాజరుకాగా 8 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన డిగ్రీ 4వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలకు 8,230 మందికి 7,753 మంది హాజరు కాగా 477 మంది గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు.

ప్రసన్న వేంకటేశ్వరుడి హుండీ ఆదాయం రూ.4.12 లక్షలు

బిట్రగుంట, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం కొండబిట్రగుంట బిలకూటక్షేత్రంలో వెలసి ఉన్న శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి హుండీ లెక్కింపు ఆలయ ఈవో రాధాకృష్ణ ఆధ్వర్యంలో బుధ వారం నిర్వహించారు. శ్రీవారి బ్రహ్మోత్స వాలు ఈనెల 9 నుంచి ప్రారంభం కానుం డగా, మూడు రోజులు ముందుగా హుండీ లెక్కింపు చేపట్టారు. పర్యవేక్షణాధికారిగా జీ.రమణారెడ్డి, పాలక మండలి మాజీ చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి వ్యవహరించారు. 36 రోజులకు గానూ స్వామి, అమ్మవార్లకు భక్తులు అందచేసిన కానుకలు రూ.4,12,510 వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ కార్య క్రమంలో కావలి హెచ్‌డీఎఫ్‌సీబీ బ్రాంచి మేనేజర్ లక్ష్మీనారాయణ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	114
లేయర్ లైవ్	90
స్కిన్ చికెన్	206
స్కిన్‌లెస్	228
లేయర్	153

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.8307
వెండి కిలో ధర	రూ. 98,300
వెండి ఒక గ్రాము	రూ. 101.30